నవతెలంగాణ
వరంగల్, హనుమకొండ, జనగామ
మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి
ఆదివారం 06 ఆగస్టు 2023
1

వీవోఏల, గ్రామ పంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని అసెంబ్లీ గళమెత్తిన ఎమ్మెల్యే సీతక్క



నవతెలంగాణ-ములుగు

రాష్ట్రంలో పని చేస్తున్న వివోఏ, గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, పెరుగుతున్న జీవన ప్రమాణాలకు అనుగుణంగా ఇప్పుడు వివోఏలకు ఇస్తున్న కనీస వేతనం 33 వందలు కాకుండా 26 వేల రూపాయలు ఇచ్చి సెర్పు ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. దేవిధంగా గ్రామ పంచాయితీ కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా గత నెల రోజులుగా సమ్మె చెయ్యడం జరుగుతుందని, సంబంధిత మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీతక్క కోరారు.

ఘనంగా ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-వరంగల్

వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ జన్మదిన వేడుకలు 12వ డివిజన్ డాక్టర్స్‌కాలనీలో స్థానికులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 12వ డివిజన్ కార్పొరేటర్ కావటి కవిత రాజు యాదవ్ పాల్గొని నరేందర్ గారి చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సోలరాజు, కార్యదర్శి వేణు, బండారి శ్రీనివాస్, గోలి మురళి, నరేందర్, సాంబయ్య అక్బర్, రవి, వినోద్ , దేవేందర్, అనిల్, ధనుష్ కష్ణ, రాజు కమలాకర్ బీఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పెట్టుబడిదారి విధానానికి సోషలిజమే ప్రత్యామ్నాయం

జిల్లా కమిటీ సభ్యులు సారంపల్లి వాసుదేవరెడ్డి



నవతెలంగాణ-ఐనవోలు

మండలం వెంకటాపురంలో కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు దీని మూలంగా ప్రజలపై అనేక భారాలు మోపుతూ మోడీ ప్రభుత్వం నియంత ప్రమాదాలు తీసుకువచ్చి ప్రజలపై రుద్దుతు ప్రజల హక్కులను కాల రాస్తుందని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బోట్ల చక్రపాణి. తీవ్రంగా మండిపడ్డారు. శనివారం సిపిఎం పార్టీ మండల స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు వెంకటాపురంలో పార్టీ మండల కమిటీ సభ్యులు సర్పంచ్ బండి పర్వతాలు అధ్యక్షులు గా వ్యవహరించారు. ఈ సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరణ పార్టీ గ్రామ కార్యదర్శి కొంకాల నారాయణరెడ్డి ఆవిష్కరించారు. అనంతరం జాతీయ అంతర్జాతీయ పరిస్థితులు బోధించారు. ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి మోడీ ప్రభుత్వం బహుళ జాతి సంస్థలకు ఆదాని, అంబానీ లాంటి పెట్టుబడుదారులకు ఉపయోగపడే విధంగా తన విధానాలు అమలు చేస్తుందని. ముస్లిం మైనార్టీ, క్రిస్టియన్స్ లాంటి ప్రజల పైన హత్యలు అత్యాచారాలు చేస్తూ బిజెపి అనుసరిస్తున్న విధానాలను వ్యతిరేకిస్తున్న ప్రతి వారిపై హత్యలు మత ఉన్మాదాన్ని రెచ్చగొడుతూ దాడులకు ఉసి కోల్పోతుందని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఇలాంటి విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు ఐక్యంగా పోరాడాలని పిలిపించారు.

పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సారంపల్లి వాసుదేవ రెడ్డి. కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర పాఠ్యాంశం బోధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తున్నారని మండిపడ్డారు. పెట్టుబడిదారీ విధానానికి సోషలిజమే ప్రత్యాన్మాయమని ఆ ప్రత్యాన్మయం కోసం ప్రజలందరూ ఐక్య ఉద్యమాలు నిర్వహించాలని మణిపూర్ లో మహిళలపై జరిగిన హత్య హత్యాచారంపై మోడీ ఎందుకు మాట్లాడడం లేదని ఆయన ప్రశ్నించారు. ప్రపంచ దేశాలు తిరగడానికి మోడీకి సమయం దొరుకుతుంది కానీ మణిపూర్లో జరిగిన ఘటన లోబాధిత కుటుంబాలను ఎందుకు ప్రశ్నించడనికి మోడీకి సమయం దొరుకుతా లేదా అని ఆయన అన్నారు. మణిపూర్లో రెండు తెగల మధ్య అల్లర్లు సష్టించి ఆఖనిజ సంపదను పెట్టుబడిదారులకు దోచిపెట్టడానికి ఈ అల్లర్లకు ప్రధాన కారణమని వాసుదేవరెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కే లింగయ్య, మండల కమిటీ సభ్యుల దర్శనాల సంపత్, నారాయణరెడ్డి, మడిగ నాగరాజు, దీకొండ ఉప్పలయ్య, కవిత, బొమ్మ కంటి యాకయ్య, శాఖా కార్యదర్శులు మారపల్లి శరణ్య, జక్కుల నర్సయ్య, వెంకటాపురం మాజీ సర్పంచ్ మాదాసి మాణిక్యం, దీకొండ నరేష్, మాదాసి సలీం, మాదాసి పోచమ్మ, మాదాసి సజన, ఫాతిమా, ఎల్లమ్మ, మాదాసి ఆనందం, జక్కుల మౌనిక, మాదాసి కుమారస్వామి, రాయపూరం కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

కాజీపేట రైల్వే స్టేషన్‌కు మహర్దశ

'అమృత్ భారత్' తో అభివృద్ధి పనులు
నేడు వర్చువల్‌గా పనులను ప్రారంభించనున్న ప్రధాని
పూర్తి ఏర్పాట్లు చేసిన అధికారులు..



నవతెలంగాణ-కాజీపేట

ఉత్తర దక్షిణ భారతాలకు వారధిగా ఉన్న కాజీపేట రైల్వే జంక్షన్ కార్పొరేట్ హంగులను సంతరించుకోనుంది. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు ఏర్పాటు చేయడంతో పాటు కొత్త హంగులను తీసుకువచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దష్టి సారించింది. కేంద్ర ప్రభుత్వం అమత్ భారత్ స్టేషన్ పథకం లో భాగంగా కాజీపేట జంక్షన్ రీడీ డెవలప్మెంట్ చేయడానికి శ్రీకారం చుట్టింది. దేశవ్యాప్తంగా 508 స్టేషన్లు పునరాభివద్ధికి నేడు ఉదయం తొమ్మిది గంటలకు దేశ ప్రధాని నరేంద్ర మోడీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శంకుస్థాపన చేయనున్నారు. ఈ పథకం కింద మొదటి దశ లో కాజీపేట జంక్షన్కు 24.45 కోట్ల నిధులు మంజూరైనట్లు రైల్వే అధికారులు తెలిపారు. 119 సంవత్సరాల చరిత్ర కలిగిన కాజీపేట జంక్షన్ వరల్డ్ క్లాసు స్టేషన్ జాబితాలో చేర్చి అమత భారత్ స్టేషన్ పథకం కింద అన్ని హంగులతో రీ డెవలప్మెంట్ చేయనున్నారు. దాదాపు 3 జనరేషన్ల ప్రజలకు కాజీపేట జంక్షన్ రేకుల షెడ్డు నుంచి వరల్డ్ క్లాస్ జంక్షన్ వరకు చూడబోతున్నారు. అభివద్ధిలో భాగంగా ప్రయాణికులకు అన్ని సదుపాయాలు కల్పిస్తూ రైల్వే స్టేషన్ బిల్డింగ్ ఎంట్రెన్స్, 12 మీటర్ల వెడల్పుతో ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం, ప్లాట్ఫారంలో విస్తరణ, వెయిటింగ్ హాల్ విస్తరణ, సర్క్యులేటింగ్ ఏరియా విస్తరణ, రెండు లిఫ్టులతో పాటుగా మూడు ఎస్కలేటర్లు మూత్రశాలలతో పాటు మరిన్ని అభివద్ధి పనులు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా అభివద్ధి పనులను నేడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభిస్తుండగా కాజీపేట జంక్షన్ లో అధికారులు పూర్తిస్థాయి ఏర్పాట్లు చేశారు.

వాహన తనిఖీలు చేపట్టిన సీపీ ఏవీ.రంగనాథ్



నవతెలంగాణ-వరంగల్

ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ పోలీసులు చేపట్టే వాహన తనిఖీల తీరును వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి.రంగనాథ్ గత రాత్రి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మట్టేవాడ పోలీస్ స్టేషన్ వద్ద స్థానిక పోలీసులు చెపట్టిన వాహన తనిఖీ వేళ పోలీస్ కమిషనర్ స్వయంగా వాహన తనిఖీ చేపట్టారు. ఈ తనిఖీల్లో భాగంగా వాహన రిజిస్ట్రేషన్ నంబర్, చాసెస్ నంబర్ ఆధారంగా పోలీస్ యాప్ వినియోగించుకొని వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ వాహన తనిఖీ సమయాల్లో కేవలం ట్రాఫిక్ చాలాన్లపై కాకుండా పోలీస్ తనిఖీలు మరింత లోటు నిర్వహించాలని, చోరీ గురైన వాహనాలను గుర్తించడం చాలా సులభమవుతుందని తెలిపారు.

ఆటో కన్సల్టెన్సీ తనిఖీ చేసిన సీపీ

హనుకొండలోని అలంకార్ టాకీస్ జంక్షన్ లోని ఆటో కన్సల్టెన్సీ ని వరంగల్ పోలీస్ కమిషనర్ ఏ. వి రంగనాథ్ ఆకస్మిక తనిఖీ చేశారు. కన్సల్టెన్సీ లో అమ్మకానికి సిద్ధంగా ఉన్న సెకండ్ హ్యాండ్ ద్విచక్ర వాహనాల కు సంబంధించిన పత్రాలను వరంగల్ పోలీస్ కమిషనర్ పరిశీలించారు. ముఖ్యంగా సెకండ్ హ్యాండ్ వాహనాలు కొనుగోలు, విక్రయాల సమయాల్లో ఆటో కన్సల్టెన్సీ యాజమాన్యం ఏ విధమైన జాగ్రత్తలు తీసుకుంటూరు అనే దానిపై పోలీస్ కమిషనర్ కన్సల్టెన్సీ యజమానిని అడిగి తెలుసుకున్నారు.ఈ తనిఖీల్లో వరంగల్, ట్రాఫిక్ ఏసీపీ లు బోనాల కిషన్, భోజ రాజు, మాట్టేవాడ, హనుమకొండ ఇన్స్పెక్టర్లు వెంకటేశ్వర్లు, కరుణా కర్, హనుమకొండ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సీతారెడ్డి, వరంగల్ ట్రాఫిక్ ఎస్ఐ శ్రావణ్ ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులతో కార్మికుల పోరాటం ఆగదు

సమస్యలపై స్పందించని మంత్రి వెంటనే రాజీనామా చేయాలి
సిపిఎం డిమాండ్



నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కారం చేయాలని గత నెల రోజులుగా గ్రామపంచాయతీ ఉద్యోగులు కార్మికులు సమ్మె చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోగా చలో పాలకుర్తి కార్యక్రమాన్ని సామరస్యంగా శాంతియుతంగా నిరసన కార్యక్రమం చేపడుతున్న గ్రామపంచాయతీ ఉద్యోగులు ను అక్రమ అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లలో నిర్బంధిస్తే కార్మికుల పోరాటం ఆగదని. కార్మిక సమస్యలపై స్పందించని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వెంటనే రాజీనామా చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనుకారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత నెల రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పట్టించుకోకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అని అన్నారు. ప్రజల ఆరోగ్యాలను కాపాడుతూ అభివద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న గ్రామపంచాయతీ కార్మికులను ప్రభుత్వం విస్మరించడం సోషనియమని అన్నారు. ప్రభుత్వం తీసుకు వస్తున్న ప్రభుత్వ కార్యక్రమాలు విజయవంతం చేసి గ్రామాలకు అవార్డులు తీసుకొచ్చిన ఘనత గ్రామపంచాయతీ కార్మికులకు దక్కుతుందని అన్నారు. గ్రామపంచాయతీ మరియు జేఏసీ నాయకుల అరెస్టు చేసిఫోన్లో లాక్కోవా డం రాజరిక పాలన తలపిస్తుందని ప్రజలలో అనుమానం కలుగుతుందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి గ్రామపంచాయతీ జేఏసీ నాయకులతో చర్చలు జరిపి గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని లేనియెడల ప్రజా కార్మిక ఉద్యమాలను ఉదతం చేస్తామని కార్మికుల సమస్య పరిష్కారం అయ్యేంతవరకు సిపిఎంమద్దతు ఉంటుందని వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్ , రాపర్తి సోమయ్య, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి ,చుంచు విజయేందర్, చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, మండల నాయకులు,సోమసత్యం, మాసంపల్లి నాగయ్య, జిల్లా ప్రజాసంఘాల నాయకులు ఏదునూరి మదార్, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బత్తిని వెంకటేశ్వర్లు, బసవ రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలి



నవతెలంగాణ-సుబేదారి

ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న సెకండ్ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోట బిక్షపతి డిమాండ్ చేశారు. శనివారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో హన్మకొండ జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తోట బిక్షపతి మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో కార్మికులు తమ హక్కుల కోసం పోరాటం చేస్తుంటే రోజురోజుకు వారిపై నిర్బంధం పెరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో కాంట్రాక్ట్‌వ్యవస్థ ఉండదని చెప్పిన ప్రభుత్వం శ్రామికుల శ్రమను దోచుకుంటుందన్నారు. కరోనా మహమ్మారి విజంభించిన సమయంలో తమ ప్రాణాలను లెక్కచేయకుండా పనిచేసిన సెకండ్ ఏఎన్ఎంలా సమస్యలను పరిష్కరించకుండా తమ హక్కుల కోసం పోరాడుతున్న వారిని అరెస్టు చేయడం సమంజసం కాదన్నారు.

కరోనా కష్టకాలంలో ప్రాణాలకు తెగించి ప్రజాసంక్షేమమే లక్ష్యంగా పనిచేసిన ఏఎన్ఎం లను విస్మరించడం తగదన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వీఆర్ఏ, పంచాయతీ కార్యదర్శులు, ఆర్టీసీ సిబ్బందిని ఉద్యోగులుగా ఏ విధంగా అయితే ప్రకటించారో అదేవిధంగా సెకండ్ ఏఎన్ఎంలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, ఉద్యోగ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఎం రాష్ట్రప్రధాన కార్యదర్శి రామ రాజేష్‌కన్నా, విజయ, వనజ, స్వరూప, లక్ష్మి, రజిత, పుమాదేవి, మంజుల పాల్గొన్నారు.

డిఎంహెచ్ఓకు సమ్మె నోటీస్ అందజేత



నవతెలంగాణ-ములుగు

గత 20సంవత్సరాల నుండి గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు అందిస్తున్న రెండవ ఏఎన్ఎం లను యధావిధిగా రెగ్యులర్ చేయాలనీ డిఎంహెచ్ఓ డాక్టర్ అల్లెం అప్పయ్య కు తెలంగాణ యూనిటైడ్ మెడికల్ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో శనివారం సమ్మె నోటీస్ అందించారు. ఈ సందర్భంగా మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి లు జమున, మంజులలు మాట్లాడుతు 2/2023 నోటిఫికేషన్ రద్దు చేయాలని అన్నారు. మేము 20 ఏళ్లగా సేవలు అందిస్తున్నామని, మా సేవల వల్ల కరోనాకాలంలో రాష్ట్ర ప్రభుత్వానికి మంచి పేరు రావడం జరిగినదని, తాజాగా రాష్ట్ర ప్రభుత్వం 2/23 నోటిఫికేషన్ 1520 పోస్టులు భర్తీ చేస్తున్నామని నోటిఫికేషన్ విడుదల చేసినదన్నారు. ఈ నోటిఫికేషన్ ద్వారా మాకు తీరని అన్యాయం జరుగుతున్నదని, కొన్ని సంవత్సరాల నుండి రెగ్యులర్ చేయాలని అందరం అనేక కార్యక్రమాలు పోరాటాలు నిర్వహిస్తున్న మమ్మల్ని పట్టించ కోకుండా నోటిఫికేషన్ విడుదల చేయడం చాలాదుర్మార్గం అన్నారు. కాబట్టి ఈ నోటిఫికేషన్ రద్దు చేసి మమ్మల్ని రెగ్యులర్ చేసే వరకు మా పోరాటం కొనసాగుతుందని, ఈ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ప్రభుత్వం మాకు తగిన జరుగుతుందని ఆశిస్తున్నామని లేనిచో ఆగస్టు 15వ తేదీ నుండి సమ్మె చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగరాణి, సీత, లలిత, భాగ్య, తిరుపతమ్మ, కౌసల్య, సమ్మమ్మ కల్పన రమ పాల్గొన్నారు.

పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన డిఈఓ



నవతెలంగాణ-నెక్కొండ

జడ్పిహెచ్ఎస్ నెక్కొండ పాఠశాలలో (తొలిమెట్టు) శిక్షణలో భాగంగా ఉపాధ్యాయులకు జరుగుతున్న గణిత శిక్షణ శిబిరాన్ని వరంగల్ డీఈవోవాసంతి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా డీఈవో ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు సమయపాలన పాటిస్తూ పాఠశాలలోని ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ (తొలిమెట్టు) శిక్షణలో నేర్చుకున్న అంశాలను పాఠశాలలో తప్పనిసరిగా వినియోగించుకొని గణితం లో ప్రతి విద్యార్థి చతుర్విధ ప్రక్రియలు పరిపూర్ణంగా నేర్చుకోవడానికి కషి చేయాలని సూచించారు.

ఈ సంవత్సరం ఉపాధ్యాయులు లెస్సన్‌ప్లాన్‌లు వ్రాసే అవసరం లేకుండా ప్రభుత్వ మే లెస్సన్ ప్లానులు, ప్రతి విద్యార్థికి వర్క్ షీట్‌లు అందిస్తున్నది కాబట్టి ఉపాధ్యాయులు ఆ సమయాన్ని తయారు చేసుకొని విద్యార్థులకు బోధించాలని , ప్రతి విద్యార్థి పాఠ్యాంశం భోధన పూర్తి అయ్యాక వర్క్ షీట్ లు కంప్లీట్ చేసేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకుంటూ వారం లో 5 రోజులు బోధనకు, 1 రోజు వారు నేర్చుకున్న అంశాలను మదింపు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోర్స్ డైరెక్టర్‌నోడల్ ఆఫీసర్ ఉంద్రాతి సుజన్ తేజ, ప్రధానోపాధ్యాయుడు రంగారావు , ఆర్పీలు రామకష్ణ, ఈర్య లు పాల్గొన్నారు.

ఆగస్టు 10లోపు గృహలక్ష్మి కింద లబ్ది కోసం దరఖాస్తు చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ-ములుగు

ఆగస్టు 10 లోపు గహలక్ష్మి కింద లబ్ది కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గృహలక్ష్మి పథకం అమలుకు సంబంధించి ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసిందని, ములుగు జిల్లాలో ఉన్న ములుగు అసెంబ్లీ నియోజకవర్గానికి 2590 ఇండ్లు, భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన మండలాలకు 1200 ఇండ్లను,

జిల్లాకు మొత్తం 3790 గహలక్ష్మి ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేసిందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో గహలక్ష్మి పథకం కోసం వచ్చిన దరఖాస్తుల జాబితా తయారు చేస్తున్నామని, గహలక్ష్మి పథకం లబ్ది కోసం అవసరమైన వారు తమ దరఖాస్తులను ఆగస్టు 10 తారీఖు లోగా మండల కార్యాలయాల్లో, జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల్లో ఏర్పాటుచేసిన ప్రత్యేక గహలక్ష్మి కౌంటర్లలో సమర్పించాలని కలెక్టర్ తెలిపారు.ఆగస్టు 10వ తారీఖు వరకు వచ్చిన దరఖాస్తుల జాబితా రూపొందించి జిల్లాల్లో ప్రత్యేక బందాలు ఏర్పాటు చేసి క్షేత్రస్థాయి విచారణ చేపడతామని, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఆహార భద్రత కార్డు ఉన్నవారికి, సొంత ఇండ్లు లేని వారికి, ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 59 కింద లబ్ది పొందని వారిని అర్హులుగా ఎంపిక చేయడం జరుగుతుందని , ఆగస్టు 20వ తారీకు వరకు క్షేత్రస్థాయి విచారణ పూర్తి చేసి, ఆగస్టు 25 నాటికి జిల్లాకు కేటాయించిన గహలక్ష్మి పథకం కింద లబ్దిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.గహలక్ష్మి కింద లబ్దిదారుల ఎంపిక ప్రభుత్వ నిబంధనల మేరకు పూర్తి పారదర్శకంగా జరుగుతుందని, ఎటువంటి మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దని, గహలక్ష్మి ఇండ్ల కోసం ఎవరైనా డబ్బులు అడిగితే సమీప ప్రభుత్వ కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని, ప్రతి మండల తహసిల్దార్ కార్యాలయంలో, జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లో ఆగస్టు 10లోపు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు సమర్పించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



బ్లాక్ చైన్ టెక్నాలజీతో ఎన్నో ఉపయోగాలు

ఎస్సార్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ దీపక్ గార్గ్

నవతెలంగాణ-హసన్‌పర్తి

బ్లాక్ చైన్ టెక్నాలజీతో ఇంజనీరింగ్ విద్యార్థులకు ఎన్నో ఉపయోగాలని ఎస్సార్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ దీపక్ గార్గ్ అన్నారు. మండలంలోని అనంతసాగర్ ఎస్సార్ యూనివర్సిటీలో బ్లాక్ చైన్ టెక్నాలజీని ప్రోత్సహించడం కోసం వెబ్ త్రీ లెర్న్ ఎస్సార్‌ఐఎక్స్ అవగానహ ఒప్పందం కుదుర్చుకుంది. ఈ సందర్భంగా ఎస్సార్‌ఐఎక్స్ బీఎస్.రావు, వెబ్ త్రీ లెర్న్ ఫౌండర్ కిరణ్ దత్తా, ఎస్సార్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ దీపక్ గార్గ్ ఎంఓయూ ఒప్పందం పత్రాలను మార్చుకున్నారు. అనంతరండాక్టర్ దీపక్ గార్గ్ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం ఊపందుకోవడంతో, వ్యాపారవద్ధి, సామర్థ్యాన్ని నడిపిం చగల నైపుణ్యం కలిగిన నిపుణులకు డిమాండ్ ఏర్పడుతుందన్నారు. ఇది స్టార్టప్ లను ప్రోత్సహించడమే కాకుండా నిధులు సమకూరుస్తుందని 100కి పైగా స్టార్టప్‌లకు మద్దతుఇస్తుందన్నారు. వెబ్ 3 లెర్న్ ఇటీవల వారి 100 గర్ల్స్ బ్లాక్ చైన్ టెక్నాలజీ ప్రాజెక్టులను విజయవంతంగా ముగించిందని, ఇందులో 100 మంది బాలికలకు బ్లాక్ చైన్ టెక్నాలజీలో ట్రైనింగ్ ప్రోగ్రాం ఉచితంగా అందించబడిందన్నారు. అంతేకాకుండా ఎస్సార్ విశ్వవిద్యాలయం విద్యార్థులకు అత్యాధునిక బ్లాక్ చైన్ శిక్షణ కార్యక్రమాలు, వర్క్‌షాప్‌లతో పాటు కోర్సులను అందజేస్తుందన్నారు.

ఈ సహకారం ఎస్సార్ ఇన్నోవేషన్ ఎక్సేంజ్ యొక్క విస్తృతమైన పరిశ్రమ అనుభవం, వెబ్ త్రీ లెర్న్ యొక్క ప్రముఖ ఎడ్జ్ పరిజ్ఞానాన్ని మిళితం చేస్తూ రెండు సంస్థల నైపుణ్యాన్ని ఏకతాటి పైకి తెస్తుందన్నారు.

ఎన్నికల హామీలను విస్మరించిన పాలకులు

ఆగష్టు 7న తాహసీల్దార్ కార్యాలయాల ముందు ప్రజా సంఘాల ధర్నా
ఏఐకెఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్



నవతెలంగాణ-మట్టేవాడ

గత ఎన్నికల హామీలను విస్మరించి మళ్లీ ఎన్నికల్లో లబ్ది పొందేందుకు ప్రయత్నిస్తున్న పాలకుల తీరుకు సిగ్గుచేటని, ఆగష్టు 7 వ తేదీన ప్రజా సంఘాల పోరాట వేదిక పిలుపులో భాగంగా తహసిల్దార్ కార్యాలయాల ముందు జరుగే ధర్నాలను సకల వర్గాలు పాల్గొని జయప్రదం చేయాలని అఖిల భారత రైతు సమైక్య (ఏఐకెఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ పిలుపునిచ్చారు. శనివారం తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో వరంగల్ నగర బాధ్యులు ఏఐసీటియు జిల్లా కార్యదర్శి కామ్రేడ్ సుంచు జగదీశ్వర్ అధ్యక్షతన స్థానిక ఓంకార్ భవన్ లో సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఓట్ల కోసం ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు చేసి గెలిచిన తర్వాత వాగ్దానాలను విస్మరించడం ఒకరకంగా ప్రజలను మోసం చేయడమేనని అన్నారు. నేడు విద్యా, వైద్యం, ఉద్యోగం, ఉపాధి ,కూడు, గూడు, కనీస అవసరాలు లేని ప్రజలు దేశ జనాభాలో ఇంకా 40 శాతం ఉండడం స్వతంత్రం వచ్చిన ఈ 75 సంవత్సరాల కాలంలో ఎన్నికైన ప్రభుత్వాల వైఫల్యమే కారణమని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సంవత్సరానికి కోటి ఉద్యోగాలు కల్పిస్తానని స్వదేశీ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తానని వ్యవసాయ రంగాన్ని పటిష్టం చేసి ఆదాయాన్ని రెట్టింపు చేస్తానని మహిళలకు భద్రత కల్పిస్తానని ఉపాధి ఇతర రంగాలలో నాణ్యతతో కూడిన అవకాశాలు కల్పిస్తానని ఎన్నో ప్రగాల్భాలు పలికిన వాటన్నిటిని ప్రశ్నించిన ప్రశ్నకు జవాబు చెప్పలేక అక్రమ కేసులు పెట్టి తన ఎన్నికల వాగ్దానాల నుంచి వైదొలుగుతున్నదని అన్నారు. రాష్ట్రంలోని కెసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల మౌలిక సమస్యలను పూర్తిగా విస్మరించిందని ఒకటి రెండు సంక్షేమ పథకాలను మినహా ప్రజల కొనుగోలు శక్తిని పెంచే విద్యా వైద్యం ఉద్యోగం ఉపాధి ఆహార సమస్య పై ఒక విజన్ లేకుండా అస్పష్టతతో కూడిన పాలన కొనసాగిస్తున్నదని అవినీతి అక్రమాలలో రియల్ ఎస్టేట్ దందాలతో బిఆర్ఎస్ పాలన కూరుకపోయిందని విమర్శించారు. వ్యవసాయ రంగాన్ని కార్మిక రంగాన్ని పట్టించుకోకపోవడం దురదష్టకరమని అన్నారు. ఆగష్టు 7న తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో తాహసిల్దార్ కార్యాలయాల ముందు జరుగుతున్న ధర్నాలను ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం కోరారు. ఈ సమావేశంలో ఏఐసిటియు రాష్ట్ర గౌరవాధ్యక్షుడు నర్ర ప్రతాప్, బిఎల్ఎఫ్ తూర్పు నియోజకవర్గ కన్వీనర్ అయితం నాగేష్, ఏఐఎఫ్ డివై నగర బాధ్యుడు గోరంటాల శరత్ బాబు, పరిమళ గోవర్ధన్ రాజు ప్రజా సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

నూతన భవనంలో సబ్ కోర్టు ప్రారంభం



నవతెలంగాణ-నర్సంపేట

నూతన భవనంలో సబ్ కోర్టును జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాధాదేవి ప్రారంభించారు. ఆరు యేండ్లగా పాత భవనంలో కొనసాగుతున్న సబ్ కోర్టును శనివారం నూతన భవనంలో కి మార్చారు. కోర్టులో కేసులు త్వరితంగా పరిష్కారం కావాలని ఆకాంక్షించారు. తదుపరి కోర్టు ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా న్యాయ సేవ సంస్థ కార్యదర్శి ఉపేందర్‌రావు, సబ్ కోర్టు న్యాయమూర్తి సాయికుమార్, జూనియర్ సివిల్ కోర్టు శిరీష, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ సుభాష్, డీసీపీఏసీపీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొమ్ము రమేష్ యాదవ్, ఉపాధ్యక్షులు పుట్టపాక రవి, కార్యదర్శి రాజు, కోశాధికారి అజయ్, సీనియర్ న్యాయవాదులు అంబటి శ్రీనివాస్, తండా సారంగపాణి, నర్సింహారెడ్డి, దాసి రమేష్, కొడిదెల సంజయ్ కుమార్, ఏజీపీ మోటూరి రవి, ఏపీపీ జన్ను మహేందర్ పాల్గొన్నారు.

అంగడి అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలి

జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్



నవతెలంగాణ-వరంగల్

కొమ్మల అంగడికి ప్రత్యేక నిధులు కేటాయించి కనీస సౌకర్యాలు కల్పించాలని తెలంగాణ గొర్రెలు,మేకల పెంపకందార్ల సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అంగళ్ల సర్వే చేయాలని రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శనివారం వరంగల్ జిల్లా గీసుగొండ మండలం కొమ్మాల అంగడిని గొర్రెలు,మేకల పెంపకందార్ల సంఘం సంఘం నాయకు లు సందర్శించి, సంతకు వచ్చిన మూగజీవాల అమ్మకం, కొనుగోలుదారులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా గౌరవ అధ్యక్షుడు చల్ల మల్లయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ మాట్లాడుతూ అంగడి అభివృద్ధికి గ్రామ పంచాయతీ ప్రత్యేక నిధులు కేటాయించి అంగడి లోని గొర్రెల కాపరులు వ్యాపారులకు తాగునీరు, మూత్రశాల లు,మరుగు దొడ్లు, విశ్రాంతి కోసం రేకులషెడ్లు, మూగజీవాలకు, నీటితొట్లు,వాహనాల కోసం డక్క ఏర్పాటు చేయాలన్నారు.జిల్లాలో అంగళ్లను రాష్ట్ర ప్రభుత్వం మార్కెటింగ్ శాఖ నిర్లక్ష్యం చేయడం వల్ల ఆదరణ కరువై అనేక అంగళ్లు మూతపడున్నాయన్నారు. ఉమ్మడి కొమ్మాల గ్రామపంచాయతీ నుండి ఈ అంగడి ప్రతి శనివారం అంగడి సాగుతుందన్నారు. ఈఅంగడికి వరంగల్ జిల్లాతో పాటు,హనుమకొండ, మహబూబాబాద్,జనగామ, సూర్యాపేట, హైదరాబాదు నుండికూడా మూగజీవాల అమ్మకాలు, కొనుగోలు చేయడం కోసం వస్తున్నారని అన్నారు, అంగడి పేరుగాంచిన అభివృద్ధి శూన్యంగా ఉందని అన్నారు,10 ఎకరాల విస్తరణతో ఉన్న అంగడి చుట్టూ ప్రహారిగోడ లేదని ఆవేదన చెందారు. అంగడి ద్వారా స్థానిక గ్రామ గ్రామపం చాయతీలకు ప్రతిఏటా సుమారు రూ.50 లక్షలు ఆదాయం వస్తుండగా అంగడి అభివృద్ధికి నిధులు కేటాయించి సౌకర్యాలు కల్పించేందుకు పాలకవర్గం ముందుకు రాకపోవడం విచారకరమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అంగళ్ల అభివృద్ధికై నిధులు కేటాయించి వసతులు కల్పించాలని ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీ ఎంపీఎస్ జిల్లాకమిటీసభ్యులు కోడి ను, గాదం కుమారస్వామి, చల్ల కుమారయ్య, చల్లలింగయ్య, పులిగిల్ల సుధాకర్,కుక్కలరాజు, వడ్డే రవి, పేర్ల రాజకుమార్,తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ మహిళలపై దారుణాలు అమానవీయం

డీవైఎఫ్ఐ యంగ్ ఉమెన్స్ రాష్ట్ర కోకన్వినర్ మౌనిక



నవతెలంగాణ-హసన్‌పర్తి

బీజేపీ ప్రభుత్వంలో మణిపూర్ మహిళలపై జరుగుతున్న దారుణాలు అమానవీయమని డీవైఎఫ్ఐ యంగ్ ఉమెన్ రాష్ట్ర కోకన్వీనర్ మౌనిక అన్నారు. శనివారం హసన్‌పర్తి, ఎర్రగట్టు గుట్ట ప్రాంతంలో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో మహిళలు నిరసన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మణిపూర్‌లో మహిళలపై జరుగుతున్న దారుణాలకు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వ వైఫల్యాలే కారణమన్నారు. వెంటనే మణిపూర్‌లో మహిళలపై జరిగే దారుణాలను కేంద్రం తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షాన కేంద్రం లో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం గద్దెదిగాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల యంగ్ ఉమెన్స్ కమిటీ సభ్యులు లలిత, కవిత, రాధిక, రమ, వినోద పాల్గొన్నారు.

తహశీల్దార్ ఇక్బాల్ కలిసిన సీపీఐ (ఎం) నాయకులు



నవతెలంగాణ-వరంగల్

వరంగల్ మండల తహశీల్దార్ మహమ్మద్ ఇక్బాల్ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శనివారం సీపీఐ(ఎం) కాశిబుగ్గ ఏరియా కార్యదర్శి మహమ్మద్ బషీర్ అహ్మద్ ఆధ్వర్యంలో మార్యద పూర్వకంగా కలిసి పూలగుచ్ఛం అందజేసి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్ నగర్-2 కమిటీ శాఖ కార్యద ర్శులు జన్ను సురేష్, వట్టి కల్పన, దిడ్డి సుమన్, నీలం ఉమాదేవి, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

పోయిన బ్యాగును అప్పగించిన పోలీసులు

నవతెలంగాణ-వరంగల్

ఆటోలో మర్చిపోయిన బ్యాగ్ ను వెంటనే కమాండ్ కంట్రోల్ పోలీసులు పట్టుకొని బాధితు రాలికి అప్పగించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చింతలపల్లి గ్రామానికి చెందిన శ్రీజ అనే విద్యార్థిని శనివారం ఉదయం 9గంటలకు వెంక ట్రామ టాకీస్ దగ్గర ఆటో ఎక్కి కేయుసి క్రాస్ దగ్గర ఆటో దిగి తన దగ్గర ఉన్న బ్యాగును ఆటో లో మరిచిపోయినదని పోలీసులు తెలిపారు. ఆ బ్యాగులో రూ. 2 వేలు, సెల్ఫోన్, కాలేజీకి సంబంధించిన పుస్తకములు ఉన్నవని, వెంటనే ఆ విద్యార్థిని కమాండ్ కంట్రోల్ పోలీసులను సంప్రదిం చగా సీఐ సంతోష్ ఆదేశాల మేరకు ప్రస్తుతం ఉన్న కొత్త టెక్నాలజీ సహాయంతో సీసీ కెమెరాల ద్వారా, ఆ ఆటోను వెతికి పట్టుకొని,ఆ విద్యార్థినికి అప్పగిం చినారని తెలిపారు. ఎస్సై శ్రావణి,సిబ్బంది ప్రభా కర్ ఏఎస్ఐ, బిక్షపతి, రవీం దర్, శ్రీనివాస్, అమ్జా ద్ ఖాన్, వెంకటరమణ, నరేష్ , రామ్మోహన్, కష్ణ, రాము పాల్గొన్నారు.

పర్వతగిరిలో తెరుచుకోని ఆధార్ సెంటర్

ఇబ్బందులు పడుతున్న ప్రజలు-పట్టించుకోని అధికారులు



నవతెలంగాణ-పర్వతగిరి

పర్వతగిరి తహసీల్దార్ కార్యాలయంలో ఆవరణలో ఉన్న ఆధార్ సెంటర్ శనివారం మధ్యాహ్నం 12గంటలు గడుస్తున్నప్పటికీ తెరుచుకోలేదు. ఆధార్ కార్డుల్లో వివిధరకాల తప్పులను సవరించుకునేందుకు ఇక్కడికి వచ్చిన లబ్ధిదారులు సెంటర్ తెరవకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. అన్నారం షరీఫ్ నుంచి చెడుపాక సంపత్, పర్వతగిరి నుంచి చెన్నూరు తిరుపతి ఆధార్ కరెక్షన్ కొరకు వచ్చి అక్కడే పడిగాపులు కాశారు. ప్రతిరోజు ఆధార్ సెంటర్ ఉదయం 10గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు తెరిచి ఉండాలని నిబంధన ఉంది.కానీ నిర్వాహకుడు మాత్రం అలాంటి నిబంధనలు ఏమి ఖాతరు చేయకుండా తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాడని అను నిత్యం ఇలానే చేస్తున్నట్లు ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఆధార్ కరెక్షన్ కోసం రూ.50లు, బయోమెట్రిక్ కరెక్షన్ కోసం రూ.100లు రుసుం తీసుకోవాల్సి ఉండగా, ఆధార్ సెంటర్ నిర్వాహకుడు రూ.150 నుంచి రూ.200లు చేస్తున్నాడని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత రెవెన్యూ అధికారులు నిర్వాహకుడిపై చర్యలు తీసుకుని ఆధార్సెంటర్ను సక్రమంగా నిర్వహించేలా చూడాలని పలు గ్రామాల ప్రజలు తహశీల్దార్ను కోరుతున్నారు.

విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం

ఆధార్ సెంటర్ మండల ప్రజలకు అందుబాటులో వుండి సేవలు అందించేలా నిర్వాహకుడితో మాట్లాడి విచారణ జరిపించి తగిన చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ విజయ సాగర్ తెలిపారు.

రైతు ముఖం చూడని కాంగ్రెస్ నేతలు



నవతెలంగాణ-దుగ్గొండి

నియోజకవర్గంలో ఆపద కాలంలో ఎన్నడూ రైతు ముఖం చూసి కాంగ్రెస్ ఓదార్చలేదని మండల రైతు సమన్వయతి కో-ఆర్డినేటర్ తోకల నరసింహారెడ్డి విమర్శించారు. మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులకు నష్టపరిహారం చెల్లించాలంటూ కోరుతూ కాంగ్రెస్పార్టీ నాయకులు కలెక్టర్కు వినతి పత్రం సమర్పించడం విడ్డూరంగా ఉందని ఎద్దేవాచేశారు. ఈ సమావేశంలో జిల్లా రైతు సమన్వయ సభ్యులు కాట్ల భద్రయ్య, మండల పార్టీ ఉపాధ్యక్షులు కామిశెట్టి ప్రశాంత్, యాదగిరి సుధాకర్, సుకిన్ శ్రీనివాస్, గుండెకారి రవీందర్, తొగర్ వెంకటేశ్వర్లు, రామారావు, కొల్లూరికిషన్, పోలోజు లింగమూర్తి పాల్గొన్నారు.

సార్వత్రిక విద్య ఎంతో సులభమైనది

మండల పరిషత్ అధ్యక్షులు అన్నమనేని అప్పారావు



నవతెలంగాణ-వర్ధన్నపేట

సార్వత్రికవిద్య ఎంతో సులభమైనదని వర్ధన్నపేట మండలపరిషత్ అధ్యక్షులు అన్నమనేని అప్పారావు అన్నారు. ఓపెన్ స్కూల్ ప్రాధాన్యత పై అవగాహనలో భాగంగా శనివారం వర్ధన్నపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓపెన్ టెన్త్, ఇంటర్లో ప్రవేశాలకు సంబంధించిన పోస్టర్, బ్రోచర్ ను మండల విద్యాశాఖధికారి నోముల రంగయ్య, వరంగల్ ఉమ్మడి జిల్లా ఓపెన్ స్కూల్ కో ఆర్డినేటర్ మురాల శంకర్ రావు , ఓపెన్స్కూల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అడప సురేందర్, అసిస్టెంట్ కో-ఆర్డినేటర్ తాటిపాముల రమేష్లతో కలిసి ఎంపీపీ అప్పారావు ఆవిష్కరించారు. అనంతరం ఎంపీపీ అప్పారావు మాట్లాడుతూ సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు, మహిళలు,వివిధ వత్తి పనుల వారు తమకు ఇష్టమైన సబ్జెక్టులను ఎంపిక చేసుకొని ఆదివారాలు,సెలవు దినాలలో ముఖా ముఖి తరగతులకు హాజరై కోర్సు పూర్తి చేయవచ్చన్నారు.

ఉమ్మడి జిల్లా ఓపెన్ స్కూల్ కో ఆర్డినేటర్ శంకర్రావు మాట్లాడుతూ ఓపెన్ టెన్త్, ఇంటర్లలో ప్రవేశాలు పొందగోరే అభ్యర్థులు అధ్యయన కేంద్రాల కోఆర్డినేటర్లను సంప్రదించి వారి సూచనల మేరకు ఆన్లైన్లో సంబంధిత రుసుము చెల్లించి ప్రవేశాలు పొందాలన్నారు. మండల విద్యాశాఖధికారి రంగయ్య మాట్లాడుతూ ప్రవేశాలకు ఎలాంటి అపరాధ రుసుము లేకుండా ఆగస్టు 10 వరకు, అపరాధ రుసుంతో ఆగస్టు31వరకు ఉందన్నారు. ఓపెన్ అడ్మిషన్స్ కొరకు 79815660 31, 9441940847నంబర్లలో సంప్రదించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దేవయ్య, మనుజెందర్రెడ్డి, శ్రీనివాస్, రాజేశ్వర్రావు, లింగమూర్తి, పీఎస్ ప్రధానోపాధ్యాయులు రమేష్, నర్సింహామూర్తి తదితరులు పాల్గొన్నారు.

అసిస్టెంట్ కమిషనర్ను కలిసిన గొర్రెకుంట వాసులు



నవతెలంగాణ-కాశిబుగ్గ

రోడ్డు వెడల్పులో ఇండ్లు, స్థలాలు కోల్పోతున్న 15వ డివిజన్ పరిధిలోని గొర్రెకుంట గ్రామస్తులు శనివారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్ రషీద్ ను కలిశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు వెడల్పు వలన రోడ్డుకు ఇరువైపులా నష్టపోతున్న వారికి న్యాయం చేయకుండా ఇండ్లను కూల్చడం సరికాదన్నారు. రోడ్డు వెడల్పులో ఇండ్లు పోయినవారికి ఇండ్లు, స్థలాలు కోల్పోతున్న వారికి స్థలాలు ఇవ్వాలని కోరారు. విషయాన్ని కలెక్టర్ దష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తానని అసిస్టెంట్ కమిషనర్ రషీద్హామీ ఇచ్చినట్లు గ్రామస్తులు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పోలేపాక సుమన్, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కొండేటి కొమురరెడ్డి,15వ డివిజన్ అధ్యక్షుడు ఎలగొండ ప్రవీణ్, నాయకులు ల్యాదల్ల రాజు, ఆనందం చిన్ని రాము తదతరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఆర్డీఎఫ్ విద్యార్థులు

నవతెలంగాణ-పర్వతగిరి

హన్మకొండలోని జవహర్ నెహ్రూ స్టేడియంలో ఈనెల 4న నిర్వహించిన జిల్లాస్థాయిఅథ్లెటిక్స్ క్రీడల్లో మండలంలోని కల్లెడ ఆర్డిఎఫ్ వనితఅచ్యుత పాయి కళాశాల విద్యార్థులు ఆరుగురు పాల్గొన్నారు.ఇందులో ఎస్ అక్షయ ఇంటర్ మీడియెట్ సిఈసి రెండవ సంవత్సరం (అండర్-18) రన్నింగ్ విభాగంలో100 మీటర్స్, 400 మీటర్స్ అంశాల్లో గోల్డ్ మెడల్ సాధించారు. అలాగే బి.రమ్యశ్రీ ఎంపిసి ద్వితీయ సంవత్సరం (అండర్-16) జావెలింగ్ త్రో విభాగంలో కాంస్య పథకం సాదించారు. ఈనెల 7న జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక య్యారు. ఈ సందర్భంగా శనివారం ప్రిన్సిపాల్ జనార్ధన్ మరియు వైస్ ప్రిన్సిపాల్ ఎ.రాజు, ఏఓ యాకూబ్రం, మూర్తి, బిక్షపతి, మహేందర్, మహిపాల్, అశోక్, శ్రీలత, లావణ్య,సత్యనారాయణ,మౌనిక,కమలేష్,అధ్యాపక బృందం అభినందించారు.



పేద ప్రజలను విస్మరిస్తున్న పాలకులు : సీపీఐ



నవతెలంగాణ-దామెర

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడుస్తున్నా పేదప్రజల సంక్షేమాన్ని పాలకులు విస్మరిం చడంతో సమాజంలో అంతరాలు పెరుగుతున్నా యని సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి అన్నారు. సీపీఐ మండల మహాసభ శనివారం కొట్టేపాక రవి అధ్యక్షతన నిర్వహించగా సమావేశానికి ముఖ్య అతిథిగా కర్రే బిక్షపతి హాజరై మాట్లాడుతూ పేదవానికి విద్య, వైద్యం , కూడు, గూడు, ఉపాధి అవకాశాలు లేక దారిద్ర్య రేఖకు దిగువన కోట్లాదిమంది ఆకలితో అలమటిస్తున్నారని ఆవేదనవ్యక్తం చేశారు. ప్రభుత్వరంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు విక్రయిస్తుండడంతో పరిశ్రమలు మూతపడటం వలన కోట్లాదిమంది జీవనాధారం కోల్పోతున్నారని పేద ప్రజలను నేటి పాలకులు విస్మరిస్తున్నారని అన్నారు. విద్య, వైద్యం పూర్తిగా ప్రైవేటు ప్రైవేటు పరం చేయుటకు కుట్ర పన్నుతున్నారని అన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు రాక రైతులు వ్యవసాయాన్ని వదులుతున్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ సబ్సిడీలు ఎత్తివేయడం వల్ల విత్తనాలు, క్రిమిసంహారక మందులపై ధరలు విపరీతంగా పెరిగాయన్నారు. రైతులు అప్పులపాలై అనేక దుర్భరపరిస్థితులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. వ్యవసాయ కూలీలకు వరప్రసాదమైన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంకు కేంద్ర బడ్జెట్లో కేటాయింపులు నామాత్రం చేయడం వల్ల వ్యవసాయ కూలీలకు రెండు పూటలా భోజనం దొరకని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ప్రజా సమస్యల మీద పరిష్కారం కోసం సిపిఐ పార్టీ పనిచేస్తుందని సిపిఐ పార్టీని ప్రజలు ఆదరించి విస్తరించడానికి సహకరించాలని ఆయన కోరారు.

సీపీఐ మండల కమిటీ ఎన్నిక

సిపిఐ మండల కార్యదర్శిగా అంబి సాంబయ్య, సహాయ కార్యదర్శిగా ఎఢ్ల మంజుల, దండు భాస్కర్, కోశాధికారి గొలుసుల దేవేందర్ ,కమిటీ సభ్యులుగా 11 మందిని ఎన్నుకోవడం జరిగినది.

విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలను మెరుగుపర్చుకోవాలి

మజ్మా యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ జయదేవ్ జ్ఞాని

నవతెలంగాణ-హసన్పర్తి

విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలను మెరుగు పర్చుకోవాలని సౌదీ అరేబియా మజ్మా యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ జయదేవ్ జ్ఞాని అన్నారు. మండలంలోని ఎర్రగట్టుగుట్ట క్రాసురోడ్డు కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల ఆడిటోరియంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అశోక్రెడ్డి అధ్యక్షతన రోల్ఆఫ్ సీఎస్ఈ ఎ నర్చరింగ్ టాలెంట్ అండ్ ఫాస్టరింగ్ క్రియేటివిటి అనే సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన సౌదీ అరేబియా మజ్మా యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ జయదేవ్జ్ఞాని హాజరై మాట్లాడారు. ప్రతిభను పెంపొందించడం, సృజనాత్మకతను అలవర్చుకోవడం, విద్యార్థులలో సాంకేతికత పట్ల మక్కువను సజింప చేయడం, అసోసియేషన్ పాత్రపై విలువైన అంతర్ దృష్టులను పంచుకున్నారు. సీఎస్ఈ అసోసియేషన్లోభాగంగా ఉండటంవల్ల కలిగే ప్రయోజనాలను ప్రయోగాత్మకంగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మెన్, ఎంపీ కెప్టెన్ వి.లక్ష్మీకాంతరావు, కోశాధికారి పి.నారాయణరెడ్డి, హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీష్కుమార్, సీఎస్ఈ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.



వరంగల్ పశ్చిమలో అందరి చూపు జంగావైపు



జంగా సమక్షంలో కాంగ్రెస్లో భారీగా చేరిన యువకులు

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని 4 ,8,10, వ డివిజన్లకి చెందిన యువకులు బీఆర్ఎస్, బీజేపీలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ భారీ సంఖ్యలో శనివారం డిసిసిబి మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి సమక్షంలో హనుమకొండలోని పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ కార్యాలయంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జంగా రాఘవ రెడ్డి మాట్లాడుతూ రానున్న ఎలక్షన్లలో రాష్ట్రంలో కేంద్రంలో కాంగ్రెస్పార్టీ అధికారంలోకి రాబోతుందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ప్రస్తుత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని కేవలం ప్రకటనలకే పరిమి తమవుతుందన్నారు ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బట్టి విక్రమార్క దుద్దిల శ్రీధర్ సీతక్క ప్రస్తావిస్తున్న ప్రజా సమస్యలకు కేటీఆర్ సమాధానం చెప్పకుండా కాంగ్రెస్ నాయకులపై పిచ్చిపిచ్చి విమర్శలు చేస్తున్నారన్నారు ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రేపల్లె శ్రీనాథ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వై భాస్కర్ హనుమకొండ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రేపల్లె రంగనాథ్ స్టేట్ ఓబీసీ సెల్ కోఆర్డినేటర్ సందుపట్ల ధనరాజ్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కోడి పాక గణేష్ కుమార్ కంటెస్టు కార్పొరేటర్ సంధ్యల విజయ్ కుమార్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రావుల విద్యాసాగర్ 51 వడివిజన్ శ్రీనివాస్ రెడ్డి 29 వ డివిజన్ బ్రహ్మం కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈరోజు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న వారిలో అశ్వక్ ఖాన్, అష్రఫ్, మున్నా ,సులేమాన్, ఖాజా పాషా, షకీల్, మునవర్, కాజా మొయినుద్దీన్ ,మహమ్మద్ అశ్వక్, రషీద్ ,తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన యువకులు మాట్లాడుతూ జంగా రాఘవరెడ్డి ప్రజల కష్టసుఖాలలో పాలుపంచుకునే గొప్ప నాయకుడు అని ప్రజలకు కష్టాలు వచ్చినప్పుడు ఎప్పుడూ ముందు నిలబడి అందరికీ నేనున్నానంటూ వారి కష్టాలు తీర్చి ధైర్యం భరోసా ఇచ్చే మాస్ లీడర్ అని ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ వారి అందరి తలలో నాలుకలాగా మెదిలే నాయకుడని మానవసేవే తన జీవిత ధ్యేయంగా భావించే గొప్ప నాయకుడని అందుకే వారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరామని జంగా రాఘవరెడ్డి ని కాపాడుకుంటూ వారి గెలుపుకు కషి చేస్తామని నిరంతరం శ్రమిస్తామని తెలిపారు.

పద్మశాలీలను ఓటుబ్యాంకుగా చూస్తున్న నేతలు : ఈగ మల్లేశం



నవతెలంగాణ-మట్టెవాడ

దేశంలోని అన్ని రాజకీయపార్టీలు పద్మశాలీలను ఓటు బ్యాంకుగానే చూస్తూ ఓటర్లుగా వాడుకుంటున్నారని అఖిల భారత పద్మశాలీ సంఘం మాజీ జాతీయ అధ్యక్షుడు ఈగ మల్లేశం రాజకీయ పార్టీల తీరుపై విమర్శించారు. ఈ నెల 13న కోరుట్లలో జరుగుతున్న పద్మశాలిరాజకీయయుద్ధభేరి పోస్టర్ను శనివారం కొత్తవాడలోని పద్మశాలి భవన్లో ఈగ మల్లేశం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలో ఏ రాజకీయ పార్టీ వచ్చిన ఏ ఎన్నికల్లో అయినా అన్ని రాజకీయ పార్టీలు పద్మశాలీలను ఓటు బ్యాంకు గాని చూస్తున్నారు తప్ప జనాభాలో ఎక్కువ శాతం ఉన్న పద్మశాలీలను రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా చేయూతనిస్తూ పద్మశాలీలను ఎదిగేలా చేయడం లేదన్నారు.రాబోయే ఎన్నికల్లో పద్మశాలీలను గుర్తించి ఏ రాజకీయ పార్టీ సీట్లు ఇస్తుందో ఆ పార్టీకే మద్దతు తెలుపుతామన్నారు. పద్మశాలీల ఐక్యతను రాజకీయ పార్టీలు గుర్తించేందుకు ఈనెల 13న జరిగే యుద్ధభేరిని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్క పద్మశాలి బిడ్డకదిలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ పద్మశాలీల పరపతి సంఘాల నాయకులు, జిల్లాల నాయకులు పాల్గొన్నారు.

రైతులకు కాంగ్రెస్ నాయకుల పరామర్శ



నవతెలంగాణ-ఐనవోలు

మండలం పంతిని గ్రామంలో గతవారం రోజుల కిందట కురిసిన అకాల వర్షానికి నర్సింహుల చెరువు మత్తడి దాటికి నాట్లు వేసిన చిన్న, సన్నకారు రైతుల పొలాలు దాదాపుగా వంద ఎకరాలకు పైగా ఇసుకమేటలు వేసి పంట నష్టపోయిన రైతులను ఐనవోలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సమ్మెట మహేష్ గౌడ్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐఎండి మన జిల్లాను రెడ్ అలర్ట్ ప్రకటించి ముందస్తు హెచ్చరికలు జారిచేసిన పంట నష్ట తీవ్రతపై ఇప్పటివరకు కూడా స్థానిక మండల,జిల్లాస్థాయి అధికారులు పంట నష్ట వివరాల అంచనాలను సేకరించలేదని రైతులకు నష్టపరిహారం అందించే విధంగా వివరాలు సేకరించి ప్రభుత్వానికి నివేదిక పంపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు మడూరు మల్లేశం, ఉప సర్పంచ్ బండి మహేందర్ గౌడ్, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బరిగెల స్వామి, యువ నాయకులు మడూరి చిన్న రాజు, ముస్కు సంజీవ,బండి రమేష్ మరియు రైతులు పొన్నం వీరస్వామి, ఎర్ర లక్ష్మి ఇజ్జగిరి సదానందం, జక్కి నాగరాజు, మాడూరి రమేష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు ఇబ్బందిలేకుండా చూడాలి



నవతెలంగాణ-వేలేరు

మండలకేంద్రం వేలేరులోని ప్రభుత్వ పాఠశాలల ఆవరణలో నర్సరీ, మండల విద్యావనరుల కేంద్రంకోసం నిర్మించిన భవనంలో ఎంపిడిఓ కార్యాలయం నిర్వహించడం ఎంతవరకు సమంజస మని మండల బిజెపి పార్టీ అధ్యక్షులు కాట్రేవుల రాజుయాదవ్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రోడ్డు వెడల్పు పనులకు మేము వ్యతిరేకం కాదు కాని ఇట్టి పనులకు పాఠశాల కాంపౌండ్ వాల్ కూల్చినంత వేగంగా, నిర్మాణం చేపట్టడంలో, అభివృద్ధి పనులు చేయాలని, ప్రజాప్రతినిధులు, అధికారులు నిర్లక్ష్యం వహించవద్దన్నారు. పాఠశాల ఆవరణ లో నర్సరీ, ఎంపీడీఓ కార్యాలయం నిర్వహించడంతో పాటు రోడ్డువెడల్పు పనుల కోసమని పాఠశాల కాంపౌండ్ వాల్ కూల్చివేయడం వల్ల విద్యార్థులు చదువుపై ఏకాగ్రత నిలుపడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కూరపాటి శ్రీనివాస్, కీర్తి సురేష్, మాలోతు రాజు, కందుల రాజు, ప్రశాంత్ పాల్గొన్నారు.

అంటువ్యాధులు ప్రభలకుండా చర్యలు తీసుకోవాలి

ఎంపీపీ కందగట్ల కళావతి



నవతెలంగాణ-సంగెం

గ్రామాల్లో అతివృష్టి మూలంగా నీటితో నిండిపోయి అంటు వ్యాధులు ప్రభలే అవకాశం ఎక్కువగా ఉన్నందున వాటి నివారణ చర్యలు తీసుకోవాలని ఎంపీపీ కందగట్ల కళావతి అన్నారు. శనివారం అంటువ్యాధుల నివారణ చర్యలపై మండలంలో ఎంపీడీవో కార్యాలయంలో ఆమె అధ్యక్షతన అవగాహనసదస్సు, మండలస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాలలో పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత సురక్షితమైన మంచినీటి సరఫరా ప్రతి గ్రామానికి అందించేలాచర్యలు తీసుకోవాలని పంచాయతీకార్యదర్శులకు సూచనలు చేశారు. వాటర్ ట్యాంకర్ క్లీనింగ్ క్లోరినేషన్, మురికిగుంటలో ఆయిల్ బాల్స్ వేయడం దోమల నివారణ చర్యలు చేపట్టడం ఫాగింగ్ చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటేశ్వరరావు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అశోక్, పంచాయతీ కార్యదర్శులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

హలో మాదిగ ఛలో హైదరాబాద్ను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-మట్టెవాడ

ఎస్సీ వర్గీకరణ సాధన కోసం ఎస్సీ బిడ్డలు ఏకతాటిపైకి వచ్చి వర్గీకరణను సాధించుకోవాలని మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ వరంగల్ జిల్లా బాధ్యులు పల్లె ఉదయ్మాదిగ అన్నారు. మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఈఎస్ఐ వరంగల్ శాఖ బాధ్యులు బొచ్చు ఆనంద్ మాదిగ అధ్యక్షతన శనివారం నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా వరంగల్ జిల్లా ఇంచార్జీ ఉదయ్మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ ఉద్యమం గత 29 ఏళ్లుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణమాదిగ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వంపై పోరాటం చేస్తున్నారని వర్గీకరణ సాధించేవరకు జిల్లా ఉద్యోగులు అండగా నిలవాలని కోరారు. హైదరాబాద్లో ఆగస్టు రెండవవారంలో మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మునుగల సరిత మాదిగ, బొచ్చు సాంబయ్య మాదిగ, తల్లపెల్లి విజయకుమారిమాదిగ, ఏర్పుల యుగెందర్ మాదిగ , మాతంగి అమ్రుతమ్మమాదిగ, కాలువ రేఖ మాదిగ, వి.సునీత తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-హన్మకొండ

గత 31 రోజులుగా తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం సమ్మె చేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు, టిఎంఆర్పిఎస్, హనుమకొండ జిల్లా మున్సిపల్ యూనియన్ల నాయకులు డిమాండ్ చేశారు. సీఐటీయూ టీఎస్ ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో ఆదివారం హనుమకొండ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు టి .ఉప్పలయ్య, మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బరుపట్ల మహేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు యాస బాబు, టిఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు బోట్ల బిక్షపతి, హనుమకొండ జిల్లా కార్యదర్శి మున్నంగి రఘు, మూర్తిరాజు, మున్సిపల్ జేఏసీ నాయకులు వేల్పుల ధర్మరాజు ముఖ్యఅతిథిలుగా పాల్గొని ప్రసంగించారు. గ్రామపంచాయతీ కార్మికులు నెల రోజులుగా వారి సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేస్తున్నారని వారి న్యాయమైన డిమాండ్లు సమస్యలు పరిష్కరించకుంటే రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్లు, గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్లు ఐక్యంగా ఉద్యమించాల్సి వస్తుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ప్రతిభ పోటీలలో పాల్గొనాలి

పీఎన్ఎం జిల్లా కార్యదర్శి వలదాసు దుర్గయ్య

నవతెలంగాణ-మట్టెవాడ

ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ప్రతిభా పోటీలను ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు ప్రతిభా పోటీలు నిర్వహిస్తున్నట్లు పీఎన్ఎం జిల్లా కార్యదర్శి వలదాసు దుర్గయ్య తెలిపారు. ప్రతిభ పోటీలకు సంబంధించిన వివరాలను శనివారం తెలియజేసిన ఆయన మాట్లాడుతూ పాటలకు సంబంధించి దేశభక్తి అభ్యుదయ పాటలు ఉండాలని, ఉపన్యాసం మతసామరస్యంపై ఉండాలని, వ్యాసరచన భిన్నత్వంలో ఏకత్వంపై ఉండాలని, డాన్స్కు సంబంధించి దేశభక్తి అభ్యుదయ పాటలకు అని, ఏకపాత్రాభినయం డ్రెస్ కాంపిటీషన్ దేశభక్తి స్వాతంత్ర్య సమరయోధులకు సంబంధించి ఉండాలని నాటికలు మూఢనమ్మకాలు, బాల్యవివాహాల వంటి దురాచారాలకు వ్యతిరేకంగా ఉండాలని తెలిపారు. ప్రతి అంశానికి 100 రూపాయలు ఎంట్రీ ఫీజు ఉంటుందని తెలిపారు. ప్రతీ అంశంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ కన్సోలేషన్ బహుమతులతోపాటు పాల్గొన్న ప్రతి విద్యార్థినీ విద్యార్థులకు జ్ఞాపికతో పాటు ప్రశంసాపత్రం అందజేయబడుతుందని తెలిపారు. ఈనెల 11న ఉదయం 9 గంటల నుండి సాయంత్రం వరకు కిల వరంగల్ రోడ్డులోని రోటరీ క్లబ్ లో జరుగుతాయని తెలిపారు. విద్యార్థినీ, విద్యార్థులు ఆసక్తి గలవారు 9110729189 , 9989394612 నంబర్లను సంప్రదించగలరని తెలియజేశారు.

పార్టీల విధానాలు గమనిస్తున్న ప్రజలు



నవతెలంగాణ-నెక్కొండ

ప్రజా సంక్షేమానికి అనేక పథకాలతో ఆదర్శంగా నిలుస్తున్నామనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలను ప్రజలు గమనిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్పట్టణ అధ్యక్షుడు సింగం ప్రశాంత్ అన్నారు. శనివారం ఆయన ఇక్కడ మాట్లాడుతూ ప్రజలకు కొత్త రేషన్ కార్డులు ఇవ్వడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. ప్రజలకు పూర్తిస్థాయిలో సంక్షేమ పథకాలు అందుతున్నాయని చెప్పుకునే బీఆర్ఎస్ ప్రభుత్వం,ఆ పార్టీ నాయకులు కేవలం ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారే తప్ప పూర్తిస్థాయిలో సంక్షేమ అభివృద్ధి ఫలాలను ప్రజలకు అందించడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. గత తొమ్మిది సంవత్సరాల నుండి తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఏ ఒక్క కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేరున ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, అంతేకాకుండా కార్డు ఉన్న వాళ్ళలోసైతం వారికి కలిగిన సంతానానికి సంబంధించిన పేర్లను నమోదు చేయకుండా సంవత్సరాల కాలంగా కాలయాపన చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈదునూరి దిలీప్, పోలిశెట్టి భాను ప్రకాష్, రామరపు రాము, మోటం కిట్టు,చినూరీ కార్తిక్, బిర్రు కమలహసన్ తదితరులు పాల్గొన్నారు.

పరకాల ఏసీపీ కిషోర్ కుమార్కు సన్మానం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

నూతనంగా పరకాల ఏసీపీగా పదవీ బాధ్యతలు స్వీకరించిన కిషోర్ కుమార్ను నేషనల్ హ్యూమన్ రైట్స్ చైల్డ్ అండ్వుమెన్ ఎంపవర్మెంట్ ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షులు గోవర్ధన్ ఆధ్వర్యంలో ప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిసి పూలబొకే అందజేసి శాలువా కప్పి శనివారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ శ్యామ్, ప్రధాన సెక్రటరీ శ్రీను,కార్యదర్శి మేఘ రాజ్,జాయింట్ సెక్రటరీ సంతోష్, లేడీస్ వింగ్ ప్రెసిడెంట్ అమరావతి,స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ కళ్యాణి, సుప్రియ, సరిత తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదుదారులపై దాడి అమానుషం

రియాల్టర్ల బాధితులకు బీఆర్ఎస్, 9వ వార్డు వాసులు సంఘీభావం

నవతెలంగాణ-నర్సంపేట

ఫిర్యాదుదారులపై రియాల్టర్ల దాడి అమానుషమని బీఆర్ఎస్ యువజన విభాగం పట్టణాధ్యక్షులు రాయిడి దుశ్యంత్ రెడ్డి అన్నారు.రియాల్టర్లచే దాడికి గురైన బాధితులను బీఆర్ఎస్ పట్టణ నాయకులు, 9వ వార్డు బాధ్యులు కలుసుకొని సంఘీభావం చెప్పారు.ఈ సందర్భంగా దుశ్యంత్ రెడ్డి మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా వెంచర్ చేయాడాన్ని అభ్యంతరం తెలుపుతూ ప్లాట్లు కొనుగోలు చేసిన వ్యక్తులు అధికారులకు ఫిర్యాదు చేయగా అనుమతి రాకపోవడానికి కారకుడివి మీరే అంటూ షేర్ల వీరస్వామి కుటుంబంపై రియాల్టర్లు దాడికి పాల్పడి భయభ్రాంతులకు గురిచేయడం హేయమైన చర్య అన్నారు.ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సారధ్యంలో నియోజకవర్గం అభివృద్ధి చెందుతున్న తరణంలో రియాల్టర్లు భౌతికదాడులకు పాల్పడుతూ అమానుషంగా వ్యవహరించడం చెడ్డపేరు తీసుకొస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యలు అనాగరికమని విమర్శించారు. అభివృద్ధి చెందుతున్న తరణంలో ఈ చర్యలు ఆహ్వానించదగినవి కావన్నారు. బీఆర్ఎస్ ఇలాంటి చర్యలను ఎట్టి పరిస్థితిలో సహించదని ఇకపై ఎవరికి భయపడొద్దని పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.దాడికి పాల్పడి వారిపై ఎంతటి స్థాయిలో ఉన్న చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్, మాజీ కౌన్సిలర్ మండల శ్రీనివాస్, బీఆర్టీయు జిల్లా అధ్యక్షులు గోనె యువరాజు, వార్డు బాధ్యులు వలస సత్యనారాయణ, బొద్దిరెడ్డి నర్సింహారెడ్డి, ఎస్ఎన్. హరిబాబు, మల్లాది రవీందర్ రెడ్డి, దొంగరి నవీన్, గొడిశాల గిరినాథ్, ముద్ద వేణు, గుగులోతు బద్రు, పసరకొండ రమేష్, చొప్పరి ఓదేలు, బిక్షపతి, నూనె మల్లయ్య, కొలువుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



మంత్రి హరీష్‌రావును కలిసిన సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి



నవతెలంగాణ-గణపురం

తెలంగాణ రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి హరీష్ రావు ను సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి శనివారం హైదరాబాద్ కొకాపేట లోని వారి నివాసంలో కలిశారు సంఘ పరిధిలో 6 కోట్ల రూపాయల అప్పు ఉందని ఇప్పటి వరకు 80 లక్షల రూపాయల మాఫీ వచ్చిందని తెలిపారు ప్రభుత్వం చేసే రుణమాఫీ ముందుగా సంఘ పరిధి రైతులకు ఇస్తే రైతులకు న్యాయం జరుగుతుందని మంత్రి కి వివరించారు. కొన్ని సంఘాలు ఎస్బిఐ సీడెడ్ లో ఉన్నందుకు రైతలకు ఎలాంటి కొత్త లోన్ లు ఇవ్వలేని తెలిపారు దీంతో మంత్రి హరీష్ రావు సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు.

జిపి కార్మికుల సమస్యలపై అసెంబ్లీలో గలమెత్తిన ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు



నవతెలంగాణ-మహాముత్తారం/మహదేవ్‌పూర్

అసెంబ్లీ లో గ్రామ పంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని , మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేసి, కేటగిరి వైజ్ గా రెగ్యులర్ చేయాలని అసెంబ్లీ గళ మెత్తిన ఎమ్మెల్యే శ్రీధర్ బాబు ,తెలంగాణ రాష్ట్రములోగ్రామ పంచాయితీ కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా గత నెల రోజులుగా సమ్మె చెయ్యడం జరుగుతుంది. సంబంధిత శాఖ మంత్రి వర్యులు గ్రామ పంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కారోబార్లు, పంప్ ఆపరేటర్లు, ఎలక్ట్రీషన్స్, సఫాయి కార్మికుల మల్టీ పర్పస్ విధానాన్ని రద్దుచేసి కేటగిరి వైజ్ గా వీళ్లను రెగ్యులర్ చేయాలని కనీస వేతనంఇవ్వాలని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు అసెంబ్లీ లో కోరారు.

వరద బాధితులకు నష్టపరిహారం అందించాలి



నవతెలంగాణ-మల్హర్/కాటారం

పెద్దపల్లి,భూపాలపల్లి జిల్లాల్లోని మంథని నియోజకవర్గంలో వరదలతో నష్టపోయిన బాధిత రైతులకు,ఇండ్లు మునిగిన బాధితులకు ప్రభుత్వం నుంచి నష్టపరిహారాన్ని అందజేయాలని కాటారం పిఏసిఎస్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు చల్లా నారాయణరెడ్డి విరివిరిగా శనివారం వివిధ శాఖల మంత్రులను కలిసి సిఎం కేసీఆర్ దృష్టికి తీసుకపోయి రైతులకు నష్ట పరిహారాన్ని అందించేలా చూడాలని వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు ఇటీవలే కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా మంథని నియోజకవర్గంలోని ఓడేడు, అడవి శ్రీరాంపూర్, సోమన్ పల్లి, కుంభంపల్లి, నాగేపల్లి, స్వర్ణపల్లి, వెంకటాపూర్, గోపాలపూర్, ఆరెందా, మంథని, చిన్న ఓదాల, పెద్ద ఓదాల,మల్లారం, తాడిచర్ల, చిన్నతూండ్ల,పెద్దతూండ్ల, వళ్లెంకుంట, పీవీ నగర్,ఖమ్మంపల్లి, దామెరకుంట గ్రామాల్లో పంట, ఆస్తి నష్టం జరిగిన రైతులకు నష్టపరిహారాన్ని అందించాలని ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లాలని మంత్రులుఎర్రబెల్లి దయాకర్‌రావు, కొప్పుల ఈశ్వర్, సత్యవతి రాథోడ్, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, రాష్ట్ర ప్రణాళికల సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ లకు వినతి పత్రాలు అందజేశారు.

ఓసిత్రీ ఉద్యోగుల వసూళ్లపై ఇంటలిజెన్స్ పోలీసుల ఆరా..?

శ్రీబాలాజీ ల్యాండ్ లూజర్ అసోసియేషన్ రద్దుకు రంగం సిద్ధం

ఫోన్ రికార్డులు తీసుకున్న సింగరేణి అధికారులు



నవతెలంగాణ-గణపురం

సింగరేణి ఓసి త్రీ రామప్ప కాలనీలో స్వీ పింగ్ పోస్ట్ లో డబ్బులు వసూలు చేస్తున్న విషయంపై ఇంటలిజెన్స్ పోలీసులు ఆరా తీస్తున్నారు. శ్రీ బాలాజీ ల్యాండ్ లూజర్ అసోసియేషన్ ను రద్దు చేసేందుకు సింగరేణి జీఎం రంగం సిద్ధం చేసినట్లు తెలిసింది. అంతేకాక డబ్బుల విషయంలో లావాదేవీలు జరిపిన ఫోన్ రికార్డులను సింగరేణి అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. బసవరాజుపల్లి సింగరేణి ఓసి త్రీ లో బసవరాజు పల్లి. పరుశురాంపల్లి. గుర్రంపేట. నగరంపల్లి. గ్రామాలకు చెందిన వారు భూములు కోల్పోయారు. ఈ క్రమంలో ల్యాండ్ లూజర్లు 27 మంది కలిసి శ్రీ బాలాజీ ల్యాండ్ లూజర్ అసోసియేషన్ ను 2022లో రిజిస్ట్రేషన్ చేయించుకున్న విషయం తెలిసిందే. ఈ అసోసియేషన్ పేరు మీద ఒక కోటి రూపాయల సివిల్ టెండర్ రాగా. ఈ అసోసియేషన్ పేరుమీద 32 మంది భూ నిర్వాసితులను రామప్ప కాలనీలో రెండు సంవత్సరాల పాటు స్వీపింగ్ మురికి కాలువలు క్లీన్ చేయడం రోడ్లు ఊడ్చడం లాంటిది చేయవలసి ఉంటుంది. అయితే ఈ ఉద్యోగంలో చేరేందుకు శ్రీ బాలాజీ ల్యాండ్ లూజర్ అసోసియేషన్ లో కొందరు ఒక్కొక్కరి వద్ద డబ్బులు వసూలు చేసి ఉద్యోగాలు ఇస్తామని నమ్మబలికారు. ఒక్కొక్క ఉద్యోగానికి లక్ష నుండి రెండు లక్షల రూపాయల వరకు వసూలు చేశారు. ఈ విషయాన్ని నవతెలంగాణ పత్రికలో ప్రచురణ కాగా ఈ విషయంపై ఇంటలిజెన్స్ పోలీసులు ఆరా తీస్తున్నారు. కాగా సింగరేణి అధికారులు శ్రీ బాలాజీ ల్యాండ్ లూజర్ అసోసియేషన్ను రద్దు చేసేందుకు రంగం సిద్ధం చేసినట్టు తెలిసింది. కాగా ఈ డబ్బుల తతంగం మాట్లాడే క్రమంలో కొందరు రికార్డ్ చేయగా ఆరికార్డులను సింగరేణి అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది.

గృహలక్ష్మి ఇల్లు మంజూరు చేయండి.. సారు

నవతెలంగాణ-మహాముత్తారం



నిలువ నీడ లేకుండా అగమ్య గోచరంగా రోజులు గడుపుతున్నామని ముత్తారం కి చెందిన పుట్టల లక్ష్మి - వెంకటయ్య కలెక్టర్ ను వేడుకున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహా ముత్తారం మండల కేంద్రానికి చెందిన పుట్టలో లక్ష్మీ- వెంకటయ్య గత సంవత్సరం జూలై, ఆగస్టు నెలలో కురిసిన భారీ వర్షాలకు ఉన్న గూడు పూర్తిగా నేల మట్టం అయిందని వారు అన్నారు. రోజు కూలికి వెళితే గాని పూట గడవని పరిస్థితి మాదని, ఉన్న ఇల్లు భారీ వర్షాలతో కూలిపోవడంతో నిలువ నీడ లేకుండా జీవితం గడుపుతున్నామని, ఇల్లు కూలడంతో ప్రభుత్వ సహాయం కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగిన కూడా ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. మాకు ఎటువంటి ఆధారం లేదు. ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం గహలక్ష్మి లొ ఇల్లు మంజూరు చేయాలని కలెక్టర్ న్ని వేడుకుంటున్నారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం



నవతెలంగాణ-బయ్యారం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు పరచడంలో విఫలమైందని ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు దాసరి శ్రీధర్ అన్నారు. శనివారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు కెసిఆర్ తెలంగాణ రాష్ట్రం వస్తే దళితుణ్ణి ముఖ్యమంత్రిని చేస్తా అని, వచ్చాక దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తా అని మోసం చేసి దళితుల ఓట్ల కోసం దళిత బంధు పేరుతో దళితులని మోసం చేస్తున్నాడని అన్నారు. 2014 కు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ల ద్వారా దళితులకు లోన్లు ఇచ్చేవారని, బిఆర్ఎస్ ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్లు ఎత్తివేసిందని, బిఆర్ఎస్ ప్రభుత్వానికి దళితుల పట్ల ప్రేమ ఉన్నట్టు నటిస్తుందని, మండలంలో రెండవ దఫా దళితబంధు లబ్దిదారులను నిస్పక్ష పాతంగా, అధికారుల చేత, గ్రామసభల ద్వారా లబ్దిదారులని ఎంపిక చేయాలని, ఎమ్మెల్యే వత్తిడి, ప్రమేయం లేకుండా చూడాలని మొదటి దాఫాలో లబ్దిదారుల ఎంపిక పారదర్శికంగా జరగలేదని, వారి పార్టీకి సంబందించిన వ్యక్తులకు కమీషన్లు తీసుకొని దళిత బంధు లబ్దిదారులని ఎంపిక చేసారని, ఈ దఫాలో నైనా నిస్పక్షపాతంగా లబ్దిదారుల ఎంపిక జరగాలని, లేని యెడల మండల వ్యాప్తంగా దళితులని సమాయాత్తం చేసి ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ ముట్టడి చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు కంబాల ముసలయ్య, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి, మండల ప్రధానకార్యదర్శి గట్ల గణేష్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బాల్యం రవి, నాయకులు సోమారపు వీరన్న, సోమారపు ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఆర్అండ్ఆర్ సమస్యలు పరిష్కరించాలి

అసెంబ్లీలో కోరిన ఎమ్మెల్యే శ్రీధర్ బాబు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మంథని నియోజకవర్గంలోని సింగిరెడ్డి పల్లి గ్రామంలోని ఆర్అండ్ఆర్ సంబంధించి మిస్సింగ్ అయిన దాదాపు 100 మంది కుటుంబాలకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీని ప్రభుత్వం ఇప్పటివరకు ఇవ్వలేదని వెంటనే ఇవ్వాలని మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్ బాబు శీతాకాల అసెంబ్లీ సమావేశంలో మాటాడారు అడ్యాల, రచ్చపల్లి మాత్రమే ఆర్ అండ్ ఆర్, పాల్ట్స్ ఇచ్చారని,సింగిరెడ్డి గ్రామానికి ప్లాట్ ఇవ్వలేదన్నారు.ఎక్స్లేషియా పరంగా ముందుకు వెళ్తున్నారని, సింగిరెడ్డిపల్లి, మంగళపల్లి, లద్నాపూర్, చందనాపూర్ ఎస్సికాలనితోపాటు ఇతర సింగరేణి ప్రభావిత గ్రామాలలో ఎక్స్లేషియా ఇవ్వలేదన్నారు.రామగిరిలో సింగోణికి సంబంధించిన భూ నిర్వాసిత గ్రామాలు చందనాపూర్, సింగిరెడ్డిపల్లి, పెద్దంపేట, మంగళపల్లి,జల్లారం, రచ్చపల్లిల ఎస్ కాలని లో భూ నిర్వాసితుల ఆర్ అండ్ అర్ చాలా సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లదునపూర్ గ్రామంలో 283 మందికి, ప్రయోజనం చేకూరని కొంతమంది ఆధారాలు ఉన్న వారికి వెంటనే ఆర్ అండ్ ఆర్ ఇవ్వాలన్నారు.అనేక రోజులుగా భూనిర్వాసితులు నిరసనలు తెలుపుతున్నా పట్టించుకోవడం లేదన్నారు.గతంలో లదునపూర్ గ్రామానికి మంత్రి, హరీశ్ రావు, కొప్పుల ఈశ్వర్ వచ్చిన సమయం లోనూ వారికి సమస్యలపై విన్న వించగా, పరిష్కరిస్తామని హామీ కూడా ఇచ్చారని గుర్తు చేశారు.చాలా రోజులుగా పెండింగ్లో ఉన్న సమ స్యలను పరిష్కరిం చి, భూనిర్వా సితులకు



ఆర్అండ్ ఆర్ ఇవ్వాలని కోరారు.చందనాపూర్ ఎస్సీ కాలనీలో వరదలు వచ్చినప్పుడు కరెంటు తీయడం జరిగింది.. మానవ దక్ప థంతో కరెంటు ఇవ్వమ్మంటే కరెంటు ఇవ్వలేని పరిస్థితి అక్కడున్న సింగరేణి అది, కారులదేన్నారు.సింగరేణి కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ ను ఎప్పుడు రెగ్యులర్ చేస్తారో ప్రభుత్వం తెలపాలి,ఎండిఓ ఆపరేటర్స్ గా పని చేసేవాళ్లను సింగరేణి ఎంప్లా యిస్ గా ఎప్పుడు చేస్తారో ప్రభుత్వం తెలియజేయాలని డిమాండ్ చేశారు.

మోరంచపల్లె వరద బాధితులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం



అసెంబ్లీ లో న్యాయం చేయాలని కోరిన ఎమ్మెల్యే గండ్ర

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్

నవతెలంగాణ-భూపాలపల్లి

భూపాలపల్లి మండలం మొరంచపల్లి వరద బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని అసెంబ్లీ సమావేశాలలో బాధితులకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే గండ్ర కోరారని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్ (గోపా)సంఘం ఉమ్మడివరంగల్ జిల్లా అధ్యక్షులు జేఏసీ కో కన్వీనర్ ప్రో"చిర్ర రాజు గౌడ్ లు తెలిపారు. శనివారం గౌడ అఫిషియల్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (గోపా) గౌడ జన హక్కుల పోరాట సమితి (మోకు దెబ్బ) జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఆధ్వర్యంలో మోరంచపల్లి వరద భాదిత 40 గౌడ కుటుంబాలకు సుమారు లక్ష రూపాయల విలువ చేసే బియ్యం,నిత్యావసర వస్తువులు, చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్, గౌడ అఫిషియల్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు జేఏసీ కో కన్వీనర్ ప్రొఫెసర్ చిర్ర రాజు గౌడ్ లో మాట్లాడుతూ...ప్రకతి వైపరీత్యం వల్ల మోరంచపల్లి గ్రామం చిన్న భిన్నమైందని గ్రామస్తులు పూర్తిగా నష్టపోయారని అన్నారు. వరదల్లో నష్టపోయిన మొరంచపల్లె గ్రామానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని వరదలు వచ్చిన రోజు నుండి భూపాలపల్లి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి మోరంచపల్లి వరద బాధితులకు వెన్నంటి ఉంటూ వరదల్లో చిక్కుకున్న వారి కోసం సీ.ఎం కేసీఆర్ మంత్రి కేటీఆర్ ను సంప్రదించి హెలికాప్టర్ లను,వాటర్ బోట్లను, ఎండిఆర్ ఎఫ్ బందాలను మోరంచపల్లి కి రప్పించి వరదల్లో చిక్కుకున్న వారిని రక్షించారని తెలిపారు. జీఎంఆర్ఎం ట్రస్టు ద్వారా ఇంటింటికి 4వేల రూపాయల నగదు అందించారని, ప్రభుత్వంతో మాట్లాడి తక్షణ సహాయం కింద ఇంటికి పదివేల రూపాయల చెక్కులను పంపిణీ చేశారనిఅన్నారు.పలు స్వచ్చంద సంస్థల ప్రతనిధుల తో మాట్లాడి వరదల్లో నష్టపోయిన మోరంచపల్లి గ్రామస్తులకు బియ్యం,నిత్యవసర సరుకులు గ్యాస్ స్టౌలు అందించారన్నారు. అన్నారు.సర్వం కోల్పోయిన 19 చెంచు కుటుంబాలకు డబుల్ బెడ్ రూములు కూడా కేటాయించాలని జిల్లా కలెక్టర్ ను కోరినట్లు తెలిపారు..అంతేకాకుండా నిన్న జరిగిన అసెంబ్లీ సమావేశాలలో మోరంచపల్లి గ్రామంతో పాటు భూపాలపల్లి నియోజక వర్గంలో వరదల్లో నష్టపోయిన పలు గ్రామాలకు పెద్ద మొత్తంలో ఆర్థిక సాయం అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్నిఎమ్మెల్యే గండ్రవెంకటరమణారెడ్డి గారు కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలోస్థానిక సర్పంచ్ కమల, బిఆర్ఎస్ జిల్లా నాయకులు నూకల నరసింహ రెడ్డి మోకు దెబ్బ రాష్ట్ర నాయకులు బుర్ర కుమారస్వామి గౌడ్, తాటి అశోక్ గౌడ్, గోపా జిల్లా కన్వినర్ బర్ర సునీత గౌడ్ జిల్లా నాయకులు పెరుమండ్ల తిరుపతి గౌడ్ , కోలరాజమల్లు గౌడ్,బుర్ర సదానందం గౌడ్, పిఎసిఎస్ డైరెక్టర్, జిల్లా నాయకులు పులి వేణుగోపాల్ గౌడ్,మున్సిపల్ కౌన్సిలర్ హారిక శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ మేకల మల్లేష్ గౌడ్ , బిఆర్ఎస్ అర్బన్ యూత్ అధ్యక్షులు బుర్ర రాజు గౌడ్, టేకుమట్ల మండల బిఆర్ఎస్ అధ్యక్షులు సట్ల రవి గౌడ్, తెలంగాణ గౌడ సంఘం హన్మకొండ జిల్ల అధ్యక్షులు శ్రీపతి గోపి గౌడ్, గోపా హన్మకొండ నాయకులు ఏరుకొండ రమేశ్ గౌడ్, జిల్లా నాయకులు నాగపురి సమ్మయ్య గౌడ్,లారీ అసోషియేషన్ జాయింట్ సెక్రటరీ గంజి చిరంజీవి గౌడ్, బొమ్మ రమేశ్ గౌడ్, జిల్లా నాయకులూ మాచర్ల నర్సయ్య, గౌడ యూత్ నాయకులు కోల సాయి, బుర్ర అశోక్, బుర్ర మహేష్, బుర్ర అనిల్ నాయకపు బన్ని తదితరులు పాల్గొన్నారు.

సూరారం గ్రామంలో ఫారెస్ట్ అధికారుల దౌర్జన్యం

దళితుల భూముల్లో టాక్టర్లతోదున్నిమొక్కలను నాటే ప్రయత్నం

120 కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం

ప్రజా ప్రతినిధులు, అధికారులు ఆదుకోవాలని విజ్ఞప్తి

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

జయశంకర్ జిల్లా భూపాలపల్లి మహాదేవపూర్ మండలం సూరారం గ్రామంలోని కుమ్మరి కుంట గత 20 సంవత్సరాలుగా పోడు చేసుకుంటూ వ్యవసాయం చేసుకుంటున్న ఎస్సీ మాదిగ కులాల వాళ్లము మా భూమిపై శనివారంపోలీస్ ఫారెస్ట్ అధికారులు వచ్చి దౌర్జన్యంగా ట్రాక్టర్లతో దున్ని చడం జరుగుతుంది గత ప్రభుత్వం కిరణ్ కుమార్ రెడ్డి పాలనలో 2013 సంవత్సరం లో మాకు అంతిమ పట్టా సర్టిఫికెట్లు ఒక్కొక్కరికి 18 గుంటల చొప్పున మహాదేవపూర్ తాసిల్దార్ ఆఫీస్ నుండి ఇవ్వడం జరిగింది కావున ఫారెస్ట్ అధికారులు మా భూమి పై వచ్చి మీకు ఏ ఆధారం ఉన్నాయో తీసుకొని రావాలని బెదిరిస్తూ అడ్డుపోయిన వారిని ఇష్టానుసారంగా మాట్లాడుతూ పోలీసు వారితో బెదిరి



స్తున్నారు మీపై కేసులు అయితాయని మీరు అడ్డు రావద్దని పదే పదే తెలుపుతున్నారు కావున మా యందుదయ తలచి జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ స్పందించి మా భూములు మాకు వచ్చేటట్టుగా చొరవ వాలని మాజీ సర్పంచి కొయ్యల మల్లయ్యమాజీ ఎంఆర్పిఎస్ అధ్యక్షులు దుర్గయ్యమరియు దళితులుకోరారు మహాదేవపూర్ మండలం ప్రజా ప్రతినిధులు మరియు అధికారులు చొరవ తీసుకోవాలని వారు కోరారు.

9న జిల్లాస్థాయి యువజనోత్సవాన్ని విజయవంతం చేయండి



నవతెలంగాణ-భూపాలపల్లి

నెహ్రూ యువ కేంద్ర వరంగల్ యువజన వ్యవహారాలు మరియు క్రీడల మం త్రిత్వ శాఖ భారత ప్రభుత్వం సౌజన్యంతో అజాదికా అమృత్ మహోత్సవ్ కార్య క్రమంలో భాగంగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 9 న ఏర్పాటు చేస్తున్న జిల్లాస్థాయి యువ ఉత్సవ్ కార్యక్రమం లో యువత పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ పుల్లా కరుణాకర్ పిలుపునిచ్చారు. శనివారం, జిల్లా యువజన అధికారి చిం తల అన్వేష్, నెహ్రూ యువ కేంద్ర వాలంటీర్లతో కలిసి గోడ పత్రి కను ఆవిష్క రించారు. ఈసందర్భంగా జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్ మాట్లాడుతూ పోటీలలో పాల్గొన దలుచుకున్న సభ్యులు ముందుగానే ఈక్రింది ఆన్‌లైన్‌లింక్‌ద్వారాhttps://docs.google.com/forms/d/1t1mvN38VcfBmKlo43QkJeWfWNLPbURk1glkXMYIXVWw. రిజిష్టర్ వేసుకోవాలని అన్నారు. ఒక్కొక్క కాంపిటీషన్లో పరిమితితో కూడిన నిబంధనలు ఉండటం వలన సత్వరమే రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మరిన్ని వివరాలకు 0870-2958776 కాంటాక్ట్ నెంబర్లు 7287920310, 7013427603 ఫోన్ నెంబర్ లలో కానీ సంప్రదించాలని జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్ తెలిపారు.

కలప అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

నవతెలంగాణ -కొత్తగూడ



కలప అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎఫ్ఆర్ఓ వజహత్ హెచ్చరించారు. అక్రమంగా తరలిస్తున్న కలప, వెదురు బొంగులను శనివారం అటవీ అధికారులు దాడి చేసి పట్టుకున్నారు.తమకు అందిన ముందస్తు సమాచారంతో మండలంలో మొండ్రాయి గూడెం సమీపంలోని చక్రాల తండా వద్ద బోలేరో వాహనంలో అక్రమంగా తరలిస్తున్న సుమారు రెండు లక్షల రుపాయల విలువైన టేకు కలప, వెదురును మండలం నుంచి నల్లబెల్లి మండలం రుద్రగూడెం గ్రామానికి తరలిస్తుండగా పట్టుకున్నామన్నారు. ఎఫ్ఎస్ఓ మోహన్ ఆధ్వర్యంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా అక్రమంగా తరలిస్తున్న కలప వాహనాన్ని చాకచక్యంగా పట్టుకున్నారని చెప్పారు. కలప పట్టుకున్న సిబ్బందిని అభినందించారు.

మోరంచ పల్లి గ్రామ ప్రజలకు అండగా నిలవాలి

జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. నారాయణబాబు



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

సాటి మానవులుగా మానవత్వం చాటుకోవాలని మోరంచపల్లి గ్రామ ప్రజలకు అండగా నిలవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి నారాయణ బాబు అన్నారు. శనివారం కర్ణాటక రాష్ట్ర హైకోర్ట్ రిటైర్డ్ ప్రధాన న్యాయమూర్తి వై. భాస్కర్ రావు తో కలిసి జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మోరంచ గ్రామ పంచాయితీ ఆవరణంలో ప్రజలకు భరోసానివ్వడం కోసం న్యాయ అవగాహన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వరద బాధితులను దుస్తులను పంపిణీ చేశారు. అనంతరం బాధితులు మాట్లాడుతూ.. తమ గ్రామాన్ని వేరే ప్రాంతానికి తరలించాలని, వరదల్లో పంటలు కూడా పూర్తిగా కోల్పోయాము కాబట్టి బ్యాంకు రుణాలను అన్నిటిని మాఫీ చేయాలని, తమకు ప్రభుత్వ ఇండ్లను మంజూరి చేపించాలని ప్రజలు న్యాయమూర్తులకు విన్నపం చేశారు. వరదల్లో కుటుంబ సభ్యులను కోల్పోయి దుక్కరిల్లుతున్న వృద్దులను ఓదార్చారు, ధైర్యం చెప్పారు. ఈసందర్భంగాజిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. నారాయణ బాబు సతీ సమేతంగా హాజరై మాట్లాడుతూ.. గ్రామ ప్రజలకు అండగా నిలవడం కోసం యావత్తు న్యాయవ్యవస్థ ప్రజల వద్దకు రావడం జరిగింది అన్నారు. సమాజంలోని స్వచ్చంధ సంస్థలు మరియు అన్ని వర్గాల ప్రజలు సాటి మనుషులుగా కదిలి వచ్చి మోరంచ గ్రామ ప్రజలకు అండగా నిలవాలని, మానవత్వం చాటుకోవాలని హితవు పలికారు. . ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కే. జయరాం రెడ్డి , జిల్లా ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్. రాంచందర్ రావు, భూపాలపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ రామ్ నర్సింహా రెడ్డి, మోరంచ గ్రామ సర్పంచ్ లకిడే కమల, న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది, కోర్ట్ సిబ్బంది, పోలీసు సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్స్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మల్హార్ తహశీల్దార్‌గా వై.శ్రీనివాస్ బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల తహశీల్దార్‌గా వై శ్రీనివాస్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ విధులు నిర్వహించిన పి.శ్రీనివాస్ భూపాలపల్లికి బదిలీ చేశారు .ప్రస్తుతం విధుల్లో చేరిన తహశీల్దార్ మంగపేట నుంచి బదిలీపై వచ్చారు. నూతన తహశీల్దార్ కు రెవెన్యూ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

పాఠశాల యాజమాన్యాలు నిబంధనలు పాటించాలి



నవతెలంగాణ-తొర్రూరు

ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు, స్కూల్ బస్సు డ్రైవర్లు బస్సులను నడిపే క్రమంలో ప్రభుత్వ నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలని డీఎస్పీ జి.వెంకటేశ్వర బాబు అన్నారు. శనివారం తొర్రూరు సర్కిల్ పరిధిలోని ప్రైవేట్ స్కూల్ యాజమాన్యానికి, ప్రైవేట్ స్కూల్ బస్ డ్రైవర్లకు స్థానికంగా నిర్వహించిన అవగాహన సదస్సులో డీఎస్పి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఇటీవల దంతాలపల్లి, కేసముద్రం ప్రాంతాల్లో జరిగిన బస్సు ప్రమాదాలను గుర్తు చేస్తూ ఇలాంటి సంఘటనలు ఎట్టి పరిస్థితుల్లోనూ పునరావృతం కాకూడదని తెలిపారు. ప్రతినెలా క్రమం తప్పకుండా బస్సు కండిషన్‌ని చెక్ చేసుకోవాలన్నారు. డ్రైవర్‌కు ఎట్టి పరిస్థితుల్లో సెల్‌ఫోన్ ఇవ్వకూడదని సూచించారు. బస్సుకు సంబ ంధించిన ఎలాంటి చిన్న చిన్న రిపేర్లు అయినా అశ్రద్ధ చేయొద్దని తెలిపారు. పిల్లలను బస్సు ఎక్కించేటప్పుడు, దించేటప్పుడు జాగ్రత్తగా చూసుకోవాలన్నారు డ్రైవర్‌కు ప్రతి మూడు నెలలకు ఒకసారి వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు.నిబంధనలు పాటించకుండా నిర్లక్ష్యం వహించి కండిషన్ మంచిగా లేని బస్సులను నడిపి ప్రమాదాలు జరిగి మరణాలు సంభవిస్తే డ్రైవర్ పై, ఆయా పాఠశాలల యాజమాన్యాలపై 304-11సెక్షన్ కింద కేసు నమోదు చేసి చర్యలు తీసుకోబడతాయని డిఎస్పి జి.వెంకటేశ్వర బాబు హెచ్చరించారు. ఈకార్యక్రమంలో తొర్రూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, ఎంఈఓ బి రాము, తొర్రూర్ సర్కిల్ ఎస్ఐలు జి సతీష్, సిహెచ్ రమేష్, కే జగదీష, క్రాంతి , బి .రాజు, ప్రైవేట్ స్కూల్ యజమానులు దేవేందర్‌రెడ్డి, రమేష్, జయప్రకాష్, ప్రైవేట్ స్కూల్ డ్రైవర్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

కేజీబీవీని ఆకస్మిక తనిఖీ చేసిన జడ్జి సరిత



నవతెలంగాణ-తొర్రూరు

విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని స్థానిక జూనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవా సంస్థ చైర్మన్ మట్టా సరిత అన్నారు. శనివారం స్థానిక కేజీబీవీ పాఠశాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. భోజనశాలను తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న భోజన సదుపాయాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల నిర్వహణ, పారిశుధ్యం, తాగునీరు వంటి సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. మరుగుదొడ్ల నిర్వహణలో విద్యార్థినులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని సూచించారు. పాఠశాల సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎప్పటికప్పుడు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మికులకు రోజు కూలి రూ 600 ఇవ్వాలి



నవతెలంగాణ-బయ్యారం

వ్యవసాయ రంగంలో ఎండనకా వానకా చలి అనక పని చేస్తున్న వ్యవసాయ కూలీలకు కనీస వేతన చట్టాన్ని సవరించి రోజు కూలి రూ 600 ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు మండ రాజన్న డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో వ్యవసాయ కూలీల గ్రూప్ మీటింగు ఏర్పాటు చేసి ఆయన మాట్లాడుతూ..వ్యవసాయ కార్మికుల కుటుంబంలో విద్య వైద్యం ఖర్చులు భరించలేని భారంగా మారాయని పాలక ప్రభుత్వాలు అన్ని రంగాలను కార్పొరేట్ మయం చేశారని వీటి ఫలితంగా స్కూల్ ఫీజులు పుస్తకాల ధరలు రవాణా చార్జీలు ఆసుపత్రి ఫీజులు మందుల ధరలు కరెంటు చార్జీలు సెల్‌ఫోన్ టీవీ చార్జీలు పెంచి పేదవాలను దీనస్థితికి, పెద్దవాళ్ళకు అనుకూలమైన విధానాలు పాలకవర్గాలు అమలు చేస్తున్నాయని మండిపడ్డారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 2016 సంవత్సరంలో తీసుకొచ్చిన కనీస వేతన జీవోను సవరించలేదని, ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా సమీక్షించి కనీస వేతనాలు నిర్ణయించి లేబర్ డిపార్టుమెంటు అలాగే రెవిన్యూ డిపార్ట్మెంట్ ద్వారా టామ్ టామ్ వేయించి కనీస వేతనాల గురించి ప్రభుత్వ ప్రచారం చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పేదలను సమీకరించి కనీస వేతనాల కోసం మరిన్ని పోరాటాలు చేస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కూలీ మేస్త్రీలు సుశీల, పార్వతి, వెంకటమ్మ లక్ష్మీ, భద్రమ్మ, సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

చెరువులో పడి హమాలి కార్మికుడు మృతి

నవతెలంగాణ-మల్హర్‌రావు



ప్రమాదవశాత్తు ఈదుల చెరు వులో పడి పెనుగొండ వినోద్ (30) అనే హమాలి కార్మికుడు మతి చెందిన సంఘటన మండల కేం ద్రమైన తాడిచెర్లలో శనివారం చోటు చేసుకుంది.మతుని భార్య పెను కొండ లక్ష్మీ, కొయ్యూర్ పోలీసుల పూర్తి కథనం ప్రకారం వినోద్ హమాలి కార్మి కునిగా పనిచేస్తూ కుటుంబ పోషణ చేస్తున్నాడు. శనివారం ఉదయం హమాలి సంఘము భవనం వద్దకు వెళ్లి వస్తానని చెప్పి మధ్యాహ్నం అయిన ఇంటికి రాక పోవడంతో భార్య ఫోన్ చేస్తే స్విచ్ అప్ ఉందని చెప్పారు. భార్య, అల్లుడు చల్లా నవీన్ భవనం వద్దకు వెళ్లి చూడగా లేకపోవడంతో వెతుకుతున్న క్రమంలో ఊరు ప్రక్కనున్న ఈదుల చెరువులో శవమై కనిపించాడని కన్నీరు మున్నీరైయ్యారు.వినోద్ బహిర్భుమికి వెళ్లి ఈత రాకపోవడంతోనే ప్రమాదవశాత్తు చెరువులో పడి మతిచెందినట్లుగా తెలిపారు. బార్య పిర్యాదు మెరుకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుగా ఎస్ఐ నరేశ్ తెలిపారు.

సిసి రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-గూడూరు



మండలంలోని వెంగంపేట గ్రామపంచాయతీలో పలు కాలనీలలో జెడ్పి సెక్టార్ స్టేట్ మ్యాచింగ్ గ్రాంట్ నిధుల కింద గూడూర్ జడ్పిటిసి గూగులోత్ సుచిత్ర బాలునాయక్ సహకారంతో రోడ్డు పనులను శనివారం ప్రారం భించారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కుందూరు శోభన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ కట్ల భవాని విష్ణు, ఉపసర్పంచ్ బొమ్మగాని దుర్గయ్య, వార్డు మెంబరు హైమా కుమారస్వామి, ఎర్రబోతుల యాదగిరి, గుగులోతువెంకన్న గ్రామ ప్రజ లు పాల్గొన్నారు.

పెనుగొలులో వైద్య శిబిరం

నవతెలంగాణ-వాజేడు

వాజేడు మండలం దత్తమైన అటవీ ప్రాంత గుట్టల పై ఉన్నటువంటి పెనుగోలు గ్రామానికి గుట్టలపైకి శుక్రవారం కాలి నడకనా బయలుదేరి వాజేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది శనివారం వైద్య శిభిరం ఏర్పాటు చేసి గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణి చేశారు. ప్రతి ఇంటికి దోమల మందు పిచికారీ చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్‌అసిస్టెంట్ చిన్ని వెంకటేశ్వర్లు, ఆశ కార్యకర్త పాల్గొన్నారు.



నవతెలంగాణ

జనగామ, ములుగు

ఆదివారం 6 ఆగస్టు 2023

గౌరవేణి సరితకు డాక్టరేట్



నవతెలంగాణ-ములుగు

కాకతీయ యూనివర్సిటీ గణితశాస్త్రం పరిశోధకురాలుగా గౌరవేణి ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేటకు చెందిన సరితకు డాక్టరేట్ లభించింది. ఈ మేరకు కేయూపరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ పీ.మల్లారెడ్డి సరితకు డాక్టరేట్ ప్రకటిం చినట్లు శనివారం తెలిపారు. మార్కోవ్ ప్రొసెస్ ఇన్ రిలియాబిలిటీ మోడల్స్ - ఫర్ పార్ మెన్స్ స్టడీ అనే అంశంపై కేయూ గణితశాస్త్ర విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ యం తిరుమలాదేవి పర్యవేక్షణలో సరిత పరిశోధన పూర్తి చేశారు. జిల్లా వెంకటా పూర్ మండలం పాలంపేట (రామప్ప) కు చెందిన సరిత ఆదివాసి కులంలో జ న్మించి నేషనల్ఫెలోపిష్ ఫర్‌హైయర్ ఎడ్యుకేషన్ ఆఫ్ ఎస్టీ స్టూడెంట్ నుండి ఫెలోషిప్ అందుకున్నారు. సరితను అధ్యాపకులు పరిశోధన విద్యార్థులు, బంధువులు అభినందించారు.

అసెంబ్లీలో నెల్లుట్ల ప్రస్తావించిన మంత్రి కేటీఆర్

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండలంలోని నెల్లుట్ల గ్రామం అభివృద్ధిలో జాతీయ స్థాయిలో అవార్డు దక్కింది కేంద్ర ప్రభుత్వమే సర్పంచ్‌ల పనితీరు అద్భుతం సర్టిఫికెట్ ఇచ్చిందని శనివారం జరిగిన మంత్రి కేటీఆర్ అసెంబ్లీ సమావేశాల్లో అవార్డు ఫోటోలు చూపించారు. దీంతో మండలంలోని నెల్లుట్లపేర్లు అసెంబ్లీలో ప్రస్తావించడం పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రైతుల కోసం పని చేస్తున్న ప్రభుత్వం బీఆర్ఎస్




నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం ఇది రైతు ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం పనిచేస్తున్న ప్రభుత్వం అని ఎంపీపీ సూడి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద రైతు రుణమాఫీ సందర్భంగా టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సూరపనేని సాయికుమార్ ఆధ్వర్యంలో కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీనివాసరెడ్డి హాజరై మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వం రైతు మేలుకోరే ప్రభుతం అని రైతు పక్షపాతి కేసీఆర్ అని, కేసీఆర్ ప్రభుతం వచ్చిన తర్వాతనే రైతులు తెలంగాణలో బాగుపడినారు అని,రైతులకు పంటకు పెట్టుబడి రైతుబంధు,రైతు మార్కెట్ కు వెళ్లకుండా పండించిన ధాన్యాన్ని రైతు దగ్గరే కొనుగోలు చేయడం,రైతు అనుకోకుండా అకాల మరణం సంభవిస్తే ఆ కుటుంబం రోడ్డు న పడకుండా రైతుబీమా రూపంలో రూ.5 లక్షల రూపాయలు రైతు కుటుంబ సభ్యులు దరఖాస్తు చేసుకున్న ఒక వారంలో నేరుగా అకౌంట్ లో వేస్తున్న ఏకైక ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వం మన మందరం రుణపడి ఉండాలని వారు కోరారు.

ఈ కార్యక్రమంలో మండల రైతు కోఆర్డినేటర్ పిన్నింటి మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి లకావత్ నరసింహ నాయక్, ములుగు జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ నెమలి బాలకృష్ణ ,పృథ్విరాజ్ ఉట్ల, ఎంపీటీసీలు వెలిశాల స్వరూప, ఆలూరి శ్రీనివాసరావు, ఎండి బాబర్ మండల కో ఆప్షన్ సభ్యుడు, రైతు మండల అధ్యక్షులు సూరనేని రవీంద్రరావు, మచ్చాపూర్ సర్పంచ్ రేగూరి రవీందర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు చుక్కగట్టయ్య, గ్రామ రైతు కోఆర్డినేటర్లు కొలసాని శ్రీనివాసరావు,పి శ్రీ రామ్ రెడ్డి,బొల్లం ప్రసాద్, మండల బీసీ సెల్ అధ్యక్షులు నాగాచారి, గోవిందరావుపేట మహిళ అధ్యక్షురాలు బత్తుల రాణి, సీనియర్ నాయకులు గోవిందరావుపేట ఉద్యమకారుల సంఘం అధ్యక్షులు అజ్మీర సురేష్, సీనియర్ నాయకులు దర్శనాల సంజీవ,కొండి రమేష్ ,వెంకన్న, డాక్టర్ హేమాద్రి, నామాల మురళి, సంసోద్ రాజన్ననాయక్, గ్రామ కమిటీ అధ్యక్షులు పస్రా తాటి కొండ శ్రీనివాసాచారి, గోవిందరావుపేట యూత్ అధ్యక్షులు జన్ను రాంబాబు, చల్వాయి గ్రామ ఉపాధ్యక్షులు కే కష్టారెడ్డి, గుండె శ్యామ్ చల్వాయి యూత్ కమిటీ అధ్యక్షులు, విజయ్, అజ్మీర బిక్కు,బి బిట్టు నాయక్, అజ్మీర లక్ష్మణ్, గట్టు ధర్మయ్య, జన్ను సుధాకర్, కే ఇంద్రారెడ్డి, టి వెంకటేశ్వర్,సూరనేని దేవేందర్, వి సత్యానారాయణ,కే రవి,మురళి, బి బిక్ష రెడ్డి, కుమ్మరి వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

ముర్రుపాలు బిడ్డకు శ్రేష్టం

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ



శిశువు జన్మించిన వెంటనే ముర్రిపాలు పట్టించినట్లయితే బిడ్డ ఆరోగ్యంగా ఎదుగుతుందని అంగన్వాడి సూపర్వైజర్ ఆఫ్రిన్ తెలిపారు. మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రం ఓడవాడబి 2లో శనివారం తల్లిపాల వారోత్సవం జరిగింది. వారోత్సవాన్నీ 8 అంగన్వాడి కేంద్రాలు కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ అంగన్వాడి సూపర్వైజర్ వారోత్సవాల్లో పాల్గొని తల్లులను ఉద్దేశించి మాట్లాడారు. బిడ్డ పుట్టిన గంటలోపే ముర్రుపాలు పట్టించినట్లయితే శిశువులో రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. కొంతమంది తల్లులు బయట దొరికే పాల డబ్బాలు శిశువుకు పట్టిస్తూ ఉంటారు. కానీ అది సరైన పద్ధతి కాదన్నారు. తల్లిపాలు ఒక రూపాయి కూడా ఖర్చు లేకుండా శిశువుకు పూర్తి ఆరోగ్యాన్ని కల్పిస్తాయన్నారు. తల్లి పాలలో అన్ని రకాల పోషక పదార్థాలు ఉంటాయన్నారు తల్లులు ఈ విషయాలను గుర్తుంచుకొని బిడ్డకు పాలను పట్టించాలన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు శ్రీలతతో పాటు లలిత కుమారి ,సరోజ ,రాజేశ్వరి, పద్మ, లలిత, భవాని ,తరంగిణి, ఆశ వర్కర్ స్వరూప, తల్లులు పాల్గొన్నారు.

వర్కింగ్ జర్నలిస్టు మండల అధ్యక్షుడుగా సురేష్

నవతెలంగాణ-మంగపేట



మంగపేట మండల వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ నూతన అధ్యక్షుడుగా వేమా సురేష్ ఎన్నికయ్యారు. శనివారం మండలం లోని మల్లూరు లక్ష్మీ బృంద వనం రిసార్టులో మండల వర్కింగ్ జర్నలిస్టుల సమావేశం ధర్మపురి శ్రీనివాస్, నిమ్మగడ్డ శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి హాజరైన మండల వర్కింగ్ జర్నలిస్టులు 35 మంది నూతన కమిటీని ఎన్నుకునేందుకు నిర్ణయించారు. అధ్యక్ష పదవికి వేమా సురేష్, కరుటూరు సాంబశివరావు, మేడ ఆదినారాయణలు, ప్రధాన కార్యదర్శి పదవికి వడ్లకొండ వీరయ్య, పల్లాపు రమేష్ లు పోటీకి నిలబడగా ఓటింగ్ నిర్వహించారు. ఓటింగ్ లో వేమా సురేష్ కు 21, కటుకూరి సాంబశివరావుకు 11, మేడ ఆదినారాయణకు 2 ఓట్లు పడ్డాయి దీంతో వేమ సురేష్ సమీప ప్రత్యర్థి సాంబశివరావుపై10 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ప్రధాన కార్యదర్శిగా వడ్లకొండ వీరయ్యకు 23 ఓట్లు రాగా పల్లాపు రమేష్ కు 8 ఓట్లు రాగా వడ్లకొండ వీరయ్య సమీప ప్రత్యర్థి పల్లాపు రమేష్ పై 15 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు వేమ సురేష్, వీరయ్యలు మాట్లాడుతూ మండలంలోని వర్కింగ్ జర్నలిస్టుల సమస్యల సాధనకు కృషి చేస్తామని ఇంటి స్థలాలు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు సాధిస్తామని భరోసా ఇచ్చారు. అదే విధంగా జర్నలిస్టుల సమస్యల సాధనకు ఐక్యంగా పోరాడి పరిష్కరిస్తామని నమ్మబలికారు. సమావేశంలో సీనియర్ జర్నలిస్టులు ఎర్రంం స్వామి, మేడ ఆదినారాయణ, కల్లెబోయిన శ్రీనివాస్, వడ్లకొండ శ్రీనివాస్, ధర్మపురి శ్రీనివాస్, అక్కినపెల్లి వెంకన్న, మఠం రమేష్, నిమ్మగడ్డ శ్రీనివాస్, కురిమిల్ల శ్యాం, సాంబశివరావు, నరేష్, రాజేష్, జయరాజ్, సురేందర్, పవన్ కల్యాణ్, స్నేహకుమార్ పాల్గొన్నారు.

గృహలక్ష్మికి దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-తాడ్వాయి

ఈనెల 10లోపు గృహలక్ష్మి కింద లబ్ది కోసం దరఖాస్తు చేసుకోవాలని టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దండోరా మల్లయ్య తెలిపారు. శనివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ గహలక్ష్మి పథకం అమలుకు సంబంధించి ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసిందని, మండలంలోని లబ్దిదారులందరూ గృహలక్ష్మి పథకం లబ్ది కోసం అవసరమైన వారు తమ దరఖాస్తులను ఆగస్టు 10లోపు మండల కార్యాలయాల్లో, జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక గహలక్ష్మి కౌంటర్లలో సమర్పించాలని ఆయన తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఆహార భద్రత కార్డు ఉన్నవారికి, సొంత ఇండ్లు లేని వారికి, ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 59 కింద లబ్ది పొందని వారిని అర్హులుగా ఎంపిక చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.ఆగస్టు 20వ తారీకు వరకు క్షేత్రస్థాయి విచారణ పూర్తి చేసి, ఆగస్టు 25 నాటికి గహలక్ష్మి పథకం కింద లబ్దిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు.

వైద్య సిబ్బంది అంకితభావంతో సేవలందించాలి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అల్లం అప్పయ్య

నవతెలంగాణ-ములుగు

ప్రస్తుతం సీజన్‌లో గ్రామాల్లో జ్వరాలు ప్రభలుతున్న దృష్ట్యా అందరు అంకితభావంతో పనిచేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అల్లం అప్పయ్య కోరారు. జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమం సమీక్ష సమావేశం డిఎంహెచ్‌ఓ మీటింగ్ హాల్లో జిల్లాలోని సబ్ యూనిట్ ఆఫీసర్స్ కు,సూపర్వైజర్ సిబ్బందికి,మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ మేల్ సిబ్బందికి, ల్యాబ్ టెక్నీషియన్స్‌కి నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్‌వో ఉద్దేశించి మాట్లాడుతూ ఇంటింటికి సర్వే చేపట్టాలని జ్వరం, తలనొప్పి, రోజు విడిచి రోజు జ్వరం రావడం మొదలగు లక్షణాలు ఉన్న వారిని గుర్తించాలని, వారి నుండి మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్లు రక్త పూత నమూనాలను సేకరించాలని, వారికి చికిత్స ఇవ్వాలని ఆదేశించారు. మలేరియా పాజిటివ్ ఉన్నట్లు తెలిసినట్లయితే వారికి పూర్తికాలపు చికిత్స అందజేయాలని తెలిపారు.ఈ సందర్భంగా మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ లు వారి ఉపకేంద్రాలలో వారి లక్ష్యాలకు అనుగుణంగా రక్తపోత నమూనా స్లైడ్స్ తీస్తున్నారా లేదా, దానిపై ప్రతి ఒక్కరినీ ప్రశ్నించారు. గ్రామాలలో ప్రజలకు పారిశుధ్యం పట్ల అవగాహన కల్పించాలని కోరారు. క్లిష్టతరమైన గ్రామాలకు దోమల మందు పిచికారి చేయాలని,సబ్‌యూనిట్ ఆఫీసర్స్ కి, సూపర్వైజర్ సిబ్బందికి, ఆదేశించారు.లక్ష్యాలకు అనుగుణంగా సిబ్బంది పనితీరు చేరుకోకుండా ఉన్నట్లయితే వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని ఆదేశించారు. ల్యాబ్ టెక్నీషియన్స్‌కి వారికి అవసరమైన రిఏజెంట్లు, ఎప్పటికప్పుడు నిల్వలు చూసుకోవాలని, వాటి కొరకై ఇండెంట్లు పెట్టాలని తెలిపారు.

ల్యాబ్‌కు వచ్చే స్లైడ్స్‌కు నిశితంగా పరిశీలించాలని పాజిటివ్ మలేరియా అని తేలినట్లయితే సంబంధితఅధికారులకు ఆవిషయం తెలియజేయాలని తెలిపారు.



డాక్టర్ క్రాంతికుమార్ ప్రోగ్రాం ఆఫీసర్ మాట్లాడుతూ మలేరియా వ్యాధిని నిర్లక్ష్యం చేయకూడదని, జ్వరము వచ్చిన ప్రతివారు దగ్గర్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి సంబంధిత పరీక్షలు చేయించుకొని చికిత్సలు తీసుకోవాలని తెలిపారు. మలేరియా జ్వరాన్ని నిర్లక్ష్యం చేసినట్లయితే తీవ్రమైన అనారోగ్యానికి గురై మరణాలు సంభవించే అవకాశాలు ఉంటుందని తెలిపారు.ఇంచార్జ్ అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ దుర్గారావు మాట్లాడుతూ, మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్స్ ఫీల్డ్ రిజిస్టర్లు మైంటైన్ చేయాలని, రక్తపూత నమూనాలను తీసిన ప్రతి ఒక్కరి వివరాలు ఫీల్డ్ రిజిస్టర్‌లో పొందుపరచాలని వారికి కావలసిన ఏమైనా ఉంటే డ్రగ్స్, ఆర్డిటి కిట్స్, స్లైడ్స్, రియాజేన్స్ కానీ ఎప్పటికప్పుడు సంప్రదించాలని వెంటనే వారికి అందజేయడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది డెమో తిరుపతయ్య, సిహెచ్‌ఓ సంపత్‌రావు, హెచ్‌ఈ.భాస్కర్, జిల్లాలోని సబ్ యూనిట్ ఆఫీసర్లు, సూపర్వైజర్ సిబ్బంది, మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

మంచినీటి కోసం రోడ్డెక్కిన మహిళలు

నవతెలంగాణ-లింగాలఘనపురం

మంచినీటి ఎద్దడి తట్టుకోలేక దినదినగండంగా గడుపుతున్న మహిళలు నీటి కోసం రోడ్డు ఎక్కిన సంఘటన శనివారం మండలం లోని నెల్లుట్ల గ్రామంలో చింతల్ బస్తి కాలనీలో చోటు చేసుకుంది. కాలనీ వాసులు తెలిసిన వివరాల ప్రకారం కాలనీలో గత కొన్ని నెలలుగా బోరు మోటార్ కాలిపోయింది.మిషన్ భగీరథ నీటి సరఫరా జరగడం లేదు. గ్రామ పంచాయతీ దష్టికి తీసుకువచ్చానా అటు గ్రామ పంచాయతీ వారు, అధికారులు పట్టించుకోకపోవడంతో ఆగ్రహించిన కాలనీ వాసులు ఖాళీ బిందెలు, బాగిట్ల తో జనగామ-మోత్కురు ప్రధాన రోడ్డు పై రాస్తారోకో నిర్వహించారు. చింతల్ బస్తి కాలనీ లో గత కొన్ని నెలలుగా ఉన్న నీటి కొరత సమస్య కారణంగా దగ్గరలో ఉన్న బావి దగ్గర నుండి ఒక వికలాంగుడు నీటిని తీసుకెళ్తున్న దశ్యం.ఇదీ మన నీటి సమృద్ధి లో జాతీయ



స్థాయి అవార్డు పొందిన గ్రామ పరిస్థితి. ఢిల్లీ లో అవార్డు తీసుకోవడం కాదు కనీసం గ్రామంలో నెలకొన్న మౌళిక సౌకర్యాలు కల్పించాలని గ్రామస్థులు అధికారులు ప్రజాప్రతినిధులు కోరుతున్నారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-జఫర్‌గడ్



మండల కేంద్రమైన గ్రామానికి చెందిన ఎండి మజాహర్ ఇటీవల మృతి చెందడంతో ఈ విషయం తెలుసుకున్న 1990-91 ఎస్ఎస్‌సి బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు రూ.35వేలు ఆర్థిక సాయం శనివారం అందజేశారు. మృతుడు కుమార్తె పేరుపై పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్ డిపాజిట్ చేసి అట్టి చెక్కును బాధిత కుటుంబానికి అందజేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఆర్ నరేందర్, సి హెచ్ అశోక్, రేవూరి రమేష్, సిరికొండ కుమార్, బైరి నాగరాజు, యుగంధర్ భువనగిరి నాగరాజు తోట శ్రీనివాస్ చెన్నయ్య, ఎండి కుద్దూస్,. సాయిలు తదితరులు పాల్గొన్నారు.

తెగిన కల్వర్టు ఇబ్బంది పడుతున్న గ్రామ ప్రజలు

పట్టింపు లేని అధికారులు ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-కొడకండ్ల



పదిరోజుల క్రితం అకాల వర్షాలు కురిసి భారీ వరద ఉధృతి రావడంతో మండలంలోని పాకాలలోని హరిజన కాలనీ వద్ద వరద తాకిడికి కల్వర్టు కొట్టుకుపోయి లోయగా ఏర్పడింది. దీని ప్రభావం వల్ల గ్రామంలోకి ఆటోలు బైకులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షాలు తగ్గి వారం దాటిన కల్వర్టును రిపేరు చేయడంలో ప్రజాప్రతినిధులు అధికారులు పూర్తిగా వైఫల్యం చెందారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా గ్రామ ప్రజాప్రతినిధులు అధికారులు స్పందించి రాకపోకలకు అంతరాయం లేకుండా పనులు చేపట్టాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేశారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన నేతలు

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండలంలోని నవాబుపేట గ్రామానికి చెందిన పోలాస్ ప్రభాకర్ అనారోగ్యంతో శనివారం మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను నియోజక వర్గ వర్క్స్ కమిటీ బొల్లంపల్లి నాగేందర్ ఓదార్చి,ప్రగాఢ సానుభూతి తెలిపి, ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సిద్దులు, పిఎస్సిఎస్ డైరెక్టర్ శ్రీనివాస్ మాజీ సర్పంచ్ కత్తుల ఎల్లయ్య, పొదల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నేతల రూ.5వేల సహాయం

నవాబుపేట గ్రామానికి చెందిన పొలాస ప్రభాకర్ అనారోగ్యంతో శనివారం మరణించగా కాంగ్రెస్ పార్టీ తరపున రూ.5 వేలు ఆర్థిక సాయం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నాయకులు సదానందం, కృష్ణ, రాజు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-కొడకండ్ల

మండల కేంద్రానికి చెందిన దామెర నరేష్ అనారోగ్యంతో, అంద బయన్న గుండెపోటుతో శనివారం మృతిచెందగా వారి కుటుంబాలను బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రామోజీ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక ఆధ్వర్యంలో వారి భౌతికయాలపై పూలమాలవేసి నివాళులర్పించి ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేయడంతో పాటు ఆర్థిక సహా యం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

మిత్రుని కుటుంబానికి రూ.2లక్షల ఆర్థిక సహాయం

నవతెలంగాణ-కొడకండ్ల

మండల కేంద్రానికి చెందిన దామెర నరేష్ అనారోగ్యానికి గురై శుక్రవారం మతిచెందగా 1993-94 పదవ తరగతి బ్యాచ్ కి చెందిన తోటి మిత్రులు ఆయన భౌతిక గాయంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించి ఆ కుటుంబానికి రెండు లక్షల రూపాయల ఆర్థిక సాయం అందించారు. తోటి మిత్రుడు బొగ్గారపు మధుకర్ 50 వేల ఆర్థిక సాయం అందించగా మిగతా 39 మంది మిత్రులు కలిసి 1,50,000 ఇవ్వగా మొత్తం మిత్రుల సహకారంతో రెండు లక్షల రూపాయలను మిత్రుని పిల్లల పేరు డిపాజిట్ చేశారు. తోటి మిత్రునికి అధిక మొత్తంలో ఆర్థిక సాయం అందించి ఆ బ్యాచ్ కి చెందిన మిత్రులు మానవత్వాన్ని చాటారు.



దాతలు అండగా నిలబడడం హర్షణీయం




నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ

కొండాయి, మల్యాల, దొడ్ల, ఇతర గ్రామాల్లోని వరద బాధితులకు అండగా నిలుస్తున్న దాతలకు, స్వచ్ఛంద సంస్థలకు ఏఎస్పీ సంకీర్త్ కతజ్ఞతలు తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని గిరిజన భవన్‌లో ఉంటున్న పునరావాసంలోని వరద బాధితులకు ఏటూరునాగారం, వాజేడు కెమిస్ట్, డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఎస్పీ సంకీర్త్ హాజరై వైద్య శిబిరంలో రోగులకు మందులు అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమన్నారు. ఉచితంగా వైద్యశిబిరాలు, మందులు అందజేస్తున్న యజమానికి, వైద్యులకు ధన్యవాదాలు అన్నారు. ఆపదలో ఉన్న ప్రజలకు ఏదోఒకటి రూపంలో ఆదుకోవాలన్నారు. తోచిన సాయం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సీఐ రాజు, ఎస్సై కృష్ణప్రసాద్, డిప్యూటీడీఎంహెచ్‌ఓ క్రాంతికుమార్, వైద్యులు నాగరాజు, వినీల, ప్రవీణ, రుచిత, సాయి, ములుగు జిల్లా డ్రగ్గిస్ట్ అసోసియేషన్ కార్యదర్శి అజ్మత్‌ఖాన్, హబీబ్‌ఖాన్, లక్ష్మణ్‌దేవ్, రాజు, గోపి, మహేష్, వైకుంఠం, సోమిడి సారంగపాణి, కొత్తగట్టు రాము, మొగిళి, రాజు, గౌరిశంకర్ పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-మంగపేట



మండల కేంద్రంలోని గంపోని గూడెం బీసీ కాలనీకి చెందిన చెట్టె సాయికుమార్(24) అనారోగ్యంతో ఉరి వేసుకుని మరణించగా ఆయన కుటుంబాన్ని మండల కాంగ్రెస్ నాయకులు పరామర్శించి ఏఐసీసీ మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్క, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆదేశాల మేరకు మతుని కుటుంబానికి 25 కేజీల బియ్యం, నిత్యావసరాలు అందజేసినట్లు మండల పార్టీ ఇంచార్జ్, గుమ్మడి సోమయ్య తెలిపారు. కార్యక్రమంలో దీగొండ కాంతారావు, ముత్తినేని ఆదినారాయణ, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు టీపీ.హిదాయతుల్లా, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు కుర్సం రమేష్, క్రరీ నాగేంద్రబాబు, సీనియర్ నాయకులు తూడి భగవాన్ రెడ్డి, బసారికారి హరికృష్ణ, ఆకుపవన్, తాలూక సంపత్ లు పాల్గొన్నారు.

కల్లుగీతా కార్మికులకు ప్రభుత్వం తోడ్పాటునివ్వాలి

కేజీకెఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకట మల్లయ్య

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

గీతా కార్మికుల ఉన్నతికి రాష్ట్ర ప్రభుత్వం తోడ్పాటు అందించాలని రాష్ట్ర ఉపాధ్యక్షులు బాల్నే వెంకట మల్లయ్య, జిల్లా అధ్యక్షులు కుర్ర ఉప్పలయ్య అన్నారు. జిల్లాలోని రఘునాథ పల్లి మండలం ఖిలా షాపూర్ సర్దార్ సర్వాయి పాపన్న కోట నుంచి ఈనెల 2 నుండి 18 వరకు అమరుల యాదిలో సామాజిక చైతన్య యాత్రలో భాగంగా మండల అధ్యక్షుడు మాచర్ల రఘురాములు ఆధ్వర్యంలో శనివారం మండలంలోని నమిలిగొండ, తానేదార్ పల్లితో పాటుగా పలు గ్రామాల్లో బైక్ ర్యాలీ నిర్వహిస్తూ ప్రతీ గ్రామంలో సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి, ఆసంఘ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఐదు లక్షల కుటుంబాలు కల్లుగీతా కార్మికులు వత్తిమీద ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారని, గీతా కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం 5వేల కోట్ల రూపాయలు కేటాయించాలని డిమాండ్ చేశారు. యాదగిరిగుట్టలో జరిగిన కల్లుగీతా కార్మిక సంఘం రాష్ట్ర మహాసభల సందర్భంగా 2022 అక్టోబర్ 21న సేఫ్టీ మోకు డెమో ప్రాక్టికల్గా ఇప్పించారని గుర్తు చేశారు. గీతా కార్మికులు చెట్లు ఎక్కే క్రమంలో జారిపడకుండా అధునాతన సాంకేతిక మోకులు అందిస్తామని చెప్పి విస్మరించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తగు నిధులు కేటాయించి గీతా కార్మికులకు అండగా ఉండాలని ఆకాంక్షించారు. జిల్లాలో 12 మండలాల్లో చైతన్య యాత్ర ముగింపు సభ పసరమడ్ల గ్రామంలో పెద్దయెత్తున ఉంటుందని అధిక సంఖ్యలో గౌడ సమాజం తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు బసవగాని మహేందర్, వడ్లకొండ వెంకటేష్, పరిధిల భాస్కర్ ,బుసిగంపల సమ్మయ్య, చిల్పూర్ మండల అధ్యక్షుడు గనగోని రమేష్, ఘన్ పూర్ మండల అధ్యక్షుడు మాచర్ల రఘు రాములు, పంజాల రాజు, డెక్కు సాయిలు, పులి శ్రీను, బత్తిని క్రిష్ణ, నరేష్, తాళ్లపల్లి తిరుపతి, యాదగిరి, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

సుప్రీం స్టేతో కాంగ్రెస్ సంబురాలు



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అనర్హత కేసు విషయంలో సుప్రీం కోర్టు స్టే ఇవ్వడంతో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు సంబురాలు చేసుకున్నారు. మాజీ మంత్రి, పిసిసి మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య ఆదేశం మేరకు నాయకులకు, కార్యకర్తలు శనివారం స్థానిక రైల్వే స్టేషన్ వద్ద బాణా సంచా కాల్చి మిఠాయిలు పంచుకున్నారు. అనంతరం పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాసంపల్లి లింగజీ, పట్టణ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్, మండల అధ్యక్షులు కొన్నె మహేందర్‌రెడ్డి తదితరులు మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ఇలాంటి కేసు నమోదు కావడం దురదృష్ట సంఘటనగా పేర్కొన్నారు. సోమవారం నుండి పార్లమెంట్ సమావేశాలకు రాహుల్ గాంధీ హాజరవుతారని భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చింతకింది మల్లేశం, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎం.డి.మాజిద్, జాఫర్ షరీఫ్, సీనియర్ నాయకులు కట్ట కృష్ణ, రంగు రవి, రఘు ఠాగూర్, గోవింద్‌రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి నోముల రాజు, మేకల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికుడికి ఆర్థిక చేయూత

నవతెలంగాణ-ములుగు



గత నెల 19 న తాడ్వాయి మండలం కటా పూర్ గ్రామానికి చెందిన పసినింటి రాజు గౌడ్ తన విధి నిర్వహణలో తాటి చెట్టు పై నుండి పడగ వెన్నుపూస , చాతిల ఎముకలు విరిగి మెదడు లో రక్తం గడ్డ కట్టడం జరిగింది. కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం గౌడ బంధువుల ద్వారా సేకరించి న 17500 రూపాయలను సంఘం జిల్లా అధ్యక్షులు పులి చిన్న నర్సయ్య గౌడ్ ఆధ్వర్యంలో హన్మకొండలోని కేఎంసి హాస్పిటల్ వరంగల్ లో చికిత్స పొందుతున్న రాజు గౌడ్ ను పరామర్శించి గౌడ బంధువులు విరాళం ఇచ్చిన డబ్బులను అందించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నర్సయ్య గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవిగౌడ్ జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ లు మాట్లాడుతూ ఆపద అనగానే మన కుటుంబ సభ్యులకు సహాయం చేసినప్రతి గౌడన్నలకు ప్రతి ఒక్కరికి పేరు పేరు నా ఉద్యమ పాదాభివందనాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో రాజకుమారి గాడిపల్లి వెంకటేష్ గౌడ్ గండు నితిన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నియోజక వర్గంలో హామీలే తప్ప అభివృద్ధి శూన్యం



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

నియోజక వర్గంలో పాలకులు హామీలకే తప్ప, అభివద్ధి శూన్యమని కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి, వరంగల్ పశ్చిమ నియోజక వర్గ ఇంచార్జీ కొలిపాక సతీష్ ఆరోపిం చారు. శనివారం ఆయన నియోజక వర్గ కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. నియోజక వర్గంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఫైర్ స్టేషన్, లెదర్ పార్కు, స్టేడియం మంజూరీ చేశామని హంగామాతో పాలాభిషేకాల పేరిట కాలం వెళ్లదీస్తున్నారని అన్నారు. కనీసఅవసరాలకు ఆర్టీసి బస్సులు డిపోలకే రాకుండా వెళ్లడంతో ప్ర యాణీకులు ఇబ్బందులు పడుతున్నా పట్టించుకొనే పరిస్థితుల్లోనియోజక వర్గ ఎ మ్మెల్యే, ఎమ్మెల్సీ లేరని విమర్శించారు. కేవలం అక్కడ మంజూరీ, ఇక్కడ ఆడంబ రాలకు పరిమితమై నియోజక వర్గ కేంద్రాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని దుయ్యబట్టా రు. ఎన్నికల సమయం సమీపిస్తుండటంతో ఒకరికంటే ఒకరు పోటీగా కేవలం నావల్లే అభివృద్ధి పనుల మంజూరీ అయిందని చెప్పుకోవడం సిగ్గుచేటని, చిత్తశుద్ధి ఉంటే సర్వే నంబరు 627లో వంద పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఇంచార్జి జిల్లా కార్యదర్శి మేకల మల్లేశం, బీసీ జిల్లా జాయింట్ కొ ఆర్డినేటర్ కోల శ్రీనివాస్ గౌడ్, పోలేపల్లి సంపత్ రెడ్డి, నీల రాము, పొన్న శేఖర్, కుంభం ఉపేందర్, జంపాల శ్రీనివాస్, కలకోళ రఘు, గుర్రం సోమయ్య, శ్రీనివాస్ రెడ్డి, సమ్మయ్య, గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

చోరీ కేసులో ఒకరి అరెస్టు, 2 ఆటోలు స్వాధీనం

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

ఆటో దొంగతనాలకు పాల్పడుతున్న ఒకరిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ ఆలే రాఘవేందర్ తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం సంగారెడ్డి జిల్లా నారాయణ ఖేడ్ మండలం జూకల్ గ్రామానికి చెందిన దండ్ల గణేష్ (24) గాజుల రామారం, కూకట్ పల్లి ప్రస్తుతం నివాసముంటు ప్లంబర్ గా పనిచేస్తూ, గతంలో కూడా ఆటోలు దొంగతనాలు చేసినట్లు చెప్పారు. నిందితుడి నుంచి రూ.3లక్షల విలువ చేసే రెండు ఆటోలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.సైబారా బాద్, కొత్తపేట, గుంటూరు జిల్లాలో ఆటోలను చోరీ చేసిన కేసులో జైలుకు కూడా వెళ్ళివచ్చినట్లు చెప్పారు. గత నెలలో ఖాజీపేటలో ఆటోను దొంగలించారని తెలిపారు. వాహన తనిఖీల్లో భాగంగా నిందితున్ని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారని సీఐ రాఘవేందర్ తెలిపారు. ఈకార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ మగ్దూం, కానిస్టేబుళ్ల కుమార స్వామి, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.



మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి

నవతెలంగాణ-గణపురం



మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని డీఆర్డీఓ పిడి పురుషోత్తం అన్నారు శనివారం తహసిల్దార్ కార్యాలయంలో నాటిన మొక్కలను ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటిన మొక్కను 100 శాతం బ్రతికించాలని కోరారు చెట్లు నాటడం వల్ల పర్యావరణాన్ని కాపాడవచ్చని వర్షాలు సమృద్ధిగా పడతాయని తెలిపారు ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఏపీవో రాజు. టెక్నికల్ అసిస్టెంట్ శ్రవణ్. కుమార్. నవ్య. రాజశ్రీ. ఫీల్డ్ అసిస్టెంట్ దూలం శ్రీదేవి. తదితరులు పాల్గొన్నారు.

శ్రీ వాగ్దేవిలో పాఠశాలలో ఘనంగా ఫ్రెండ్‌షిప్‌డే

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండల కేంద్రమైన తాడిచెర్లలోని శ్రీ వాగ్దేవి ప్రయివేటు పాఠశాలలో ముందస్తుగా ఘనంగా స్నేహితుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రాగం కుమార్ మాట్లాడారు పాఠశాలలో పిల్లల నైపుణ్యం గుర్తించడం కోసం రకరకాల కూరగాయలతో నీటిలో మునిగేవి, తేలేవి, సింక్ అండ్ ఫ్లోటింగ్ నిర్వహించినట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో వనిత,స్వప్న,సంధ్య,మమత,ఉషారాణి విద్యార్థులు పాల్గొన్నారు.

మాదిగల విశ్వరూపం మహాసభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-మల్హర్ రావు

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో నిర్వహించబోయే మాదిగల విశ్వరూపం మహాసభను విజయవంతం మహాజన సోషలిస్ట్ పార్టీ భూపాలపల్లి జిల్లా ఇంఛార్జి కందికట్ల విజయ్ మాదిగ పిలుపునిచ్చారు.శనివారం మండల కేంద్రమైన తాడిచెర్లలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా ఇంచార్జ్ మాట్లాడారు మందకృష్ణ మాదిగ హైదరాబాదులో నిర్వహించే మాదిగల విశ్వరూపం మహాసభను విజయవంతం చేయాలన్నారు. మండలంలో ఉన్న ప్రతి గ్రామ గ్రామాన మాదిగలు, మాదిగ ఉపకులాలు గడపగడపనా తరలి వందలాది మందిగా రావలసిందిగా విజ్ఞప్తి చేశారు ఈ విశ్వరూపం మహాసభకు యావత్ భారత దేశంలో ఉన్నటువంటి మాదిగ మాదిగ ఉప కులాలు ప్రతి ఒక్క నాయకులు రావాల్సిందిగా కోరారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి బట్టు విజయ్ మాదిగ, మండల అధ్యక్షులు కేసారపు నరేష్ మాదిగ,మండల ప్రధాన కార్యదర్శి,ఇందారపు ప్రభాకర్ మాదిగ ,పులిగంటి అవినాష్ మాదిగ, ఇంజపెల్లి ప్రవీణ్ మాదిగ కళ్యాణ్ మాదిగ, ఇందారపు శ్రీకాంత్ మాదిగ, తాండ్ర వంశీ కేసారపు, రాకేష్ మాదిగ మాదిగ,,కేసారపు అరుణ్ మాదిగ, పులిగంటి ప్రణయ్ మాదిగ పాల్గొన్నారు.

తొలిమెట్టుతోనే ఉపాధ్యాయులకు మెరుగైన బోధన పద్ధతులు

నవతెలంగాణ-మల్హర్ రావు

తొలిమెట్టుతోనే ఉపాధ్యాయులకు మెరుగైన బోధన పద్ధతులు,నైపుణ్యత పెంపొందించుకోవచ్చని జిల్లా అకాడమి మానిటరింగ్ అధికారి లక్ష్మన్ అన్నారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా మండలంలోని కొయ్యూర్ ఎంఆర్సీ భవనంలో ప్రాథమిక,ప్రాథమికోన్నత,జిల్లా పరిషత్ ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న తొలిమెట్టు శిక్షణ తరగతులను డిఆర్పిలు రఘునందన్,రామయ్య లతో కలిసి సందర్శించి,ఆయన మాట్లాడారు ఏఫ్ఎల్ఎన్ శిక్షణ కార్యక్రమంలో మార్కులు పరిజ్ఞానం సాంకేతికలో భాగంగా తెలుగు,ఇంగ్లీష్, గణితం అంశాలలో ఉపాధ్యాయులు విషయ పరిజ్ఞానంపై,సమస్యలను నివత్తి చేసుకొని పూర్తి పట్టు సాధించి విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించే విధంగా శిక్షణ కార్యక్రమం ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. తమ బోధన నైపుణ్యతలను పెంపొందించుకోవడానికి విద్యార్థులకు సులబతరమైన రీతిలో బోధన చేయడానికి ఈ శిక్షణ తరగతులు ఎంతగానో తోడ్పడుతయన్నారు.ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల భవిష్యత్ లకు బాటలు వేసే అత్యంత విలువైన తొలిమెట్టు కార్యక్రమం ఉండబోతోందన్నారు. కార్యక్రమాన్ని చిత్తశుద్ధితో అమలు చేసి విద్యార్థుల అభివద్ధికి కషి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు పలు సలహాలు,సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఎంఎంఓ రఘు కుమార్, ఆర్పిలు మదు,అశోక్, చంద్ర శేఖర్,రమేష్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎంజీఎం హైస్కూల్‌లో మాక్ అసెంబ్లీ ఎన్నికలు

నవతెలంగాణ-గణపురం

మండలంలోని చేల్పూర్ గ్రామంలోని ఎంజీఎం హైస్కూల్ లో శనివారం విద్యార్థులకు మాక్ అసెంబ్లీ ఎన్నికలు, నిర్వహణ గురించి వివరించారు. ఎన్నికల్లో అభ్యర్థులకు ఉండవలసిన క్రమశిక్షణ, సమయస్ఫూర్తి, విద్య అంకిత భావం, వినయ విధేయతలు, ఉండాలని సూచించారు. ప్రతి విద్యార్థి పాఠశాల ఆవరణలో, సమాజంలో పాటించాలని విషయాలు తెలిపారు. 10వ తరగతి నుండి నలుగురు విద్యార్థులు, 9వ తరగతి నుండి నలుగురు విద్యార్థులు, శాసనం ద్వారా నిర్మితమైన భారత రాజ్యాంగ సార్వభౌమాధికారాన్ని అనుసరించి నిష్పక్షపాత ఎన్నికల్లో విద్యార్థి నాయకులుగా పోటీ చేశారు. విద్యార్థుల కౌన్సిల్ ఆధారంగా ఓటింగ్ నిర్వహించి తదనంతరం ఓట్ల లెక్కింపు పూర్తి చేసి గెలుపొందిన విద్యార్థిని ,విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ పుష్పగుచ్ఛం అందజేసి స్కూల్ పీపుల్ లీడర్స్ గా బాధ్యతలు అప్పగించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమం ద్వారా మాక్ ఎలక్షన్ అనేది విద్యాప్రదర్శనలో భాగమని ,నిజమైన శాసనసభను అనుకరించే విధంగా ఉంటుందని తద్వారా విద్యార్థుల్లో సమర్థ రాజకీయ పరిపాలన దక్షిత పెంపొందింప చేయవచ్చునని వెల్లడించారు .ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి ,గ్యాదంగి రమాదేవి , సిలువేరు శ్రీనివాస్, ప్రిన్సిపల్ మధుకర్ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేశారు.

రైతు రుణమాఫీ సంబరాలు

నవతెలంగాణ -మహాముత్తారం

రూ,19వేల కోట్ల రుణాలను మాపి చేస్తున్నట్లు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. శనివారం మంథని నియోజకవర్గ ఇన్చార్జి పెద్దపెల్లి జిల్లా జడ్పీ చైర్మన్ పుట్ట మదు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా జెడ్పి చైర్ పర్సన్ శ్రీమతి జక్క హర్షిని రాకేష్ ఆదేశాల మేరకు రైతులు, నాయకులు మహాముత్తారం మండలంలోని యామన్ పల్లిప్రధాన చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు చిత్రపటానికి పాలాభిషేకం చేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కల్వచర్ల రాజు, మాజీ జెడ్పిటిసి మందల రాజిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ సోమశాంత కుమార్, రాధారపు స్వామి, రైతుబంధు అధ్యక్షులు మార్క రాము గౌడ్, యూత్ అధ్యక్షులు జాటోత్ జైపాల్ నాయక్, మహాముత్తారం మండల నాయకులు బోడ బాలాజీ నాయక్, జగన్ నాయక్ పిలుమరి మల్లన్న, సతీష్, ఎంపీటీసీ, సర్పంచ్ లు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నూతన తహసిల్దార్‌కి సన్మానం

నవతెలంగాణ-కాటారం



కాటారం మండలనికి నూతనంగా నియమితులైన తహసిల్దార్ నాగరాజు ని బహుజన్ సమాజ్ పార్టీ కాటారం మండల అధ్యక్షులు బొడ్డు రాజబాబు ఆధ్వర్యంలో మర్యాద పూర్వక గా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమం లో జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ఆర్గనైజేషన్ సెక్రెటరీ బొడ్డు రాజ్ కుమార్, కాటారం మండల ప్రధాన కార్యదర్శి ఎం డి మౌలానా ఉన్నారు.

శ్రీనారాయణ హైస్కూల్‌లో మాక్ ఎలక్షన్

నవతెలంగాణ-గణపురం



మండల కేంద్రంలోని శ్రీ నారాయణ హై స్కూల్లో శనివారం మాక్ ఎలక్షన్స్ నిర్వహించారు 23-24 విద్యా సంవత్సరానికి పాఠశాల విద్యార్థినివిద్యార్థులను ఎన్నుకున్నారు. భారతదేశంలో ఎన్నికల సంఘం ఎన్నికలను ఎలా నిర్వహిస్తుందో వివరించారు. పాఠశాలలో బోధన, నేర్చుకునే కొత్త పద్ధతులను కరస్పాండెంట్ ఎ.భానుచందర్ ప్రిన్సిపాల్ ఎ.స్రవంతి, డైరెక్టర్ ఎన్.రవి, విద్యార్థులు, వివరించారు.

హైకోర్టు ఆదేశాల మేరకైనా ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ ను నియమించాలి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

సెప్టెంబర్15లోగా ఎస్సి ఎస్టీ కమీషన్ కు ఛైర్మెన్ సభ్యులను నియమించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేయడం హర్షించదగ్గ విషయమని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి గుర్రం దేవేందర్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ..ఎస్సీ ఎస్టీ హక్కుల రక్షణ కోసం ఏర్పాటుచేసిన కమిషన్ చైర్మన్ నియామకం చేయాలని హైకోర్టు తీర్పు ఇవ్వడం సంతోషించదగ్గ విషయమని అన్నారు. తీర్పు ఆధారంగా చేసుకుని ప్రభుత్వం వెంటనే చైర్మన్ నియామక ప్రక్రియ ప్రారంభించాలన్నారు. ప్రభుత్వం మూడేళ్ళుగా దళిత గిరిజనుల పట్ల ప్రభుత్వం వివక్ష పాటించిన తీరుకు హైకోర్టు ఆదేశాలే నిదర్శనం అన్నారు . కెవిపిఎస్ అనేక సామాజిక ప్రజాసంఘాలను కలుపుకొని సాగించిన ఉద్యమ ఫలితంగా కమీషన్ ఏర్పదిందన్నారు. ఈ కమీషన్ ఇంతకాలం తల లేని మొండెం లాగా తయారైందని రాష్ట్రవ్యాప్తంగా దళితులు గిరిజనులపై జరుగుతున్న దాడులను గురించి చెప్పుకోవడానికి కమిషన్ చైర్మన్ సభ్యులు లేనందున వారిని పట్టించుకునే నాధుడే లేడన్నారు .ఇప్పటికైనా తక్షణమే ఎస్సి ఎస్టీ కమీషన్ చైర్మన్ సభ్యులను సెప్టెంబర్ 15లోపే నియమించాలని లేని పక్షంలో దశాలవారి ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు.

డిమాండ్‌లు పరిష్కరించే వరకు సమ్మె ఆపేది లేదు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

గ్రామపంచాయతీ కార్మికులు పెట్టిన డిమాండ్లను పరిష్కరించే అంతవరకు కార్మికుల సమ్మెను కొనసాగిస్తూనే ఉంటామని సిఐటియు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షులు ఆడప సంతోష్ అన్నారు. పలిమెల మండల కేంద్రంలో గల గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెలోశనివారం వారు పాల్గొని నిరాశ పడకూడదని పోరాటాలను విస్తతం చేస్తేనే ఫలితం దక్కుతుందని అన్నారు. ఎవరు కూడా గ్రామపంచాయతీ పనికి వెళ్ళకొడదాని, ప్రయివేట్ వ్యక్తులని పెట్టి పని చేపిస్తే ఊరుకునేది లేదన్నారు. సర్పంచ్ లు, కార్యదరషులు సహకరించలని అయన అన్నారు. రాష్ట్ర జేఏసీ పిలుపు ఇచ్చే వరకు సమ్మె కొనసాగాలని అన్నారు. ఈ కార్యక్రమం లో సీఐటీయూ పాలిమేలా మండల ఇంచార్జి జిముడ రాజబాబు, అధ్యక్షులు నాగయ్య, కార్యదర్శి కష్ణ, సీఐటీయూ నాయకులు సతీష్ గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

మల్హర్‌రావు: రాష్ట్ర జేఏసీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించి సమ్మె విరమింపజేయాలని యువైఏఐ రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం గ్రామపంచాయితి సిబ్బంది చేపట్టిన సమ్మెకు ఆయన మద్దతు ప్రకటించి మాట్లాడారు. గ్రామాలను శుభ్రంగా క్లీన్ చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులు దేవుళ్ళతో సమానమని, వాళ్ళ ఆరోగ్యాన్ని లెక్కచేయకుండా ప్రజల ఆరోగ్యమే ముఖ్యమని సర్వసం త్యాగం



చేస్తున్నా పంచాయతి కార్మికుల్ని ప్రభుత్వం నిర్లక్ష్యం చేయొద్దన్నారు..కరోనా కాలంలో ఫ్రెంట్ వారియర్ గా ఉండి ప్రజలందరికీ సేవ చేసిన విషయం మర్చిపోవద్దన్నారు.లేనిపక్షంలో ప్రభుత్వాల మీద వ్యతిరేకత పెరుగుతుందని, ఉధతమైన సమరశీల పోరాటాలకు దారి తీస్తుందని,. తద్వారా జరిగే పరిణామాలకు ప్రభుత్వాలే బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించి సమ్మె విరమింపజేయాలని అయన కోరారు.ఈ కార్యక్రమంలో వాల్మీకి బోయా సంఘము జిల్లా అధ్యక్షుడు మిణుగు నగేష్,మహేష్,సమ్మయ్య, బండి నర్సింగం పాల్గొన్నారు.

తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేష్టమైనవి: ఎంపీపీ రాజేశ్వరి



నవతెలంగాణ-పెద్దవంగర

తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేష్టమైనవని ఎంపీపీ ఈదురు రాజేశ్వరి ఐలయ్య, తొర్రూరు సీడీపీఓ హైమవతి అన్నారు. మండల పరిధిలోని చిట్యాల గ్రామంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ కవిత రెడ్డి ఆధ్వర్యంలో శనివారం తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముర్రుపాల ఆవశ్యకతను గర్భిణీ స్త్రీలకు వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ..ప్రతి తల్లి పురిటి బిడ్డకు అందించే మొదటి పౌష్టికాహారం ముర్రుపాలేనని అన్నారు. పుట్టిన గంటలోపు బిడ్డకు ముర్రుపాలు పట్టాలని, ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే పట్టించాలని తద్వారా బిడ్డకు వ్యాధి నిరోధకశక్తి పెరుగుతుందన్నారు. ఈ పాలు బిడ్డకు తొలి ఆహారమని, బిడ్డ ఆరోగ్యంగా ఎదగడానికి తల్లిపాలే ముఖ్యమన్నారు. తల్లిపాల వినియోగం వల్ల బిడ్డకు ఎన్నో రకాల ఉపయోగాలున్నాయని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజు, ప్రధానోపాధ్యాయుడు మడిపెద్ది వెంకన్న, అంగన్వాడీ టీచర్లు రాజేశ్వరి, శోభ, కనుకదుర్గ, పీఈటీ గీత, అరుణ, గర్భిణీ బాలింతలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు

గణపురం: మండలంలోని బుర్రకాయల గూడెం గ్రామంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా అంగన్వాడి సూపర్వైజర్ లక్ష్మి సర్పంచ్ కాలియా రజిత బాబు ఆధ్వర్యంలో శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి సూపర్వైజర్ లక్ష్మి మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు తల్లి ముర్రుపాలు తాగిస్తేనే జీవితకాలం రోగ నిరోధక శక్తి పెంచుతుందన్నారు పుట్టిన బిడ్డ కు వెంటనే ముర్రిపాలు తాగిస్తే తల్లి బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఆరు నెలలపాటు బిడ్డకు తల్లి పాలే శ్రేష్టమన్నారు. తల్లిపాలు తాగిన వారు చురుకుగా ఉంటారని తెలిపారు. బిడ్డకు పాలు ఇవ్వకపోతే కలిగే నష్టాలను వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ అశోక్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శివరాణి తదితరులు పాల్గొన్నారు.

మహాముత్తారం: తల్లిపాలు బిడ్డకు అమతంతో సమానమని, పుట్టిన అరగంట లోపు బిడ్డకు తల్లిపాలు తాగించాలని బోర్ల గూడెం అంగన్వాడి టీచర్లు అజంతా, రోజా, లక్ష్మి, మంజుల అన్నారు. శనివారం మహా ముత్తారం క్లస్టర్ ఐసిడిఎస్ సూపర్వైజర్ భాగ్యలక్ష్మి ఆదేశాల మేరకు మండలంలోని బోర్ల గూడెం అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీచర్లు మాట్లాడుతూ.. కొందరు తల్లులు సౌందర్యం తగ్గుతుందని, ఉద్యోగరీత్య మరికొందరు, పాశ్చాత్య సంస్కృతితో మరి కొంతమంది పాలు ఇవ్వకుండా పూత పాలు అలవాటు చేస్తున్నారని వారన్నారు.సంపూర్ణ ఆరోగ్య వంతులైన శిశువులు దేశానికి సంపద, అలాంటి శిశువుకు జన్మనివ్వలంటే గర్భిణీలు ఆరోగ్యంగా ఉండాలని, తను తినే ఆహారంతోనే ఆమె గర్భంలోని శిశువు ఎదుగుతుందని, అందుకే గర్భిణులు రోజు సాధారణం కన్నా రెండింతలు సమతుల పోషకాహారం తీసుకోవాలని, పుట్టబోయే బిడ్డ బలహీనంగా, బుద్ధి మంధ్యానికి, అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇనుముల సువర్ణ,, పిల్లలు, తల్లులు, బాలింతలు, మహిళలు, ఏఎన్ఎం, ఆశ వర్కర్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తగూడ: తల్లిపాలు బిడ్డకు అన్నింటికన్నా శ్రేయస్కరమని సిడిపిఓ నిలోఫర్ అజ్మీ అన్నారు. తల్లిపాల వారోత్సవాలలో భాగంగా శనివారం మండలంలోని పెగడపల్లి క్లస్టర్ పరిధి ఎర్రవరం, జంగవానిగూడెం, ఇరుప వారి గుంపు అంగన్వాడి కేంద్రాలలో పర్యటించి తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టిన గంటలోపు బిడ్డకు తల్లిపాలు పట్టించాలని సూచించారు.బిడ్డ పుట్టిన ఆరు నెలల వరకు తల్లిపాలు తప్ప ఏ ఇతర ద్రవపదార్థాలు బిడ్డకు తాగించకూడదని ఆమె చెప్పారు. బిడ్డకు పాలివ్వడం వలన తల్లీ బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. అదేవిధంగా తల్లికి రొమ్ము క్యాన్సర్ లాంటివి రావని అన్నారు.చిన్నారులకు డబ్బా, పాల ప్యాకెట్ల పాలు పట్టించొద్దని సూచించారు.తల్లి కూడా తగిన మోతాదులో పోషక ఆహారాన్ని తీసుకోవాలని, బిడ్డ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రామలక్ష్మి,అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

కాటారం: తల్లిపాలతో పిల్లలకు పోషణ పద్ధతుల అవలంబిస్తాయని అంగన్వాడి సూపర్వైజర్ వీణా పేర్కొన్నారు. మహదేవ్ పూర్ ప్రాజెక్ట్ సి డి పి ఓ ఆదేశాల మేరకు గంగారం గ్రామంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు సమ్మయ్య, అంగన్వాడి సూపర్వైజర్ వీణ పాల్గొన్నారు.. ఈ సందర్భంగా వీణ మాట్లాడుతూ 9 నెలల గర్భవతులకు, రెండు సంవత్సరాల లోపు పిల్లల తల్లులు జాగ్రత్త తీసుకోవాలని సూచించారు. బిడ్డ పుట్టిన మొదటి గంటలోనే తల్లిపాలు ప్రారంభించడం బిడ్డకు ఎంతో శ్రేయస్కారం అని అన్నారు. మొదటి ఆరు నెలలు తల్లిపాలు మాత్రమే తాగించాలని, ఏలాంటి ద్రవ పదార్థాలు తాగించవద్దని, బిడ్డకు అవసరమైన విటమిన్స్, మినరల్స్ తల్లిపాలలో మాత్రమే లభిస్తాయి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ ములకల రమేష్, బొమ్మన శివారెడ్డి, ఏఎన్ఎం మనోరమ, అంగన్వాడీ టీచర్స్ సిహెచ్ సులోచన, ఎస్ వజ్రా దేవి, ఎస్ పుష్పలత, పి సునీత, ఆశాలు కవిత, కాంత, రజిత, గర్భిణీలు బాలింతలు తల్లులు కిశోర బాలికలలో తదితరులు పాల్గొన్నారు.గుండ్రాత్ పల్లి గ్రామంలో బాలింతలు, పిల్లల తల్లులకు అంగన్వాడీ టీచర్ వేమునూరి వెంకటలక్ష్మి, రాజలక్ష్మి అవగాహన కార్యక్రమం కల్పించారు.

ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుపై విమర్శలు హాస్యాస్పదం

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

శ్రీధర్ బాబును విమర్శించడం హాస్యాస్పదమని అభివద్ధిలో నిధుల పంపకాలపై భేదాభిప్రాయాలతో బిఆర్ ఎస్ ఎంపీటీసీలు అవిశ్వాసానికి తెరలేపారని అన్నారు కాంగ్రెస్ ఎంపీటీసీలు మంచినీళ్ల దుర్గయ్య, ఆకుతోట సుధాకర్, మడక తిరుమల ప్రతాప్ రెడ్డి, జడ్పిటిసి గుడాల అరుణ లు శనివారం వారుమహాదేవపూర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీలో క్రమశిక్షణ లేక ఎంపీటీసీలలో భేదాభిప్రాయాలతో శ్రీధర్ బాబు పై ఆరోపణలు చేయడం వారి అవివేకానికి నిదర్శనం అని అన్నారు అభివద్ధికి సంబంధించి అధికార ఎంపిటిసి పరిధిలలో నిధుల విడుదలలో చూపించిన వ్యత్యాసానికి అసంతప్తితో అధికార పార్టీకి చెందిన ఎంపీటీసీలు పెట్టిన అవిశ్వాసానికి సహకరించామని అన్నారు ఈ విషయాన్ని మా నాయకుడు ఎమ్మెల్యే శ్రీధర్ బాబుకు దష్టికి తీసుకెళ్ళమని అధికార పార్టీకి చెందిన ఎంపీటీసీలు అవిశ్వాసం పెడితే కాంగ్రెస్ ఎంపీటీసీలకు సంబంధం లేదని చెప్పడంతో తటస్థంగా ఉంటూ ఏ వర్గానికి మద్దతు తెలపకుండా ఉన్నామని అన్నారు. రెడ్డి గాండ్ల కులస్తులు అగ్రవర్ణాలని ప్రకటన చేసింది ఎంపీపీ చేసిన వ్యాఖ్యలకు శ్రీధర్ బాబు ఎందుకు జవాబు ఇవ్వాలని అనడం సరికాదని అన్నారు. మా నాయకుని ఎంపీపీ పై అవిశ్వాసానికి మానాయకున్నీ విమర్శిస్తే ఊరుకునేది లేదని అన్నారు. అధికార పార్టీకి చెందిన ఎంపీపీ అవిశ్వాసం పెట్టాక మద్దతు తెలిపితే పార్టీలోకి వస్తానని చెప్పిన పార్టీలోకి తీసుకునేది లేదని శ్రీధర్ బాబు తేల్చి చెప్పేసారని అలాంటప్పుడు



అధికార పార్టీ నాయకులకు ఎందుకు మద్దతిస్తామని అన్నారు, కాంగ్రెస్ పార్టీ బీఫాంతో ఎంపీటీసీగా గెలిచిన చల్లా రమణ తిరుపతిరెడ్డి లు శ్రీధర్ బాబు గురించి మాట్లాడడం సరికాదని శ్రీధర్ బాబు సహాయ సహకారాలతో ఎందరో ఉన్నతంగా ఎదిగారని విషయాన్ని గుర్తు చేసుకోవాలని అన్నారు అదే కాకుండా శ్రీధర్ బాబు మైనార్టీలకు సంబంధించి ఏనాడు చిన్నచూపు చూడలేదని మహదేవపూర్ మండల కేంద్రానికి సంబంధించి మైనార్టీ మహిళకు సర్పంచ్ గా ఎన్నికల్లో నిలబెట్టారని అదే కాక కాంగ్రెస్ పార్టీ మహదేపూవర్ మండల అధ్యక్షుడు మైనార్టీ వర్గానికి చెందిన వాడే అని అన్నారు, అధికార పార్టీలో మీ అంతర్గత కుమ్ములాటతో ఎమ్మెల్యే శ్రీధర్ బాబు పై ఆరోపణలు చేయడం సరికాదని మరోసారి ఇలాంటి ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరిస్తున్నామని అన్నారు.

రెండవ ఎఎన్‌ఎంల డిమాండ్లను పరిష్కరించాలి

నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలల్లో విధులు నిర్వహిస్తున్న రెండవ ఏ.ఎన్.యం ల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని టీపీసీసీ సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం జయశంకర్ భూపాలపల్లి కలెక్టరేట్ ముందు ఏ.ఐ.టి.యు.సి ఆధ్వర్యంలో రెండవ ఏ.ఎన్.యం లు ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ ధర్నా కు గండ్ర సత్యనారాయణ రావు సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఈకార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు చల్లూరి మధు ,పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, ఎన్ఎస్ యు ఐ జిల్లా ప్రెసిడెంట్ బట్టు కర్ణాకర్, కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొమురయ్య,అంబాల శ్రీనివాస్,పట్టణ కాంగ్రెస్ నాయకులు బేతల్లి మధుకర్ రెడ్డి, పొనకంటి శ్రీనివాస్, రమణాచారి, భౌతు రాజేష్, యూత్ అధ్యక్షుడు తోట రంజిత్, రెండవ ఏఎన్ఎంలు ఏ. కష్ణవేణి, బి .మహేశ్వరి, కె. ఆగమ్మ, కె. చంద్రకళ, స్వాతి, రమాదేవి, బి శ్వేత, స్వప్న, బి స్వరూప, రమాదేవి, సుజాత ,మంగమ్మా, కరుణశ్రీ, ఆదిలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

కోట గుళ్ళు గోశాలకు దానా బస్తాల బహుకరణ

నవతెలంగాణ-గణపురం

కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ల గోశాల గోమాతలకు గణపురం మండల కేంద్రానికి చెందిన కట్కూరి రాధిక శ్రీనివాస్ దంపతుల కుమార్తె అశ్విని జన్మదినాన్ని పురస్కరించుకొని శనివారం దాన బస్తాలను బహుకరించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మునునూరు నరేష్ వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు గోశాలకు దాన బస్తాలను అందజేసిన శ్రీనివాస్, రాధిక దంపతులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కతజ్ఞతలు తెలిపింది.

వడ్డీతో కలిపి రైతులకు రుణమాఫీ చేయాలి

నవతెలంగాణ-భూపాలపల్లి

ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన మాట ప్రకారం లక్ష రుణమాఫీ సకాలంలో చెల్లించనందున, రైతులపై పడిన వడ్డీని కలిపి రుణమాఫీ చేయాలని తెలుగుదేశం పార్టీ భూపాలపల్లి కోఆర్డినేటర్ మొక్కిరాల జనార్దన్ రావు డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐదు సంవత్సరాల కాలానికి లక్ష రూపాయల అసలుకు రైతులు బ్యాంకులకు చెల్లించిన వడ్డీ కలిపి రైతులకు చెల్లించాలని, లేకపోతే రైతులు వచ్చే ఎన్నికల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ కు (టి)బిఆర్ఎస్ పార్టీకి తప్పక తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బాబా ఖాదర్అలీ, గిరిజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరేష్ నాయక్, వరంగల్ పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మండలంలోని బీరాసాగర్ గ్రామంలో ఉద్యానవన వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ సాగుపై శనివారం రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యానవన శాఖ అధికారి రమేష్ మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ సాగు యొక్క విశిష్టత, యాజమాన్య పద్ధతులు ఉద్యాన శాఖ ద్వారా అందించే రాయితీ రుణాలపై రైతులకు వివరించారు. గిరిజనులకు సంబంధించి పట్టాదారు పాస్ పుస్తకం, గిరి వికాస్ పథకం ద్వారా బోర్లు అందుబాటులో ఉంటాయని అన్నారు. ఆయిల్ ఫామ్ సాగుపై మొగ్గు చూపాలని దీంతో అధిక లాభాలు పొందాలని అన్నారు ఇదే కాక అడవి జంతువులైన కోతులు అడవి పందులు ద్వారా ఎదుర్కొనే ఇబ్బందులు ఉండవని అన్నారు ఈ సర్పంచ్ ముల్కల శోభ, ఎంపీటీసీ రేవెల్లి మమత, వ్యవసాయ విస్తరణ అధికారి సంధ్యారాణి ఆయిల్ ఫామ్ కంపెనీ ప్రతినిధి రాజేందర్ రెడ్డి రైతులు పాల్గొన్నారు.

ఓపెన్ స్కూల్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ- పెద్దవంగర

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ (టాస్)ద్వారా ఓపెన్ ఎస్ఎస్సీ, ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఓపెన్ స్కూల్ మండల కో ఆర్డినేటర్ ఆర్రోజు విజయకుమార్ మంగళవారం ఒక ప్రకటనలో ద్వారా తెలిపారు. ప్రవేశాల కోసం ఈ నెల 10 వ వరకు ఎలాంటి అపరాధ రుసుం లేకుండా అడ్మిషన్లు పొందవచ్చునని పేర్కొన్నారు. ఆసక్తి గలవారు ఓపెన్ పాఠశాలలో అడ్మిషన్ల కోసం 9490452794, 7013028163 లకు సంప్రదించాలని సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

మైనార్టీ పాఠశాలలో టీచింగ్ పోస్ట్ కు మహిళలు దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

డోర్నకల్ లో తెలంగాణ మైనారిటీస్ గురుకుల పాఠశాలలో ఖాళీగా ఉన్న పిజిటి బయోసైన్స్ బోధించుటకు ఒక టీచింగ్ పోస్ట్ కు ఔట్సోర్సింగ్ ప్రాతిపదికన భర్తీ చేయనున్నందున అర్హత కలిగిన మహిళ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ శశాంక నేడొక ప్రకటనలో తెలిపారు.ఎమ్మెస్సీ బయోసైన్స్ అర్హతతో పాటు బీ.ఈడీ అదనపు అర్హతలతో పాటు మూడు సంవత్సరములు ఉపాధ్యాయునిగా అనుభవం పొంది ఉండాలన్నారు.అర్హత కలిగిన అభ్యర్థులు ఈనెల ఏడవ తేదీ నుండి 11వ తేదీలోగా జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ మహబూబాబాద్ నందు బయోడేటా తో పాటు విద్యార్హత నకల్ కాపీలను ఉదయం 11 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటలలోగా దరఖాస్తుకు జాతపరచి సమర్పించాలన్నారు.ఇతర వివరాలకు మహబూబాబాద్ జిల్లాలోని ఐ డి ఓ సి. కొత్త కలెక్టరేట్ భవనం మొదటి అంతస్తు ఎఫ్-17, లో ఉన్న కార్యాలయంలో సంప్రదించాలని సెల్ నెంబర్లు 7396691373, 9885983942లకు ఫోను చేసి పూర్తి సమాచారం పొందవచ్చునని వివరించారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

నవతెలంగాణ-కొత్తగూడ

కొత్తగూడ ఏజెన్సీ ప్రజల సమస్యల పరిష్కారానికి తన వంతు కషి చేస్తానని నూతన నాయాబ్ తహసిల్దార్ శివాని అన్నారు. ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా దంతాలపల్లి లో విధులు నిర్వహిస్తున్న శివాని కొత్తగూడకు బదిలీ కాగా శనివారం నాయాబ్ తహసిల్దార్ గా బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన వద్దకు వచ్చే ఏ సమస్యలనైనా పరిశీలన చేసి ఉన్నతాధికారుల అనుమతులతో పరిష్కరించేందుకు కషి చేస్తానన్నారు. నేను ఇక్కడ పని చేసినంత కాలం నిరుపేద ప్రజలకు అండగా ఉంటానన్నారు.

విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ప్రైవేట్ కళాశాల యాజమాన్యం

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ కళాశాలలు విద్యార్థుల దగ్గర హాల్ టికెట్ నెంబర్లు తీసుకొని వాళ్లకు సంబంధం లేకుండా ఓటిపి చెప్పమని అడ్మిషన్లను చేసుకోవడం సరికాదన్నారు. శనివారం స్థానిక బట్టు అంజయ్య భవనం లో పిడిఎస్యు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహిం చారు . ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ మాట్లాడుతూ... అడ్మిషన్ల సమయంలో కాన్వాస్సింగ్ కు విద్యార్థుల దగ్గర వెళ్లి వాళ్ళ హాల్ టికెట్ నెంబర్ తీసుకుని అడ్మిషన్లు చేసుకున్న ప్రవేట్ కళాశాల యజమాన్యం ఆ అడ్మిషన్లు డిలీట్ చేయాలని అన్నారు. విద్యార్థులకు ఇష్టం లేకుండా అడ్మిషన్ చేసుకుంటే వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థులకు మీ యొక్క అడ్మిషన్లు తొలగదు తొలగాలంటే 10000 లేదా 5000 రూపాయలు ఇస్తేనే తొలగిస్తామని చెప్పిన ప్రైవేట్ కళాశాల యజమాన్యం పై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. విద్యార్థి సంవత్సరం స్కాలర్షిప్ మొత్తం కడితేనే డిలీట్ చేస్తామనేసి పిల్లల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్న ప్రైవేట్ యజమాన్యల పై తక్షణమే చర్యలు తీసుకోవాలి. విద్యాహక్కు చట్టం ప్రకారం విద్యార్థులు టి సి మెమో ఎక్కడ ఇస్తే అక్కడే విద్యార్థులకు అడ్మిషన్లు తీసుకోవాలని అన్నారు. లేనియెడల పిడిఎస్యు ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాన్ని కోరుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో చరణ్, దిలీప్, రఘు, అరవింద్, రంజిత్, జగదీష్, సంతోష్, పాల్గొన్నారు.

అన్ని శాస్త్రాలకు మూలం గణితం

నవ తెలంగాణ-బయ్యారం

అన్ని శాస్త్రాలకు మూలం గణితమని డిఈఓ రామారావు అన్నారు. మండలంలోని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు రెండు రోజుల గణితం యందు శిక్షణ కార్యక్రమం శనివారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణలో విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన మరియు నిర్దేశించిన సామర్థ్యాలను సాధించడం కోసం నిర్వహించడం జరుగుతుందని డీఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో జిడిఓ శ్రీరాములు, ఎంఈఓ పూల్ చంద్, ఏఎంఓ చంద్రశేఖర్, ఎమ్ఎన్ఓ ఆదినారాయణ, సీఎన్ఓ విజయ కుమారి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పోడు రైతులకు తీపి కబురు

నవతెలంగాణ-గూడూరు



రాష్ట్ర ప్రభుత్వం పోడు రైతులకు తీపి కబురు అందించింది పూడు భూముల్లో ఆయిల్ ఫామ్ సాగుకు ప్రోత్సాహం అందిస్తుందని అవకాశాన్ని పూడు రైతులు సద్వినియోగం చేసుకోవాలని గూడూరు వ్యవసాయ శాఖ అధికారి ఏ రాకేష్ తెలిపారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యానవన శాఖ , వ్యవసాయ శాఖ ఆయిల్ ఫామ్ సాగుకు అందిస్తున్న ప్రోత్సాహంతోఆయిల్ పామ్ సాగుతో బంగారు భవిష్యత్తు ఉంటుందని ఆయిల్ ఫామ్ సాగుకు మొక్కల నాటడం నుంచి మార్కెటింగ్ వరకు అన్ని రకాల ప్రోత్సాహకాలను ప్రభుత్వం అందిస్తుందని, పోడు భూముల్లో గిరిజన రైతులకు ఆయిల్ ఫామ్ సాగు చేయాలనుకునే ప్రతి రైతు వినియోగించుకోవాలన్నారు

ఎస్సీ వర్గీకరణపై నిర్లక్ష్యాన్ని వీడి సత్వర పరిష్కారాన్ని చూపాలి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ఎస్సీ వర్గీకరణ పై నిర్లక్ష్యాన్ని వీడి సత్వర పరిష్కారం చూపాలని, పార్లమెంటు సమావేశాలలో బిల్లు పెట్టి చట్టబద్ధత కల్పించి చిత్తశుద్ధిని చాటుకోవాలని ఎం ఎస్పీ జిల్లా ఇన్చార్జి కందికట్ల విజయ్ అన్నారు. శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ బట్టు విజయకుమార్ అధ్యక్షత వహించగా కందికట్ల విజయ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.. ఈపార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశాల్లోనే వర్గీకరణ బిల్లు ప్రవేశ ప్రవేశపెట్టకుంటే మాదిగ, మాదిగ ఉపకులాల ఆగ్రహం బిజెపి ప్రభుత్వం రుచి చూడక తప్పదు అని హెచ్చరించారు. ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత సాధన కోసం కేంద్రంతో తాడోపేడో తేల్చుకునేందుకు లక్షలాదిమందితో చలో హైదరాబాద్ విశ్వరూప మహాసభకు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఎమ్మెస్ పి జిల్లా కన్వీనర్ గట్ల రాజన్న, ఎమ్మెస్ పి నియోజకవర్గ ఇన్చార్జ్ గాజుల బిక్షపతి, మండల కన్వీనర్ అంతడుపుల సురేష్, పట్టణ కన్వీనర్ దోర్నాల రాజేందర్, మాదిగ యువసేన జిల్లా నాయకుడు మంద తిరుపతి, ఎమ్మార్పీఎస్ పట్టణ కన్వీనర్ దోర్నాల భరత్, మండల నాయకుడు చిలివేరి పవన్, మంద కిరణ్, బాబు, తదితరులు పాల్గొన్నారు.

మానసిక శారీరక రుగ్మతలకు శాశ్వత పరిష్కారం యోగా

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

మనిషి మానసిక శారీరక రుగ్మతలకు శాశ్వత పరిష్కారం యోగ చక్కని ఔషధంగా పనిచేస్తుందని హార్ట్ ఫుల్ నెస్ సంస్థ భూపాలపల్లి సెంటర్ ఇన్చార్జి సిహెచ్. రవీందర్ అన్నారు. శనివారం భూపాలపల్లి పట్టణం లోని హార్ట్ ఫుల్ నెస్ కేంద్రంలో అంగన్వాడి టీచర్లకు యోగ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రాణాయామ, ధ్యానం ఏ విధంగా చేయాలి.. దానివల్ల చేకూరే ప్రయోజనాల గురించి వివరించారు. ఈ సందర్భంగా సెంటర్ ఇంచార్జ్ రవీందర్, నోడల్ కోఆర్డినేటర్ బి. లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా హాట్ ఫుల్ సంస్థ యోగా, ధ్యానం శిక్షణ ఉచితంగా అందిస్తుందని అన్నారు. ప్రతిరోజు తమకోసం తాము ధ్యానం చేయడం మూలంగా శరీరంలో ఉన్న అన్ని నాడులు హుషారుగా పనిచేస్తాయని, తద్వారా మానసిక రుగ్మతలు తొలగిపోతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సాధకులు గోపాల్ రెడ్డి , మాధవరెడ్డి, రమేష్ , లలిత, సమ్మయ్య, ఐసిడిఎస్ సిడిపిఓ అవంతి సూపర్వైజర్లు అరుణ సీత తదితరులు పాల్గొన్నారు.

మొక్కల పెంపకంతో పర్యావరణ పరిరక్షణ



నవతెలంగాణ-హసన్‌పర్తి

మొక్కల పెంపకంతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమని మండల విద్యాశాఖ అధికారి రాంకిషన్‌రాజ్ అన్నారు. మండల కేంద్రంలోని సుజాత విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో పర్యావరణ మిత్ర యూనిట్ ఆధ్వర్యంలో పాఠశాల కరస్పాండెంట్ ఆకుతోట శాంతారాంకర్ణ అధ్యక్షతన విద్యార్థులకు మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, ఎంఈవో రాంకిషన్‌రాజ్ పాఠశాల ఆవరణలో మొక్కను నాటి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాలలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గూడూరు లక్ష్మణ్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విజ్ఞాన భారతిలో బ్లూ కలర్ డే వేడుకలు



నవతెలంగాణ-కాశిబుగ్గ

కాశిబుగ్గలోని శ్రీసాయి విజ్ఞాన భారతి హైస్కూల్ లో శనివారం బ్లూ కలర్ డే సెలబ్రేషన్స్ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మామునూరు పోలీస్ ట్రైనింగ్ సెంటర్ ఇన్స్పెక్టర్ బానోతు కాశీరాం మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో ఉండాలని కోరారు. పాఠశాల యాజమాన్యం తల్లిదండ్రులు లేని పదిమంది పేద పిల్లలకు ఉచిత విద్య, వాహన సదుపాయం కల్పించడం పట్ల యాజమాన్యాన్ని అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ సామల శశిధర్ రెడ్డి డైరెక్టర్ ముష్క శ్రీకాంత్, రోజా రెడ్డి, డాక్టర్ సంజీవ్ నాయక్, జిట్టి రాకేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు గుణాత్మక విద్యా బోధన అందించాలి

వర్ధన్నపేట ఎంపీపీ అన్నమనేని అప్పారావు

నవతెలంగాణ-వర్ధన్నపేట

ప్రాథమిక స్థాయిలో విద్యార్థులకు గుణాత్మక విద్యా బోధన అందించి, ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన ఫలితాలు సాధించాలని వర్ధన్నపేట ఎంపీపీ అన్నమనేని అప్పారావు ఉపాధ్యాయులకు సూచించారు. వర్ధన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నోడల్ అధికారి కడవ సురేందర్ అధ్యక్షతన ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న ఎఫ్ఎల్ఎన్ శిక్షణ కార్యక్రమానికి ఎంపీపీ అప్పారావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు . ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ విద్యార్థుల్లో ఆలోచనా శక్తిని పెంపొందించాలన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించేందుకు తొలిమెట్టులో ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు.తొలిమెట్టు శిక్షణ ను ఉపాధ్యాయులు వినియోగించుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని కోరారు. ఎంఈఓ రంగయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయులు మంచి శిక్షణ పొందు తాను విద్యార్థులను ఉన్నత సాయికి తీసుకపోవడానికి అవకాశాలు ఉంటాయి అని తెలిపారు. సామర్థ్యాలను ఫీల్డ్ లెవల్లో అమలు చేసి విద్యాభివద్ధిలో మండలాన్ని ముందు వరుసలో నిలబెట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్టేట్ అబ్జర్వర్ సిహెచ్ శ్రీనివాసులు, ఎస్ఎల్ఎన్ మోడల్ అధికారి సురేందర్, రిసోర్స్ పర్సన్ పరిపూర్ణాచారి , నరసింగరావు ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎంపీలు పరిమితికి మించి వైద్యం చేయవద్దు

నవతెలంగాణ-శాయంపేట

గ్రామాలలో వైద్య సేవలు అందిస్తున్న ఆర్ఎంపీలు, పీఎంపీలు తమ పరిధికి మించి వైద్యం చేయవద్దని పరకాల రూరల్ సీఐ మల్లేష్ ఆర్ఎంపి, పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులకు సూచించారు. తెలంగాణ ఆర్ఎంపి, పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు శనివారం శాయంపేట పోలీస్ స్టేషన్ లో ఇటీవల బాధ్యతలు చేపట్టిన సీఐ మల్లేష్, ఎస్సై దేవేందర్ లను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీల సంఘం జిల్లా కోశాధికారి కర్రు సంపత్, మండల అధ్యక్షులు కానుగుల నాగరాజు, ఉపాధ్యక్షులు కందగట్ల అనిల్, ప్రధాన కార్యదర్శి అబ్బు జయపాల్ రెడ్డి, రంగు శ్రీధర్, రవి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-శాయంపేట

ప్రతి ఒక్కరూ తమ నేత్రాల పట్ల జాగ్రత్త వహిస్తూ సంరక్షించు కోవాలని స్థానిక సర్పంచ్ కందకట్ల రవి అన్నారు. శాయంపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో శరత్ మ్యాక్స్ విజన్ సూపర్ స్పెషాలిటీ ఆధ్వర్యంలో శనివారం ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని స్థానిక సర్పంచ్ కందకట్ల రవి పాల్గొని ప్రారంభించారు. నేత్ర వైద్యానిపుణులు అనూష, శ్రీజలు 105 మందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. 10 మందికి శస్త్ర చికిత్సలు అవసంమైన వారిని గుర్తించి శరత్ కంటి ఆసుపత్రికి రిఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ధైనంపల్లి సుమన్, పంచాయతీ కార్యదర్శి మడికొండ రత్నాకర్, కో-ఆర్డినేటర్ వంశీ, కమ్యూనిటీ ఐ హెల్త్ వర్కర్ రూపాదేవి పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి జీఎస్ఆర్ పరామర్శ

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని మాందారిపేట గ్రామానికి చెందిన మిషన్ భగీరథ కాంట్రాక్టర్ అల్లం రాజ కొమురయ్య ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందారు. శనివారం బాధిత కుటుంబాన్ని టిపిసిసి సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ గండ్ర సత్యనారాయణరావు సందర్శించి ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట నాయకులు నిమ్మల రమేష్, కుక్కల బిక్షపతి, బండారు పైడి, తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్‌ను కలిసిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-పర్వతగిరి

మండల నూతన తహసీల్దార్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన వీరగంటి విజయ సాగర్‌ను శనివారం మండల బీ ఆర్ ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు మండల కోఆర్డినేటర్ చిన్నపాక శ్రీనివాస్,దౌలత్ నగర్ సర్పంచ్ వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ యసి సెల్ మండల ఉపాధ్యక్షుడు రాపాక శ్రీనివాస్, బిఆర్ఎస్ మండల మహిళా సెల్ అధ్యక్షురాలు బరికెల విజయ, మండల దళిత నాయకులు జంగిలి బాబు, వల్లందాస్ వెంకన్న, రాపాక వెంకన్న,మెట్టపెల్లి కుమారస్వామి, రాపాక రాజశేఖర్,బోట్ల భాస్కర్, రాపాక మధు,వల్లందాస్ చిన్న, బర్ల వెంకన్న, బర్ల హరీష్,బర్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

అణగదొక్కేందుకు ప్రభుత్వ యత్నం

నవతెలంగాణ-వర్ధన్నపేట

గొల్ల కురుమలకు ప్రభుత్వం కేటాయిస్తామన్న గొర్లు కేటాయించకుండా బీసీలను, గొల్ల కురుమల కేసీఆర్ ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేస్తుందని బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జడ సతీష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గొల్ల కురుమలు అప్పులు చేసి డీడీలు కట్టి నెలలు గడుస్తున్న ఇప్పటివరకు గోర్లు పంపిణీ చేయకపోవడంతో బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులు చేసి డీడీలు తీయడంతో ఇటుగొర్లు రాక అటు అప్పులకు వడ్డీలు పెరుగుతూ మనోవేదనకు గురవుతున్నారని ఆయన అన్నారు. గొల్ల కురుమలను ఐక్యం చేసి ప్రభుత్వాన్ని నిలదీసే విధంగా అన్ని రకాలుగా ప్రభుత్వాన్ని ఎండగడతామని సతీష్ డిమాండ్ చేశారు.

సూర్య ట్రస్ట్ వారసుల చేయూత



నవతెలంగాణ-దామెర

దామెర మండలం పసరుగొండ గ్రామానికి చెందిన గజ్జిదామోదర్ ఇటీవల గుండెపోటుతో మరణించగా నిరుపేద కుటుంబానికి నీడలా నేను ఉంటానని బాధిత కుటుంబానికి సూర్య ట్రస్ట్ వారసులు డాక్టర్ గజ్జి సురేష్ ఎండి, గజ్జి విష్ణు ఏఎంసీ చైర్మన్‌లు రూ.5వేల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో గజ్జి సూరయ్య, గజ్జి సుభాష్, దామెర సతీష్, నరసింహం, గజ్జి వెస్లీ, ఈశ్వర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

వెంకట్ కుటుంబాన్ని పరామర్శించిన జంగా



నవతెలంగాణ-ధర్మసాగర్

వెంకట్ కుటుంబాన్ని సందర్శించి, పరామర్శించిన సంఘ రాఘవరెడ్డి. మండలంలోని ముప్పారం గ్రామానికి చెందిన టీ న్యూస్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ గుంటిపల్లి వెంకట్ గారి తండ్రి గుంటిపల్లి మల్లయ్యఅకాలమరణం చెంద గా విషయం తెలుసుకున్న వరంగల్ జిల్లా డీసీసీబీ మాజీ చైర్మన్ శ్రీ జంగా రాఘవరెడ్డి శనివారం వారి భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 47వ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ సందెల విజయ్ కుమార్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కొడిపాక గణేష్, నాయకులు, జంగా అభిమానులు, పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-వరంగల్

వరంగల్ జిల్లా 23వ డివిజన్ కొత్తవాడ కొండ లక్ష్మణ్ బాపూజీ జంక్షన్ లో 23వ డివిజన్ మాజీ కార్పొరేటర్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ యెలుగం లీలావతి సత్యనారాయణ ఆధ్వర్యంలో వరంగల్ తూర్పు శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ పుట్టిన రోజు వేడుకలలో బాగంగా కేక్ కట్టింగ్, పండ్ల పంపిణీ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 23వ డివిజన్ పార్టీ పరిశీలకులు బేతి అశోక్, చిప్ప వెంకటేశ్వర్లు, యెలుగం రవిరాజు, బోల్లు సతీష్, భాషకర్ల హరిక్రిష్ణ, లక్కర్స్ మొగిలి తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి దీవెనలు తీసుకున్న నన్నపునేని నరేందర్

మట్టెవాడ : వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ జన్మదిన వేడుకలు వరంగల్ తూర్పు నియోజకవర్గం లో ఘనంగా నిర్వహించారు. నన్నపనేని నరేందర్ తన జన్మదినం సందర్భంగా ఓరుగల్లు ఇలవేల్పు భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్నారు ఆలయానికి విచ్చేసిన ఆయనకు ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికారు. జన్మదినం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన ఆయన అనంతరం ఆలయ మండపంలో వేద పండితులు అందించిన మహా ఆశీర్వచనం తీర్థ ప్రసాదాలు, అమ్మవారి శేష వస్త్రాలను స్వీకరించారు. తూర్పు నియోజకవర్గం లోని 24వ డివిజన్ లో స్థానిక కార్పొరేటర్ రామ తేజస్విని ఆకుతోట శిరీష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. 28వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన నవీన్ ఆధ్వర్యంలో చౌరస్తాలోని రామలింగేశ్వర ఆలయంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆయురారోగ్యాలతో జీవిస్తూ మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కోరుతూ స్వామివారికి పూజలు చేసి ప్రజలకు అన్న వితరణ చేశారు. 35వ డివిజన్ కార్పొరేటర్ సోమిశెట్టి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో తూర్పు ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా డివిజన్ ప్రజలకు అన్నవితరణ నిర్వహించారు.

కాశిబుగ్గ : వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ జన్మదిన వేడుకలను శనివారం బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. కాశిబుగ్గ చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ నాయకుడు వేముల నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి 19వ డివిజన్ కార్పొరేటర్ ఓని స్వర్ణలత భాస్కర్ హాజరై కేక్ కట్ చేసి, ఎమ్మెల్యే కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బొట్ల సదానందం, ఆర్టిఏ సభ్యుడు గోరంటల మనోహర్, డివిజన్ అధ్యక్షుడు ఈటెల ఉమా మహేందర్, నాయకులు దుబ్బ శ్రీనివాస్, పల్లకొండ ప్రభాకర్, కంచ సంపత్, పద్మ గంగాధర్, గణిపాక సుధాకర్, దేవర ప్రసాద్, నరసింహ చారి, రవీందర్, రమేష్, చందు, రాణి, వేణు, సురేష్ పాల్గొన్నారు.

వివేకానంద కాలనీలో....

19వ డివిజన్ వివేకానంద కాలనీలో క్యాతం రంజిత్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నరేందర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ పోనీ స్పందనత భాస్కర్ కేక్ కట్ చేసి ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో వివేకానంద కాలనీ అధ్యక్షుడు మెరుగు రవీందర్, నాయకులు గాదం కొమురయ్య, వేముల నాగరాజు, క్యాతం రాజు, నూకల రాణి, చిలువేరు పవన్, రాజు, బాలమోహన్, నగేష్, సారంగపాణి, సుభాష్, హరీష్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా పండ్ల పంపిణీ

వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పుట్టినరోజు సందర్భంగా శనివారం తెలంగాణ ఉద్యమకారుడు, బిఆర్ఎస్ పార్టీ నాయకుడు పల్లకొండ హరి కుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ ఎమ్మెల్యే నరేందర్ ల మాస్కులు ధరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో 19వ డివిజన్ కార్పొరేటర్ ఓని స్వర్ణలత భాస్కర్, ఆర్టిఏ సభ్యుడు గోరంటాల మనోహర్, నాయకులు దుబ్బ శ్రీనివాస్, వేముల నాగరాజు, చింత ప్రభాకర్, కుతాటి సాంబరాజు, చింత రాజు, మేకల రాజు, హనుమంతు, బేతి రవి, తదితరులు పాల్గొన్నారు.

మానవ అక్రమరవాణా చట్ట రీత్యా నేరం : సీఐ



నవతెలంగాణ-హసన్‌పర్తి

మానవ అక్రమ రవాణా చట్టరీత్యా నేరమని వరంగల్ పోలీసు కమిషనరేట్ మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం ఇన్‌స్పెక్టర్ ఎస్. వెంకట్రామ అన్నారు. మండలంలోని ముచ్చర్ల మిలీనియం హైస్కూల్‌లో ఎఫ్ఎంఎం సాంఘీక సేవా సమితి మండల కోఆర్డినేటర్ ఈసంపెల్లి సుదర్శన్ ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణా నిర్మూళనపై అవగాహన సదస్సు జరిగింది. పాఠశాల కరస్పాండెంట్ ఫాదర్ యాకోబు అధ్యక్షతన జరిగిన అవగాహన సదస్సుకు ఇన్‌స్పెక్టర్ వెంకట్రామ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మానవఅక్రమ రవాణా తీరుతెన్నులపైన విద్యార్థులు పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. బాలల హక్కులు కాపాడడానికి ఎప్పటికీ నిఘా ఉంచాలన్నారు. బాలల హక్కులకు భంగం ఏర్పడితే చట్టరీత్యా నేరం కింద అరెస్టు చేయడం జరుగుతుందన్నారు. అపరిచితుల పట్ల జాగ్రత్తగా ఉండడమే కాకుండా ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, యూట్యూబ్, రీల్స్, స్విట్టర్‌లాంటి వాటిని ఉపయోగించి వివరాలు షేరింగ్ చేయడం వారితో మాట్లాడడం వల్ల సమస్యలు ఉత్పన్నమవుతూ సమాజంలో ఎక్కువ కేసులు ఈ సోషల్ మీడియా వల్ల కూడా బాలల అక్రమ రవాణాకు పాల్పడుతున్నారని పిల్లలు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎంఎం సాంఘీక సేవాసమితి ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఎర్ర శ్రీకాంత్, బాలల సంక్షేమ సమితి సభ్యులు దామోదర్, షీ టీం ఎస్సై కుమారస్వామి, సోషల్ వర్కర్ సునీత, కానిస్టేబుల్ శ్రీనివాస్, మిలీనియం హై స్కూల్ డైరెక్టర్ ఫాదర్ జోయల్ క్లిమెట్, హెడ్ కానిస్టేబుల్ భాస్కర్, ఏహెచ్‌టియు హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, హైస్కూల్ అడ్మిన్ శివ, వైస్ ప్రిన్సిపాల్ నాగరాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నిరుద్యోగ భృతి చెల్లించాలని వినతి

నవతెలంగాణ-ములుగు

ఎన్నికల్లో యువతకు ప్రతినెల చెల్లిస్తామని హామీ ఇచ్చిన నిరుద్యోగ భృతి ప్రతి నెల 3016 వెంటనే చెల్లించాలని,ఇప్పటివరకు 56 నెలల మొత్తం1, 68,896 రూపాయల మొత్తాన్ని వెంటనే చెల్లించాలని బిజెపి జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భారతీయ జనతా యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు కొత్త సురేందర్ ఆధ్వర్యంలో శనివారం అదనపు కలెక్టర్ వేణుగోపాల్ వినతి పత్రం అందించారు. ఈ ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ నీళ్ల నిధులు నియమాల కోసం తొలిదశ తెలంగాణ ఉద్యమంలో 365 మంది ప్రాణాలు త్యాగం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ సిరికొండ బలరాం జిల్లా ఉపాధ్యక్షులు భుక్యా జవహర్ నాయక్, జిల్లా కార్యదర్శి శీలమంతుల రవీంద్ర చారి, జిల్లా ప్రచార కార్యదర్శి దొంతి రెడ్డి రవి రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు జినుకల కృష్ణకర్‌రావు, ములుగు మండల అధ్యక్షులు ఇమ్మడి రాకేష్ యాదవ్, వెంకటాపూర్ మండల అధ్యక్షులు కారుపోతుల యాదగిరి, జిల్లా నాయకులు గాదం కుమార్, యాద సంపత్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొంతి రెడ్డి రాకేష్ రెడ్డి, బిజవైయం జిల్లా ఉపాధ్యక్షులు అజ్మీర కిషోర్ నాయక్ , కత్తి హరీష్ బీజేవైఎం జిల్లా కార్యదర్శి కళ్లపు ప్రవీణ్, జిల్లా కోశాధికారి పోరికదేవ్ సింగ్, బిజెవైయం జిల్లా నాయకులు భైకానీ మహేందర్ బీజేవైఎం మండల అధ్యక్షులు జక్కుల కుమార్ యాదవ్, బిజెవైయం మండల నాయకులు తరుణ్, హరిష్, పవన్, శివ సంతోష్, రాజేష్, ప్రవీణ్, సంతోష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు దుస్తులు నిత్యావసరాల పంపిణీ

నవతెలంగాణ-మంగపేట

మండల కేంద్రంలోని గౌరారంవాగు ముంపు సినిమాహాల్ వడ్డెర కాలనీ బాధితులకు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అందజేసిన దుస్తులు నిత్యావసరాలను ఏటూరునాగారం సీఐ రాజు, ఎస్సై రవికుమార్, మాజీ జడ్పీటీసీ శిద్దంశెట్టి వైకుంఠంలు అందజేశారు. శనివారం సాయంత్రం సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సీఐ, ఎస్సై, మాజీ జడ్పీటీసీలు ముఖ్య అతిథులుగా హాజరై బాధిత 35కుటుంబాలకు దుస్తులు, నిత్యావసరాలను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాకాలం భారీ వర్షాల సమయంలో ముంపు బాధిత కుటుంబాలు అప్రమత్తంగా ఉండాలని మండల అధికారుల సూచనలు పాటించి వరద సహాయక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు శిద్దంశెట్టి శ్రీనివాసరావు, లక్ష్మణ్ రావు, పడమటింటి సత్యనారాయణ, కనకారావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సెకండ్ ఏఎన్ఎం లను రెగ్యులర్ చేయాలి



నవతెలంగాణ-ములుగు

సెకండ్ ఏఎన్ఎం లను రెగ్యులర్ చేయాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ డిమాండ్ చేశారు.తెలంగాణ స్టేట్ సెకండ్ ఏఎన్ఎమ్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ, పిలుపు మేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన, ధర్నా నిర్వహించి కలెక్టరేట్ ఏఓ ప్రసాద్ కు వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా జరిగిన ధర్నాను ఉద్దేశించి ఏఐటియుసి ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ మాట్లాడుతూ గత 17 సంవత్సరాలుగా రెండవ ఏఎన్ఎములుగా సేవలు చేస్తూ, కరోనా సమయంలో సైతం ముందు వరుసలో నిలబడి సేవ చేసిన ఏఎన్ ఎములన్ ,రెగ్యులర్ చేయకుండా, నూతనంగా నియమించడానికి నోటిఫికేషన్ ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వ విధానాలను ఖండిస్తున్నాం ,ఆ నోటిఫికేషన్ను వెంటనే రద్దుపరిచి 17 సంవత్సరంలో పనిచేస్తున్న ఏఎన్ఎం లను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. న్యాయమైన డిమాండ్స్ కోసం చలో హైదరాబాద్ కార్యక్రమం ఏర్పాటు చేస్తే, నిన్న ఎక్కడికక్కడ ఏఎన్ఎం అను , ఏఐటీయూసీ నాయకత్వాన్ని, అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అని అన్నారు.

అందుకు నిరసనగా తెలుపమన్నారు. ఇంకా అనేక సమస్యల మీద ఆందోళన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కోడి సుజాత, కోట ఆదిలక్ష్మి, పాయం సరోజన, కొమురం సుజాత ,శకుంతల ,లలిత, లక్ష్మి ,అనురాధ ,వీరలక్ష్మి, వెంకటరమణ, సులోచన, వజ్రమ్మ, సూర్యకాంతం ,సునీత, మంద లలిత, రాజ్యలక్ష్మి ,సుమలత, పుణ్యవతి ,సమ్మక్క ,పుష్పలత, గంగమ్మ,15 పీహెచ్సీల నుండి అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మలిదశ ఉద్యమ కారులను ఆదుకోవడానికి కార్పొరేషన్ వెంటనే ఏర్పాటు చేయాలి

నవతతెలంగాణ-మంగపేట

తెలంగాణ ఉద్యమకారులను ఆదుకోవడానికి రాష్ట్ర స్థాయిలో కార్పోరేషన్ ఏర్పాటు చేసి వంద కోట్ల ఫండ్ ఇవ్వాలని మండల ఉద్యమకారుల సంఘం నాయకులు పప్పు వెంకట్ రెడ్డి, ఎస్కే.కర్భాన్ అలీలు డిమాండ్ చేశారు. శనివారం నర్సంపేట ఎమ్మెల్యే ఉద్యమ కారుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడిని కలిసి తమ సమస్యలను వర్షాకాలఅసెంబ్లీ సమావేశాల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ దష్టికి తేవాలని కోరారు. ఈ సందర్భంగా పెద్ద సుదర్శన్ రెడ్డి శనివారం అసెంబ్లీలో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో పని చేసిన నాయకులను గుర్తించి ఆదుకోవాలని మాట్లాడడం హర్షించదగ్గదని కొనియాడారు. కార్యక్రమంలో ఉద్యమ కారుల సంఘం మండల అధ్యక్షులు గాదె శ్రీనివాసాచారి, కో కన్వీనర్ ఈదునూరు రవీందర్, కుంట ఏడుకొండలు, చిలకమర్రి రాజేందర్, మలికంటి శంకర్, గూడా వాసుదేవమూర్తి, చీకుర్తి సుధాకర్, మేడిద సతీష్, అప్జల్, కర్రీ శ్రీనివాస్, లోడే కష్ణలు పాల్గొన్నారు.

పోలింగ్ బూత్ లను తనిఖీ చేసిన ఎన్నికల అధికారి

నవతెలంగాణ-వాజేడు

భద్రాచలం ఆర్డీఓ, ఎన్నికల రిటర్నినింగ్ అధికారి కె.మాదవి శనివారం వాజేడు మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా మం డలంలోని పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసినారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, నాయబ్ తహసీల్దార్ రాహుల్ చంద్రవర్మ, ఆర్ఐ రాజు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

తల్లిపాలు అమృతంతో సమానం : సీడీపీవో

నవతెలంగాణ-గోవిందరావుపేట

తల్లిపాలు అమతంతో సమానం అని ఐసిడిఎస్ తాడువాయి సెక్టార్ సిడిపిఓ గొర్ల మల్లీశ్వరి అన్నారు. శనివారం మండలంలోని చల్వాయి గ్రామంలో 4 వ అంగన్వాడీ సెంటర్లో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లీశ్వరి మాట్లాడుతూ ఆగస్టు ఒకటి నుండి ఏడు వరకు తల్లిపాల వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు దీనిలో భాగంగా నేడు చల్వాయి 4 అంగన్వాడీ సెంటర్లో గర్భిణీ స్త్రీలకు బాలింతలకు తల్లిపాలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. తల్లిపాలతోనే బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందని, సంపూర్ణ ఆహారంగా ఎదుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ టి అనంతలక్ష్మి టీచర్స్ మోక్షారాణి అరుంధతి తోపాటు గర్భిణీ స్త్రీలు బాలింతలు పిల్లలు కిషోర్ బాలికలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలను ఆదుకోవాలి

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

వరదల్లో సర్వస్వం కోల్పోయి నిరాశ్రయులుగా మారిన కొండాయి గ్రామ బాధితులను ఆదుకోవాలని సామాజిక మహిళ న్యాయవేదిక జిల్లా అధ్యక్షురాలు మాడే పూర్ణిమ తెలిపారు. శనివారం కొండాయి వరద బాధితులని పూర్ణిమ కలిసి వారి కష్టసుఖాలను పంచుకున్నారు. బాధితులకు నగదు తో పాటు వంట సామాగ్రి దుప్పట్లను పంపిణీ చేశారు. అనంతరం పూర్ణిమ మాట్లాడుతూ కొండాయి గ్రామంలో పూర్తి నాసిరకంగా నిర్మించిన చెక్ డాం వరదల్లో కొట్టుకోవడం వల్లనే 8మంది మృతి చెందారని ఆ చెక్ డాం నిర్మించిన కాంట్రాక్టర్ పై అధికారులు స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మృతి చెందిన ప్రతి కుటుంబానికి 25 లక్షల రూపాయలు కూలిన ఇండ్లకు మరమ్మతు సహాయంగా ప్రతి ఇంటికి రూ.50 వేలు ఇవ్వాలన్నారు తాత్కాలిక సహాయంగా తక్షణమే 10వేలు ఇవ్వాలన్నారు. వరద ముంపు గ్రామాల్లో హెల్త్ క్యాంపు ఏర్పాటు చేసి అందరికీ మెరుగైన వైద్యం అందించాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు.

వరద బాధితులకు నిత్యావసర సరుకులు అందజేత

నవతెలంగాణ-తాడ్వాయి

ఇటీవల కురిసిన వర్షాలకు ముంపు గురై సర్వం కోల్పోయిన మేడారం గ్రామ వాసులకు ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క పిలుపు మేరకు బెస్ట్ ఫ్రెండ్స్ సొసైటీ కొడగండ్ల సహకారంతో 100 కుటుంబాలకు నిత్యవసర సరుకులు బట్టలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు జాలపు అనంత రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అర్రెం లచ్చుపటేల్, తాడ్వాయి సర్పంచ్ ఇర్ప సునీల్ దొర, మాట్లాడుతూ ముద్రకోళ్ల తిరుపతి, రఘు, అనిల్, రమేష్, వెంకన్న, బెస్ట్ ఫ్రెండ్స్ సొసైటీ సభ్యులు అధ్యక్షులు పెద్దపూడి ప్రసన్న కుమార్, నరేష్, శ్రీను, అశోక్, రమేష్, గోపి, రవి, సంపత్, అక్బర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్ బుక్స్, బ్యాగ్స్ అందజేత

నవతెలంగాణ-కాశిబుగ్గ

సేవా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శనివారం దేశాయిపేట లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్, స్కూల్ బ్యాగ్స్ అందించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రధాన కార్యదర్శి అయిత ఉషా భాస్కర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న పేద విద్యార్థులకు చేయూత కార్యక్రమం ద్వారా 600 నోట్ బుక్స్, 50 స్కూల్ బ్యాగ్స్ అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ పాలడుగుల సురేందర్, సేవ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు జూపాక రత్న ప్రణయ్, సంస్థ ఉపాధ్యక్షుడు గంటి ఆనందం, కమిటీ సభ్యులు సందీప్, అఖిల్, నయీమ్, సుగుణాకర్, పాల్గొన్నారు.

వెంకట్ కుటుంబానికి డాక్టర్ సుగుణాకర్ రాజు పరామర్శ

నవతెలంగాణ-ధర్మసాగర్

నియోజకవర్గం టీ న్యూస్ ప్రతినిధి గుంటుపల్లి వెంకట్ తండ్రి మృతిచెందగా జనగామ ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుగుణాకర్ రాజు శనివారం మండలంలోని నారాయణగిరిలో భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలవేసినివాళులర్పించారు. కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అంత్యక్రియల్లో ప్రజా ప్రతినిధులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పాల్గొన్నారు.

దుగ్గొండి తహశీల్దార్‌గా రవిచంద్ర రెడ్డి

నవతెలంగాణ-దుగ్గొండి

మండలంలోని సమస్యల పరిష్కారానికి అంద రూ తనతో సహకరించాలని తహశీల్దార్ రవి చంద్ర రెడ్డి అన్నారు. శనివారం నూతన తహసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మా ట్లాడా రు. పెండింగ్‌లో ఉన్న సమస్యలనుసత్వర మే పరి ష్కరిస్తామన్నారు. అనంతరం కార్యాలయ సిబ్బంది ఆయనను కలిసి అభినందించారు.

సెల్ ఫోన్ పోయిన వెంటనే ఫిర్యాదు చేయండి

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని స్మార్ట్ ఫోన్ వినియోగదారులు తమ ఫోన్ పోయిన వెంటనే పోలీసులకు పిర్యాదు చేస్తే సీఈఐఆర్ వెబ్ పోర్టల్ సహాయంతో వారి స్మార్ట్ ఫోన్‌లను వెతికి ఇచ్చే అవకాశాలున్నాయని ఎస్సై రవికుమార్ తెలిపారు. గత నెలలో మండలంలోని మల్లూరుకు చెందిన తాటి విజయ్, ఎండి.పాషా, మండల కేంద్రానికి చెందిన ఎస్కే.హుస్సేన్ లతో పాటు మరో ఇద్దరు వ్యక్తులు స్మార్ట్ ఫోన్‌లు పోగొట్టుకోగా వారి పిర్యాదు మేరకు సిఈఐఆర్ ఫీల్డ్ ఆఫీసర్, కానిస్టేబుల్ చంద్రమోహన్ వెబ్ పోర్టల్ సహాయంతో ట్రేస్ చేసి సెల్ ఫోన్లు వెతికి స్వాధీనం చేసుకోగా బాదితులకు శనివారం అందజేశామని మండలంలోని స్మార్ట్ ఫోన్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై రవికుమార్ తెలిపారు.

పేదలకు అండగా నిలవడమే మానవత్వం

నవతెలంగాణ-హసన్‌పర్తి

ఆకలితో ఉన్న పేదలకు కడుపు నిండా భోజనం పెట్టి అండగా నిల్వడమే నిజమైన మానవత్వమని కాజీపేట ఏసీపీ డేవిడ్‌రాజు అన్నారు. మండలంలోని పెంబర్తిలో రైస్ లవ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వరద బాదితులకు, 40 మంది అత్యంత పేద కుటుంబాలకు 25 కిలోల చొప్పు కాజీపేట ఏసీపీ డేవిడ్ రాజు చేతుల మీదుగా 25 కిలోల చొప్పున బియ్యాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ రైస్ లవ్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు సేవ చేయాలని మంచి ఆలోచనతో ముందుకు వచ్చి అసలైన పేదలను గుర్తించి వారికి సహాయం చేయడం అభినందనీయమన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు రతన్‌రాజ్, గ్లోరీ, హసన్‌పర్తి ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి, బహుజన్ సమాజ్ పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ అధ్యక్షులు చాతల్ల వేణుగోపాల్, ఎస్సై ఎం.సురేష్, గ్రామ సర్పంచ్ జోరిక పూల, ఎంపీటీసీ సాతూరి దీపిక, ఉపసర్పంచ్ ఊట్కూరి సునీల్, కారోబార్ చాతల్ల సదానందం, వార్డు మెంబర్, బలగాని రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

నడకతోనే ఆరోగ్యానికి మేలు

నవతెలంగాణ-హసన్‌పర్తి

నడకతోనే ఆరోగ్యానికి మేలు అని హసన్‌పర్తి వాకర్స్ అసోసియేషన్ నాయకుడు పావుశెట్టి వెంకటేషం అన్నారు. మండల కేంద్రంలో హసన్‌పర్తి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వాకర్లకు స్పోర్ట్స్ డ్రెస్ పంపిణీ కార్యక్రమం జరిగింది. వెంకటేషం పుట్టిన రోజును పురస్కరించుకొని ఆయన చేతుల మీదుగా వాకర్లకు ట్రాక్ సూట్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఎగ్జిక్యూటీవ్ కమిటీ మెంబర్ కందుకూరి సంజీవ్, వాకర్స్ ఆరెల్లి వెంకటస్వామి, కోడెల మురళి, ఆకుతోట రమేష్, అనుమాండ్ల విద్యాసాగర్, సదానందం, రమేష్, సత్యం, బరుపటి జగదీశ్వర్, సతీష్, సదానందం, సాంబయ్యలు పాల్గొన్నారు.

విద్యార్థులను గొప్ప విద్యావంతులుగా తీర్చిదిద్దాలి

నవతెలంగాణ-హసన్‌పర్తి

ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులను గొప్ప విద్యావంతులుగా తీర్చిదిద్దాలని మండల నోడల్ అధికారి రాజిరెడ్డి అన్నారు. మండలంలోని ఎల్లాపూర్ ఎస్పీఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో గత వారం రోజులుగా జరుగుతున్న తొలిమెట్టు ఉపాధ్యాయ శిక్షణ శిభిరం కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా హాజరై ఉపాధ్యాయులకు అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల రీసోర్స్ పర్సన్ శ్రీధరాస్వామి, ఎం.మధుకర్‌రెడ్డి, ఎం.రమేష్, టెక్నికల్ పర్సన్స్ కె.పున్నంచందర్, జి.విష్ణుమూర్తి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వరద బాధితుడికి రూ. 40 వేల ఆర్థిక సాయం

నవతెలంగాణ-తాడ్వాయి

ఇటీవల విస్తారంగా కురిసిన వర్షాలకు జంపన్న వాగు ఉధతికి నార్లాపూర్ గ్రామంలో కిరాణం షాప్ యజమాని బచ్చు సుబ్బారావు కిరాణం షాపు పూర్తిగా మునిగిపోయి అన్ని వస్తువులు ధ్వంసం అయ్యాయి. శనివారం సీనియర్ సిటిజన్స్ నర్సంపేట వారు, ములుగు జిల్లా ఆర్యవైశ్య మహాసభ సిద్ధంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 40వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకతి వైపరీత్యానికి ఇంత బీభత్సం జరగడం బాధాకరం అన్నారు. ఇంకా ఎవరైనా దాతలు ఉంటే వరద బాధిత కుటుంబాలకు సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ఆర్యవైశ్య మహాసభ వర్కింగ్ కమిటీ సెక్రెటరీ సిద్ధంశెట్టి లక్ష్మణరావు, ఉపాధ్యక్షులు సిద్ధంశెట్టి వైకుంఠం, తాడ్వాయి ఆర్యవైశ్య మండల మహాసభ మండల అధ్యక్షులు పాలడుగు చంద్రశేఖర్, మంగపేట మండల అధ్యక్షులు అనంతుల కష్ణమూర్తి, సీనియర్ సిటిజన్స్ అధ్యక్షులు ఇరుకుల్ల లక్ష్మయ్య, కార్యవర్గ సభ్యుడు వజినపల్లి వీరలింగం, వెంకటేశ్వర్లు, వంగేటి గోవర్ధన్,శ మర్చినపల్లి ఉపేందర్ పబ్బా రమేష్, తాటికొండ రాము, తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదు దారులను గౌరవించాలి

డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి



నవతెలంగాణ-కాటారం

కాటారం సబ్ డివిజన్ పరిధిలో గల కాటారం, కొయ్యూరు, మహా ముత్తారం, మహాదేవపూర్, కాళేశ్వరం పోలీస్ స్టేషన్ రిసెప్షన్ వర్టికల్‌గా విధులు నిర్వర్తించే మహిళా పోలీస్ కానిస్టేబుల్‌లకు డిఎస్పి రామ్మోహన్ రెడ్డి శుక్రవారం పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ అప్పగించిన బాధ్యతలను సక్రమంగా పూర్తి చేయాలని అన్నారు. ఫిర్యాదుదారుల ఆత్మగౌరవానికి భంగం కలగకుండా ప్రతి ఒక్కరు బాధ్యతయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. కేసులు నమోదు విషయంలో తాత్సారం చేయకుండా మెరుగైన సేవలు అందించేందుకు కషి చేయాలన్నారు. శాంతి భద్రతలకు ఆటంకం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు. సీనియర్ సిటిజన్స్ కు ఫిర్యాదుదారులుగా పోలీస్ స్టేషన్ ను సందర్శించినట్లయితే వారి సమస్య ఆర్థికపరమైన, కుటుంబ సమస్య అయన, ఇలాంటి భూతగాదైన వారి విషయంలో సకాలంలో స్పందించి వీలైనంత త్వరగా చట్టపరంగా సహాయం అందించి సమస్య పరిష్కారానికి కషి చేయాలని అన్నారు. వచ్చే ఫిర్యాదుదారులకు ప్యాకేజీ మినరల్ వాటర్ బాటిల్ లను రిసెప్షన్ వర్టికల్ అధికారులకు అందించారు. ఈ కార్యక్రమంలో కాటారం ఎస్సై అభినవ్ తదితరులు పాల్గొన్నారు.



బుక్కయిన భట్టి



నిండు సభలో నిలదీసిన మంత్రి కేటీఆర్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

అసెంబ్లీలో కాంగ్రెస్ శాసనసభాపక్షనేత మల్లు భట్టి విక్రమార్కను మంత్రి కే తారకరామారావు నిలదీశారు. మీకెలాంటి విశ్వసనీయత లేదంటూ ఎద్దేవా చేశారు. శనివారం 'రాష్ట్రంలో మౌలిక సదుపాయాల కల్పన, పల్లె, పట్టణ ప్రగతి కోసం ప్రభుత్వ చర్యలు-సాధించిన ఫలితాలు' అంశంపై లఘుచర్చ జరిగింది. దీనిపై మల్లు భట్టివిక్రమార్క మాట్లాడారు. గ్రామాలకు నిధులు ఇవ్వకపోవడంతో సర్పంచులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారంటూ కొన్ని పేర్లు చదివి వినిపించారు. దీనిపై బీఆర్ఎస్ సభ్యులు తీవ్ర అభ్యంతరం చెప్పారు. ఆత్మహత్యలకు అనేక కారణాలు ఉన్నాయనీ, నిధులు ఇవ్వకపోవడం కాదంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ వివరణ ఇచ్చారు.

తప్పుడు ఆరోపణలు చేసినందుకు భట్టి క్షమాపణలు చెప్పాలంటూ శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. పలు పత్రికల్లో సర్పంచుల ఆత్మహత్యల వార్తలు వచ్చాయనీ, అవి తప్పు అయితే తాను తన వ్యాఖ్యల్ని ఉపసంహరించుకుంటున్నానని భట్టి చెప్పారు. అనంతరం పట్టణ ప్రగతిపై మాట్లాడుతూ హైదరాబాద్ అభివృద్ధి అంతా కాంగ్రెస్ హయాంలోదే అనీ, తాగునీళ్లు కూడా సరిగా ఇవ్వట్లేదని విమర్శించారు. తన ఇంటికి రోజూ ట్యాంకర్ ద్వారా నీళ్లు తెప్పించుకుంటున్నానని అన్నారు. మంత్రి కేటీఆర్ ఈ చర్చకు సమాధానం చెప్పే క్రమంలో భట్టి ఇంటి వివరాలు, నీటి కనెక్షన్ క్యాన్ నెంబర్ సహా అన్నింటినీ సభలో చదివి వినిపించారు. ఆయన కిరాయి ఇంట్లో ఉంటున్నారనీ, 2022 జనవరి నుంచి నల్లా మీటర్ చెడిపోయిందంటూ కట్టిన బిల్లుల వివరాలు వెల్లడించారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు భట్టి తన ఇంటికి ఒక్క ట్యాంకర్ కూడా బుక్ చేసుకోలేదని తేల్చిచెప్పారు. శాసనసభలో ఇలాంటి అబద్ధాలు చెప్పడం సరికాదనీ, అందుకే కాంగ్రెస్ పార్టీ విశ్వసనీయత కోల్పోయిందని అన్నారు.

చిల్లర రాతలకు భయపడం

మీడియా పేరుతో బ్లాక్‌మెయిలర్లు, చిల్లర రాతగాళ్లకు తాము భయపడబోమని మంత్రి కేటీఆర్ అన్నారు. కొన్ని పత్రికలు పనిగట్టుకొని ప్రభుత్వంపై అవాస్తవాలు ప్రచారం చేస్తున్నాయనీ, వాటి రాజకీయ ప్రయోజనాలు అందరికీ తెలుసు అని చెప్పారు. అలాంటి పత్రికల్లో వచ్చిన వార్తలు పట్టుకొచ్చి అసెంబ్లీలో ప్రస్తావించడం ఏంటని భట్టిని నిలదీశారు.

రేవంత్‌పై ఫైర్

పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి మంత్రి కే తారకరామారావు అసెంబ్లీలో తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్‌పార్టీ గురించి మాట్లాడుతూ ఆపార్టీ ఇప్పటి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి 2014 జనవరి 25న అసెంబ్లీలో మాట్లాడిన మాటల్ని ఉటంకించారు. దీనికి తాను స్పీకర్ అనుమతి తీసుకున్నాననీ, అవసరమైతే చెక్ చేసుకోవచ్చని కాంగ్రెస్ శాసనసభాపక్షనేత మల్లు భట్టి విక్రమార్కను ఉద్దేశించి చెప్పారు. అసెంబ్లీ రికార్డుల నుంచే తాను రేవంత్‌రెడ్డి వ్యాఖ్యల్ని తీసుకున్నాననీ అన్నారు. ఆనాడు అసెంబ్లీలో రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ... తన తండ్రి చనిపోతే స్నానం చేయడానికి కూడా నీళ్లు లేవనీ, శ్మశానంలో నెత్తిన నీళ్లు చల్లుకొని, ఇంటికొచ్చి స్నానం చేద్దామంటే కరెంటు లేదనీ, దీనికి కారణం కాంగ్రెస్‌పార్టీనే' అని చెప్పారని ఉటంకించారు. అలాంటి వ్యక్తిని పార్టీ అధ్యక్షుడిగా ఎలా పెట్టుకున్నారో...ఏమో అని వ్యగ్యంగా అన్నారు.

ఓట్ల కోసం మాట్లాడొద్దు

కండ్లముందు రాష్ట్రంలో ఇంత అభివృద్ధి జరుగుతుంటే, కేవలం లేని అసంతృప్తిని ప్రజల్లో సృష్టించేందుకు పాదయాత్రలు చేస్తూ, కాంగ్రెస్ నేతలు నానా అవస్థలు పడుతున్నారని మంత్రి కేటీఆర్ విమర్శించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లోని అభివృద్ధి పనుల ఫోటోలను ప్రదర్శించారు.

మమ్మల్ని ఓడించండి

అసెంబ్లీలో తాను చెప్పే అభివృద్ధి అబద్ధమైతే వచ్చే ఎన్నికల్లో ప్రజలు తమను ఓడించాలని మంత్రి కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలో సమగ్ర, సంక్షేమ, సమ్మిళిత, సమీకృత అభివృద్ధి జరుగుతున్నదని వివరించారు.

గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన వేగంగా జరుగుతున్నదనీ, అది ప్రజల ఆస్తి అని చెప్పారు. కాంగ్రెస్‌పార్టీ 2004లో తెలంగాణ ఇస్తామని నానబెట్టి వెయ్యిమంది ప్రాణాలు తీసుకున్నదనీ, అప్పుడే వారి విశ్వసనీయత పోయిందన్నారు. కర్నాటకలో గెలిస్తే, ఇక్కడా ఏదో జరుగుతుందని పగటికలలు కంటున్నారని అన్నారు.

మా ప్రభుత్వాన్ని చంద్రబాబు, జగన్ మెచ్చుకున్నారు : మంత్రి కేటీఆర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

'దేశానికి తెలంగాణ ఆహారభద్రతను అందిస్తే..హైదరాబాద్ ఆర్థిక భద్రతనందించింది. ఆదాయంలో హైదరాబాద్ ఆయువుపట్టు. కావాల్సింది డబుల్ ఇంజిన్ కాదు.. గ్రోత్ ఇంజిన్. కేంద్రానికి తెలంగాణ రూపాయి ఇస్తే కేంద్రం తిరిగి 45 పైసలే ఇచ్చింది. వ్యవసాయ మోటార్లకు రాష్ట్ర ప్రభుత్వం మీటర్లు పెట్టలేదని చంద్రబాబు నాయుడు ప్రశంసించారు. ఆయనకు ధన్యవాదాలు. శాంతిభద్రతల విషయంలో ఏపీ సీఎం జగన్ మెచ్చుకున్నారు. ఆయనకూ ధన్యవాదాలు. కానీ ఇక్కడున్న భట్టికి మాత్రం అర్థంకావడంలేదు. బీజేపీ బురద రాజకీయం చేస్తుంది. రోడ్ల విస్తరణకు 96ఎకరాలు కావాలని ఐదుగురు కేంద్ర మంత్రులను కలిసినా ఫలితంలేదు. ఈ పనిచేయలేదని బీజేపీ నేతలు ఎగిరెగిరి పడుతున్నారు. చివరకు బండి షెడ్డుకుపోయింది. ఛాయ్ పే చర్చను బంద్ పెట్టినా.. ఒకాయన ఇప్పుడు సిలిండర్‌పైనా, మణిపూర్ పైనా, హర్యానాపైనా చర్చ మొదలు పెట్టారు' అని రాష్ట్ర మంత్రి కేటీఆర్ శాసనసభలో శనివారం విమర్శలు గుప్పించారు. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతిపై లఘు చర్చ సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

ఓఆర్ఆర్ కుంభకోణాన్ని నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటా..

'అవుటర్ రింగ్ రోడ్ టోల్ లీజు విషయంలో అవినీతి జరిగిందంటూ రేవంత్‌రెడ్డి నోటికొచ్చినట్టు మాట్లాడారు. కుంభకోణం జరిగిందని నిరూపిస్తే రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంట. సీఎం కేసీఆర్‌ను ఉరేసి రాళ్లతో కొట్టాలని అంటాడా? రాజకీయ విభేదాలుంటే కూర్చొని మాట్లాడుకోవాలి. సంస్కారంలేకుండా మాట్లాడితే చూస్తూ ఊరుకోవాలా? ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలి. ఐఏఎస్ అధికారులపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. హెచ్ఎండీఏ, సదరు కాంట్రాక్టు ఏజెన్సీ ఆయనపై పరువు నష్టం దావా వేసింది' అని అన్నారు.

ఓఆర్ఆర్ ప్రయివేటుకు ఎలా ఇస్తారు?

- అసెంబ్లీలో కాంగ్రెస్ శాసనసభాపక్షనేత భట్టి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

'హైదరాబాద్ అభివృద్ధి మీ వల్ల జరగలేదు. మా వల్లే జరిగింది. మేం వేసిన పునాదుల వల్లే ఇప్పుడు మీకు ఎకరం వందకోట్లు పలుకుతుంది. మేం కట్టిన ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్)ను అతి తక్కువ ధరకు ప్రయివేటు కంపెనీకి ఎలా కట్టబెడ్తారు? రూ.2.7 లక్షల కోట్ల ఆస్తిని కేవలం రూ.7,385 కోట్లకు ఉదారంగా ఎలా ఇస్తారు? 30 ఏండ్లకు లీజుకిచ్చి, 30 ఏండ్ల సొమ్మును మూడు నెలల్లో చెల్లించాలని షరతు పెడితే, ఆ తర్వాత వచ్చే ప్రభుత్వాలు ఏం చేయాలి? పట్టణ ప్రగతి అంటే బంజారాహిల్స్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వంటివే కాదు. హైదరాబాద్ గ్లోబల్ సిటీ మావల్లే అయ్యింది" అని శాసనసభలో కాంగ్రెస్ పక్ష నేత మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆయన మాట్లాడుతున్నంత సేపూ అధికార పక్ష సభ్యులు, మంత్రులు అడ్డుపడుతూనే ఉండటంతో ఒకింత అసహనానికి గురయ్యారు. బీసీ జనగణన జరగాలని అసెంబ్లీలో తీర్మానం చేసి, కేంద్రానికి పంపాలని సూచించారు. పల్లె ప్రగతి పేరుతో శ్మశానాలు, చెరువులు, కుంటల్లో క్రీడా మైదానాల పేరుతో బోర్డులు పెట్టి చేతులు దులుపుకున్నారని ప్రభుత్వాన్ని విమర్శించారు. ట్రాక్టర్లకు ఈఎమ్ఐ, డ్రైవర్లకు జీతాలు ఇవ్వలేక పంచాయతీలు నానా అవస్థలు పడుతున్నాయని చెప్పారు.

భూముల స్కాంపై చార్జిషీట్

- రాష్ట్రంలో కర్నాటక తరహా ప్రచారం
- కాంగ్రెస్ నేతలతో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ భేటీ

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్రంలో జరుగుతున్న భూ కుంభకోణాలపై చార్జిషీట్ వేయాలని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ పార్టీ శ్రేణులకు సూచించారు. వచ్చే ఎన్నికల్లో విజయం సాధించడం కోసం కర్నాటక తరహా ప్రచార వ్యూహాన్ని అమలు చేయాలని చెప్పారు. శనివారంనాడాయన గాంధీ భవన్‌లో తెలంగాణ పార్లమెంట్ నియోజకవర్గాల పరిశీలకులతో భేటీ అయ్యారు. టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఏఐసీసీ ఇంచార్జ్ మానిక్ రావ్ ఠాక్రే, రాష్ట్ర ఎన్నికల పరిశీలకురాలు దీప దాస్ మున్షీ, ఏఐసీసీ కార్యదర్శులు శ్రీధర్ బాబు, రోహిత్ చౌదరీ, విశ్వనాథ్, మన్సూర్ అలీ ఖాన్, వంశీచంద్ రెడ్డి, ఎంపీ ఉత్తమ్‌కుమార్ రెడ్డి, సంపత్ కుమార్, ప్రచార కమిటీ చైర్మెన్ మధు యాష్కీ, ఎన్నికల మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మెన్ దామోదర్ రాజనర్సింహతో పాటు వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన పార్లమెంట్ పరిశీలకులు పాల్గొన్నారు. ఈ సమావేశ వివరాలను పీసీసీ కన్వీనర్ షబ్బీర్ అలీ మీడియాకు వివరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ గెలవడానికి కేసీ వేణుగోపాల్ పలు సూచనలు చేసారని చెప్పారు.

రాష్ట్రాభివృద్ధిలో కేంద్రానిది కీలకపాత్ర

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రాభివృద్ధిలో కేంద్ర ప్రభుత్వం కీలక పాత్ర పోషిస్తున్నదని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులమయంగా మార్చిందని విమర్శించారు. శనివారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియా వర్క్‌షాపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే కేంద్రంపై బురద జల్లుతున్నదని విమర్శించారు. మరోసారి బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే రాష్ట్రం అధోగతి పాలవుతుందన్నారు. దేశంలో కుటుంబ పార్టీలకు పాతర వేసే రోజు ఎంతో దూరం లేదని చెప్పారు. కాంగ్రెస్, ఎంఐఎం, బీఆర్ఎస్ ఒక్కటేనని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కేసీఆర్ కేంద్ర మంత్రిగా పనిచేశారనీ, ఇప్పుడు రాష్ట్రంలో కాంగ్రెస్ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలు కేసీఆర్‌తో సంసారం చేస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీ కేరాఫ్ అడ్రస్‌గా సోనియాగాంధీ ఆఫీస్ మారిపోయిందని విమర్శించారు. ఆగస్ట్ 15 న ప్రతి ఇంటి మీద జాతీయ జండా ఎగురవేయాలనీ, ప్రతి ఇంటి నుంచి మట్టిని స్వీకరించి ఢిల్లీ కర్తవ్య పథ్‌లో నిర్మించే స్మారక స్థూపం కోసం పంపిద్దామని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీకి రాష్ట్రంలో గడ్డుకాలం ఉంది కాబట్టే అబద్దాలు ప్రచారం చేస్తున్నారన్నారు.

సింటెక్స్ వాటర్ ట్యాంక్ల నకిలీ ఉత్పత్తులను పట్టుకున్న వెల్స్పన్

నవతెలంగాణహైదరాబాద్ : దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న సంస్థల్లో ఒకటైన వెల్స్పన్ వరల్డ్ ఇటీవలనే సింటెక్స్ బీపీఎల్ ను కొనుగోలు చేసింది. సింటెక్స్ బ్రాండ్ పేరుతో ప్లాస్టిక్ నీటి నిల్వ ట్యాంకులను సింటెక్స్ బీపీఎల్ తయారు చేసి విక్రయిస్తుంది. సింటెక్స్ ప్రతి ఇంటి పేరుగా మారటంతో పాటుగా నీటి నిల్వ ట్యాంక్ వర్గానికి పర్యాయపదంగా మారింది. తెలంగాణలోని మేడ్చల్ జిల్లా వద్ద సింటెక్ అని లేబుల్ చేయబడిన నకిలీ నీటి ట్యాంకులను వెల్స్పన్ బృందం గుర్తించింది. వెల్స్పన్ బృందం నకిలీ ఉత్పత్తుల వ్యాప్తిని అంతం చేయడానికి ఈ మోసాన్ని గుర్తించి, వెలికితీసింది. అన్ని పరిశ్రమలలోనూ నకిలీ ఉత్పత్తులు అనేవి అతిపెద్ద సవాళ్లలో ఒకటిగా నిలుస్తున్నాయి. వాటర్ ట్యాంక్ పరిశ్రమ దీనికి మినహాయింపు కాదు. సింటెక్స్ ఈ టేకోవర్తో, వెల్స్పన్ వరల్డ్ అత్యుత్తమ నాణ్యత, ప్రామాణికతతో పరిశ్రమలో అత్యుత్తమ నీటి నిల్వ ట్యాంక్ పరిష్కారాలను అందించడం శ్రీ ద్వారా తన వినియోగదారులకు మెరుగైన సేవలం దించాలని లక్ష్యంగా పెట్టుకుంది. తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్ పోలీస్ స్టేషన్ పోలీసు అధికారుల సమక్షంలో విచారణ, దాడులు నిర్వహించబడ్డాయి. నిందితుడిపై ఎఫ్ఎస్ఐఆర్ నమోదు చేయబడింది. జిల్లాలో ఇలాంటి నకిలీ నీటి నిల్వ ట్యాంకుల తయారీదారులు, సరఫరాదారులు కోసం పోలీసులు ఆరా తీస్తున్నారు. నాణ్యత హామీ కోసం నిజమైన సింటెక్స్ బ్రాండెడ్ వాటర్ ట్యాంక్లను ధృవీకరించుకోవాలని వెల్స్పన్ వినియోగదారులను, రిటైలర్లను గట్టిగా కోరుతుంది. ఇటువంటి నకిలీ ఉత్పత్తుల వ్యాప్తిని ఆపడానికి, వెల్స్పన్ సంస్థ ఇమెయిల్ చిరునామా కౌంటర్ పెయిట్.అలర్ట్స్ సింటెక్స్.కో.ఇన్ వద్ద అటువంటి నకిలీ ఉత్పత్తులకు సంబంధించిన సమాచారం అందించాలని ప్రజలను కోరుతుంది.

గిరిజనుల హామీలు మేమే అమలుచేశాం

- మండలిలో మంత్రి సత్యవతి రాథోడ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

'గిరిజనులు అమాయకులు. తమ సమస్యలను తీర్చాలని కోరుతూ వారు 70 ఏండ్లుగా కొన్ని రాజకీయ పార్టీల వెంట నిడిచారు. కానీ వారికి హామీలే మిగిలాయి. అమలు మాత్రం చేయలేదు. వారి సమస్యలను సీఎం కేసీఆర్ తీర్చారు. లంబడా హక్కుల పోరాట సమితి, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ తరపున, సర్పంచ్‌గా నేను కూడా గతంలో ప్రజా ప్రతినిధులకు, అధికారులకు వినతిపత్రాలు ఇచ్చాను. పోడు సమస్యలతో పాటు ఇతర సమస్యలను పరిష్కరించాలని పదే పదే కోరేవాళ్లం. 70 ఏండ్ల తర్వాత నేను గిరిజన శాఖ మంత్రిగా పోడు భూములకు పట్టాలిచ్చా. ఇది కేసీఆర్ వల్లే సాధ్యమైంది...' అని ఆ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ కొనియాడారు. శనివారం శాసనమండలిలో గిరిజనుల సంక్షేమం - పోడు భూముల పట్టాల పంపిణీ అనే అంశంపై జరిగిన చర్చకు ఆమె సమధానమిచ్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నాటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్, గిరిజన రిజర్వేషన్లను నాలుగు నుంచి ఆరు శాతానికి పెంచితే, 36 ఏండ్ల తర్వాత మళ్లీ కేసీఆర్ వాటిని పెంచారని తెలిపారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విభజన హామీలను అమలు చేయలేదనీ, భూములు కేటాయించినా గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటుకు ముందుకు రావడం లేదని ఈ సందర్భంగా మంత్రి విమర్శించారు. ఎస్టీ రిజర్వేషన్లను జనాభా దామాషా ప్రకారం పెంచాలని కోరుతూ రాష్ట్ర అసెంబ్లీ చేసిన తీర్మానాన్ని ఐదేండ్ల పాటు పక్కన పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. చివరకు రాష్ట్ర ప్రభుత్వమే రిజర్వేషన్లను పెంచిందని తెలిపారు. వాటికి ఆమోదం తెలపాలని రాష్ట్రపతిని కోరారు. సమ్మక్క, సారాలమ్మ జాతరను జాతీయ గిరిజన పండుగగా బీజేపీ గుర్తించడం లేదని విమర్శించారు. ఈ చర్చలో బీఆర్ఎస్ సభ్యులు శేరి సుభాష్ రెడ్డి, కోటిరెడ్డి, తాత మధు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి, బీజేపీ సభ్యులు ఏ.వీ.ఎస్.రెడ్డి, ఎంఐఎం సభ్యులు బేగ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు అసెంబ్లీలో ఆర్టీసీ బిల్లు?

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనంపై గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ రెండోసారి లేవనెత్తిన అభ్యంతరాలకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సమాధానాలు పంపినట్టు సమాచారం. శనివారం రాత్రి ఈ సమాధానాలను రాజ్‌భవన్‌కు అందించినట్టు తెలిసింది. గవర్నర్ తమిళిసై శనివారం హైదరాబాద్‌కు రావల్సిఉండగా, వాయిదా పడింది. ఆదివారం ఉదయం ఆమె హైదరాబాద్ వస్తారని రాజ్‌భవన్ వర్గాలు తెలిపాయి. ప్రభుత్వం పంపిన సమాధానాలకు సంతృప్తి చెందితే, ఆమె వెంటనే బిల్లుపై సంతకం చేసి, ప్రభుత్వానికి పంపుతారని తెలిసింది. అదే జరిగితే ఆదివారం ఈ బిల్లు శాసనసభ, శాసనమండలిలో చర్చకు వస్తుంది. ఉభయ సభల ఆమోదం తర్వాత తిరిగి బిల్లును గవర్నర్‌కు పంపుతారని ప్రభుత్వ వర్గాలు చెప్తున్నాయి.

శాసనసభలో ఐదు బిల్లులకు ఆమోదం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర శాసనసభలో శనివారం ఐదు బిల్లులను ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ బిల్లులు ప్రవేశపెట్టిన సమయంలో కాంగ్రెస్‌పార్టీ, బీజేపీలకు చెందిన సభ్యుల్లేకపోవడం గమనార్హం. తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(టిమ్స్) ఆక్ట్-2023, జీఎస్‌టీ సవరణ బిల్లులను మంత్రి హరీశ్‌రావు ప్రవేశపెట్టారు. టిమ్స్ ప్రాధాన్యత వివరాలను ఆయన వెల్లడించారు. అనంతరం ఫ్యాక్టరీల(తెలంగాణ సవరణ) బిల్లు-2023ను మంత్రి మల్లారెడ్డి ప్రవేశపెట్టారు. ఓవర్ టైం పొడగింపు, రాత్రి వేళల్లోనూ పురుషులతో సమానంగా మహిళలు చేసేవిధంగా వారికి భద్రత, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసేందుకు చట్టాన్ని సవరిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అల్ప సంఖ్యాక వర్గాల కమిషన్ సవరణ బిల్లు-2023ను మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రవేశపెట్టారు. జైనులను కూడా మైనార్టీల జాబితాలో చేర్చాలని, మైనార్టీ కమిషన్‌లో సభ్యునిగా ఒకరికి అవకాశమివ్వాలని బిల్లులో పెట్టినట్టు ఆయన వివరించారు. పంచాయతీరాజ్ 2018 చట్టాన్ని సవరించాలని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు బిల్లు ప్రవేశపెట్టారు. ఈ బిల్లులను శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. అయితే మంత్రి మల్లారెడ్డి బిల్లు ప్రవేశపెడుతుంటే స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి అసహనం వ్యక్తంచేశారు. తొందరగా ముగించాలని పదేపదే సూచించారు.

ప్రభుత్వానికి ఉద్యోగులు గుండెలాంటి వారు : స్పీకర్ పోచారం

అసెంబ్లీ కార్యకలాపాలను వీక్షించిన టీఎన్జీవో నేతలు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రభుత్వానికి ఉద్యోగులు గుండెకాయలాంటి వారనీ, వారు క్షేత్రస్థాయిలో పథకాలను సమర్థవంతంగా అమలుచేయడంతోనే రాష్ట్రంలో మంచి ఫలితాలు వస్తున్నాయని స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం (టీఎన్జీవో) నేతలు శనివారం అసెంబ్లీ కమిటీ హాల్‌లో మర్యాదపూర్వకంగా ఆయనతో భేటీ అయ్యారు. మంత్రి వి శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి టీఎన్జీవో కేంద్రసంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మామిళ్ల రాజేందర్, మారం జగదీశ్వర్‌తోపాటు, 33 జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు. అంతకు ముందు టీఎన్జీవో నేతలు అసెంబ్లీ సమావేశాలను ప్రేక్షకుల గ్యాలరీ ద్వారా వీక్షించారు. ఈ సందర్భంగా పోచారం మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో చట్టసభలు తీసుకున్న నిర్ణయాన్ని క్షేత్రస్థాయిలో అమలుచేసే కార్యనిర్వాహక వ్యవస్థలోని వారే ఉద్యోగులని చెప్పారు. రాష్ట్ర సాధన ఉద్యమంలో ఉద్యోగుల పాత్ర మరువలేనిదనీ, వారు తమ ఉద్యోగాలను ఫణంగా పెట్టి 42 రోజులు సమ్మె చేశారని గుర్తు చేశారు. తాను కామారెడ్డిలో టీఎన్జీవో భవన నిర్మాణానికి రూ.30 లక్షలు మంజూరు చేశాననీ, దాన్ని త్వరలోనే ప్రారంభిస్తామని చెప్పారు. సీఎం కేసీఆర్ అన్ని వర్గాలనూ సమానంగా గౌరవిస్తూ మేలు చేస్తున్నారని అన్నారు. ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేయడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో కేంద్రసంఘం కోశాధికారి రామినేని శ్రీనివాస్‌రావు, అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకటే, ముత్యాల సత్యనారాయణగౌడ్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎండీ ముజీబ్ హుస్సేని, నాయకులు ఆకుల రాజేందర్, రాంకిషన్, పరమేశ్వర్, వెంకటరెడ్డి, సాయి తదితరులు పాల్గొన్నారు. స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డిని టీఎన్జీవో నేతలు ఘనంగా సన్మానించారు.

విద్యారంగ సమస్యలపై నేడు చలో అసెంబ్లీ : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అసెంబ్లీ సమావేశాల్లో విద్యారంగంతో పాటు విద్యార్థులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేసింది. నూతన విద్యావిధానం 2020ను రాష్ట్రంలో అమలు చేయకుండా ఉండేందుకు వీలుగా అసెంబ్లీ లో తీర్మానం చేయాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్ఎల్ మూర్తి, టి నాగరాజు శనివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇవే డిమాండ్లపై ఆదివారం చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు.రాష్ట్రంలో గత మూడేండ్లుగా 5,177 కోట్ల మేర స్కాలర్ షిప్‌లు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ఫీజు రీయంబర్స్ మెంట్స్ విడుదల చేయలేదనీ, గురుకులాలు, కేజీబీవీలు,మోడల్ స్కూళ్లలో సమస్యలు తీవ్రంగా ఉన్నాయని తెలిపారు. వాటి పరిష్కారంపై ప్రభుత్వం దృష్టి పెట్టటం లేదని విమర్శించారు.

ఆ పదవులకు మా పేర్లు సూచించండి

మంత్రి కేటీఆర్ కు పలువురు ఆశావహుల విజ్ఞప్తి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఎస్సీ, ఎస్టీ కమిషన్, సమాచార కమిషన్ చైర్మెన్, సభ్యుల పదవులకు తమ తమ పేర్లు సూచించాలని పలువురు ఆశావహులు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీలోని లాబీల్లో శనివారం వారు మంత్రిని కలిశారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు సెప్టెంబర్‌లోగా పాలక మండలిని నియమించాలంటూ హైకోర్టు ఆదేశించిన విషయాన్ని వారు ఈ సందర్భంగా ఆయనకు గుర్తుచేశారు. మంత్రిని కలిసిన వారిలో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ రాకేశ్ నాయక్ తదితరులున్నారు.

టాలెంట్ హంట్ పరీక్ష 2023 ను అక్టోబర్ 7-15 మధ్య నిర్వహించనున్న ఆకాష్ బైజూస్

నవతెలంగాణ-వరంగల్ : టెస్ట్ ప్రిపరేటరీ సర్వీసెస్‌లో జాతీయ అగ్రగామిగా ఉన్న ఆకాష్ బైజూస్ ఈరోజు తమ అత్యంత ఆదరణ పొందిన మరియు విస్తృతంగా కోరుకునే ANTHE (ఆకాష్ నేషనల్ టాలెంట్ హంట్ ఎగ్జామ్) 2023 యొక్క 14వ ఎడిషన్‌ను అక్టోబర్ 7-15, 2023 మధ్య ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్ మోడ్‌లో నిర్వహించనున్నట్లు వెల్లడించింది. ఈ ప్రతిష్టాత్మక వార్షిక స్కాలర్‌షిప్ పరీక్ష IX-XII తరగతి విద్యార్థులు 100% వరకు స్కాలర్‌షిప్‌లు మరియు విశేషమైన నగదు అవార్డులతో తమ సామర్థ్యాన్ని వెలికితీయడానికి అవకాశాన్ని అందిస్తుంది. ANTHE స్కాలర్‌షిప్ గ్రహీతలు ఆకాష్‌లో నమోదు చేసుకోవచ్చు మరియు NEET, JEE, రాష్ట్ర CETలు, స్కూల్/బోర్డ్ పరీక్షలు మరియు NTSE మరియు ఒలింపియాడ్‌ల వంటి పోటీ స్కాలర్‌షిప్‌లతో సహా వివిధ పరీక్షలకు సిద్ధం కావడానికి నిపుణుల మార్గదర్శకత్వం మరియు మెంటార్ షిప్ పొందవచ్చు అని వరంగల్ లో జరిగిన సమావేశంలో ఆకాష్ం బైజూస్ డిప్యూటీ డైరెక్టర్ అమీత్ కుమార్ యు మరియు రీజినల్ సేల్స్ & స్ట్రాటజిక్ హెడ్ శ్రీ భరత్ కుమార్ ఎం తెలిపారు. ఈ సంవత్సరం పరీక్షలో విద్యార్థులకు ఆసక్తికరమైన అంశం ఏమిటంటే, వివిధ తరగతులకు చెందిన 100 మంది విద్యార్థులు 5-రోజుల అన్ని ఖర్చులతో కూడిన జాతీయ విజ్ఞాన యాత్రలో పాల్గొనే అవకాశం పొందవచ్చు అని వెల్లడించారు.

ఒకే తేదీల్లో రెండు పరీక్షలు రాసేదెట్టా?

- 22, 23 తేదీల్లో గురుకుల, ఓయూ సెమిస్టర్ పరీక్షలు
- ఆందోళనలో విద్యార్థులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఒకే తేదీల్లో రెండు పరీక్షలను రాసేదెట్టా?అని అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు. ఈనెల ఒకటి నుంచి 23 వరకు గురుకుల బోర్డు ఆధ్వర్యంలో టీజీపీ, పీజీటీ, జేఎల్ పోస్టుల భర్తీకి పరీక్షలు ప్రారంభమైన విషయం తెలిసిందే. వాటికి దరఖాస్తు చేసిన అభ్యర్థులు పరీక్షలు రాస్తున్నారు. అయితే ఈనెల మూడో తేదీన ఓయూ పరీక్షల నియంత్రణ అధికారి పీజీ ఎంఎస్సీ, ఎంఏ, ఎంకామ్, ఎంఎస్‌డబ్ల్యూ, లైబ్రరీ సైన్స్, ఎంజే అండ్ ఎంసీ కోర్సులకు సంబంధించిన రెండు, నాలుగో సెమిస్టర్ పరీక్షల షెడ్యూల్‌ను విడుదల చేశారు. ఈనెల 16 నుంచి 26 వరకు నిర్వహించనున్నట్టు ప్రకటించారు. అయితే గురుకుల బోర్డు రాతపరీక్షల షెడ్యూల్‌ను గతంలోనే విడుదల చేశారు. అందుకనుగుణంగా ఇప్పుడు పరీక్షలను నిర్వహిస్తున్నారు. ఆ విషయం తెలిసి చేశారా? లేదంటే తెలియకుండానే అవగాహన రాహిత్యంతో ఓయూ పరీక్షల నియంత్రణ అధికారులు మాత్రం గురుకుల బోర్డు రాతపరీక్షలు నిర్వహించే తేదీల్లోనే సెమిస్టర్ పరీక్షల నిర్వహణకు షెడ్యూల్‌ను విడుదల చేయడం చర్చనీయాంశంగా మారింది.

ఈనెల 22న గురుకుల బోర్డు ఆధ్వర్యంలో పేపర్-3కి సంబంధించి టీజీటీ ఇంగ్లీష్, టీజీటీ ఫిజికల్ సైన్స్, టీజీటీ సైన్స్ సబ్జెక్టులకు పరీక్షలను నిర్వహించనున్నట్టు ప్రకటించింది. 23న పేపర్-2కి సంబంధించి లైబ్రరియన్, పేపర్-3కి సంబంధించి జేఎల్ హిస్టరీ, జువాలజీ పరీక్షలను నిర్వహిస్తామని షెడ్యూల్‌లో పేర్కొంది. ఓయూ పీజీ రెండు, నాలుగో సెమిస్టర్ పరీక్షలకు సంబంధించి ఈనెల 22న పేపర్-3, అదేనెల 23న పేపర్-4 పరీక్షలను నిర్వహించనున్నట్టు ప్రకటించింది. అటు గురుకుల బోర్డు, ఇటు ఓయూ పీజీ పరీక్షలకు పరీక్షలకు రెండింటికీ హాజరయ్యే అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు. ఏ పరీక్షలు రాయాలో అర్థం కాక ఇబ్బందులు పడుతున్నారు. ఓయూ పరీక్షల నియంత్రణ అధికారులు దీన్ని అర్థం చేసుకుని గురుకుల బోర్డు పరీక్షల తేదీల్లో నిర్వహించే పరీక్షల తేదీలను మార్చాలని కోరుతున్నారు.

12న చలో హైదరాబాద్‌కు హైకోర్టు ఉద్యోగుల మద్దతు

- దక్షిణాదిలో సీపీఎస్‌ను రద్దు చేసే తొలి రాష్ట్రం తెలంగాణ కావాలి : టీఎస్‌సీపీఎస్‌ఈయూ అధ్యక్షులు స్థితప్రజ్ఞ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సీపీఎస్)ను రద్దు చేసి పాత పెన్షన్ స్కీం (ఓపీఎస్)ను అమలు చేయాలంటూ తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ (టీఎస్‌సీపీఎస్‌ఈయూ) ఆధ్వర్యంలో ఈనెల 12న తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమానికి హైకోర్టు ఉద్యోగులు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. శనివారం సర్వీస్ అసోసియేషన్ హైకోర్ట్ ఫర్ ద స్టేట్ ఆఫ్ తెలంగాణ నాయకులు ఖాద్రి అధ్యక్షతన, నిశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎస్‌సీపీఎస్‌ఈయూ రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞ మాట్లాడుతూ ఇటీవల 16 రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల గుండా పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర చేపట్టామని గుర్తు చేశారు. సీపీఎస్‌ను రద్దు పాత పెన్షన్‌ను పునరుద్ధరించాల్సిందేనని రాష్ట్రంలోని సీపీఎస్, ఓపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులు ఏకమయ్యారని చెప్పారు. 'అభి నహి తో కభి నహి' అనే నినాదంతో ఈనెల 12న 3.30 లక్షల మంది గళం ప్రభుత్వానికి తెలిసేలా చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు.

డీఎస్ నకరా వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో 1982, డిసెంబర్ 17న వెలువడిన తీర్పులో అత్యున్నత న్యాయస్థానం పెన్షన్ అనేది ఉద్యోగి హక్కు అని ప్రకటించిందని వివరించారు. ఉద్యోగి విశ్వాసంగా చేసిన సేవలకు కంపెన్షన్ మాత్రమే కాదనీ, పెన్షన్ చెల్లింపులో సామాజిక, ఆర్థిక, న్యాయం, వృద్ధాప్య భద్రత దాగి ఉన్నాయని చెప్పారు. దక్షిణాది రాష్ట్రాల్లో సీపీఎస్‌ను రద్దు చేసే తొలి రాష్ట్రం తెలంగాణ కావాలని స్థితప్రజ్ఞ అన్నారు. ఇప్పటి వరకు రాజస్థాన్ ఛత్తీస్గఢ్ జార్ఖండ్, పంజాబ్, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాలు సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్‌ను అమలు చేస్తున్నాయని గుర్తు చేశారు. ఈ సమావేశంలో టీఎస్‌సీపీఎస్‌ఈయూ ప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్, సర్వీసెస్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ప్రశాంత్ రెడ్డి, కోశాధికారి వెంకటేష్, నాయకులు సతీష్, సీపీఎస్ యూనియన్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కోటకొండ పవన్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు నరేంద్రరావు, నాయకులు శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిద్దాం : మంత్రి కేటీఆర్

నేతన్నల కోసం ఆరోగ్య బీమా కార్యక్రమం అమలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

జాతీయ చేనేత దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించాలని చేనేత, జౌళి శాఖ మంత్రి కె.తారక రామారావు ప్రజా ప్రతినిధులకు పిలుపునిచ్చారు. ఆ సందర్భంగా ప్రభుత్వం తరపున నేతన్నల కోసం పలు కార్యక్రమాలను ప్రారంభిస్తామని తెలిపారు. ఈ మేరకు ప్రజా ప్రతినిధులకు ఆయన లేఖ రాశారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా చేనేత రంగం అభివృద్ధి, నేతన్నల సంక్షేమం కోసం వినూత్న పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. . దీంతో పాటు నేతన్నకు బీమా కార్యక్రమాన్ని ఈ ఏడాది కూడా కొనసాగించబోతున్నామని వివరించారు.

ఎక్కువ ఖర్చుతోటే ప్లాస్టిక్ ప్రత్యామ్నాయం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయ పదార్థాన్ని రూపొందించాలంటే పర్యావరణంపై ఎక్కువ ఖర్చు పెట్టాల్సి వస్తుందని రిలయన్స్ ఇండస్ట్రీస్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రాజేష్ గౌబా తెలిపారు. హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో శనివారం ఏర్పాటు చేసిన ప్లాస్టిక్ ప్యాకేజింగ్ అండ్ సస్టేనబులిటీ అనే అంశంపై ఆయన ప్రసంగించారు. ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయాలనేవి అంత చౌకగా లేవనే విషయం వివిధ అధ్యయనాల్లో తేలిందన్నారు. ఇతర ప్రత్యామ్నాయాలతో పోల్చినప్పుడు ఇవి తక్కువ ఉష్ణోగ్రతల వద్ద ప్రాసెసింగ్ చేయబడటమే దీనికి కారణమని తెలిపారు.